అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 10-12-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 341 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50



తెలంగాణ తల్లి ఆత్మగౌరవ ప్రతీక

మన సంస్కృతి, సాంప్రదాయానికి నిలువెత్తు రూపం

- ఆ పీఠం చరిత్రకు దర్పణం • రంగులకూ ప్రత్యేకత
- ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం • సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు : శాసనసభలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి • మండలిలో ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహం మాత్రమే కాదు..మన జాతి ఆత్మగౌరవ ప్రతీక. మన అస్తిత్వ పతాక. మన జీవన గమ్యాన్ని నిర్దేశించే దీపిక. మన భవిష్యత్ కర్తవ్యాన్ని నిరంతరం గుర్తుచేసే విధాత' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నొక్కిచెప్పారు. ఇక నుంచి ప్రతి ఏటా డిసెంబర్ తొమ్మిదో తేదీన తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం నిర్వహించాలని తమ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకున్నదని ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహం మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు రూపమనీ, విగ్రహం పీఠం చరిత్రకు దర్పణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు నెలల అనంతరం సోమవారం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ తల్లి ఆవిష్కరణపై శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి, శాసనమండలిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధికారిక ప్రకటన చేశారు. శాసనసభ ఉదయం 10 :30 గంటలకు ప్రారంభం కాగానే..స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..సభానాయకుడు రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేస్తారని చెప్పారు. అనంతరం సీఎం మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై ప్రత్యేక ప్రకటన చేశారు. భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు, గౌరవం ఆ జాతి అస్తిత్వమేననీ, దానికి మూలం సంస్కృతి అని అన్నారు. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అనీ, స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి అని చెప్పారు. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనలు, ఆచరణలు, కార్యాచరణలన్నింటినీ ఒక్కచోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి అని కొనియాడారు. నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధనవైపు నడిపిన గొప్ప స్ఫూర్తి తెలంగాణ తల్లి అన్నారు. అలాంటి తెలంగాణ తల్లి స్వరూపంపై ఇప్పటివరకూ అనేక రూపాలు జనబాహుళ్యంలో ఉన్నాయని తెలిపారు. అయితే, దేనికీ అధికార గుర్తింపు లేదని చెప్పారు. అనేక ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకోవాలనే లక్ష్యంతోనే తమ ప్రజాప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి రూపకల్పన చేసి సచివాలయం ప్రాంగణంలో ఆవిష్కరించే ఉత్సవానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదనీ, నాలుగు కోట్ల బిడ్డల భావోద్వేగం అని స్పష్టం చేశారు.

మన సంస్కృతికి అద్దం పట్టేలా..

తెలంగాణ తల్లిని దేవతగా కాకుండా మన సంస్కృతికి అద్దం పట్టేలా ప్రశాంత వదనంతో, సాంప్రదాయ కట్టుబొట్టుతో మన తల్లుల రూపంతో తీర్చిదిద్దామని సీఎం చెప్పారు. మెడకు కంటె..గుండు పూసల హారంతో, చెవులకు బుట్ట కమ్మలు, ముక్కుకు పుడక, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరలో, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఎంతో హుందాతో కూడిన ఆహార్యంతో తెలంగాణ తల్లిని రూపొందించామన్నారు. కుడి చేతితో జాతికి అభయాన్ని ఇస్తూ..ఎడమ చేతిలో తెలంగాణ మాగాణంలో పండే సాంప్రదాయ పంటలైన వరి, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న పంటలు చేత బూనిందన్నారు.

పీఠం మన పోరాట, ఉద్యమ చరిత్రకు దర్పణం

తెలంగాణ తల్లి నిలుచున్న పీఠం మన చరిత్రకు దర్పణమని సీఎం చెప్పారు. తెలంగాణ చరిత్ర అంతా ఉద్యమాలు, పోరాటాలు, అమరుల ఆత్మబలిదానాలతో కూడుకుని ఉన్నదనీ, దానికి సంకేతంగానే పీఠంలో బిగించిన పిడికిళ్లను పొందుపర్చామని తెలిపారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని ప్రపంచంలోనే సమున్నతంగా నిలబెట్టాలన్న లక్ష్యాన్ని గుర్తుచేస్తూ చేతులన్నీ కలిపి పీఠాన్ని మోస్తున్న తీరు తెలంగాణ పునర్నిర్మాణ రీతిని తెలియజేస్తున్నదని వివరించారు.

రంగులకూ ప్రత్యేకత

తెలంగాణ తల్లి రూపకల్పనలో ఉపయోగించిన వర్ణాలకు కూడా ప్రత్యేకత, తాత్వికత ఉందని సీఎం చెప్పారు. పీఠంలోని నీలం వర్ణం "గోదావరి కృష్ణమ్మలు తల్లీ నిను తడుపంగ" అన్న అందెశ్రీ గీతంలోని తెలంగాణ జల దృశ్యానికి ప్రతీక అన్నారు. ఆకుపచ్చ వర్ణం తెలంగాణ సస్యశ్యామల వ్యవసాయ కీర్తికి, ఎరుపు వర్ణం మార్పు, ప్రగతి, చైతన్యాలకు ప్రతీక అని ..15లో

మన అమ్మే..

విగ్రహాన్ని భవిష్యత్‌లో మార్పులు చేస్తే చట్టపరంగా చర్యలు

స్వరాష్ట్రం వచ్చింది ఓ వ్యక్తి, ఓ కుటుంబం, ఓ పార్టీ కోసం కాదు

సోనియాగాంధీ వల్లే రాష్ట్ర ఏర్పాటు : తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 3లో

అవతరణోత్సవానికి అధికారిక గుర్తింపు

గవర్నర్ ఆమోదం

జీవో జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 1946 జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ ..15లో



జవాబు చెప్పు

అదానీ వ్యవహారంపై ప్రధానికి ప్రతిపక్షాల డిమాండ్

ఫేస్ మాస్కులు ధరించి వినూత్న నిరసన

ఆందోళన చేస్తున్న ఎంపీలతో రాహుల్ ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రధాని మోడీ సభకు వచ్చి సమాధానం చెప్పాలని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు డిమాండ్ చేశారు. వినూత్న రీతిలో మోడీ–అదానీ ఫేస్ మాస్క్ లతో ఇద్దరం ఒక్కటే (హమ్ ఏక్ హై) ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారు. సోమవారం పార్లమెంట్ మకర ద్వారం వద్ద చేపట్టిన ఈ ఆందోళనలో రాజ్యసభ, లోక్‌సభల ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, శివసేన ఎంపీ సంజయ్ రౌత్, ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు మోడీ–అదానీ పేస్ మాస్క్‌లు పట్టుకొని... 'అదానీ–మోడీ భాయ్ భాయ్, మోడీ ఆన్సర్ దే' నినాదాలు చేశారు. అనంతరం మోడీ, అదానీ మసుగులు (ఫేస్ మాస్క్)లు ధరించిన ఇద్దరు కాంగ్రెస్ ఎంపీలను రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ చేశారు. ఇందులో మాణిక్యం ఠాగూర్ అదానీ ముసుగు వేసుకోగా, శివాజీ రావు అధల్ రావు పాటిల్ మోడీ మాస్క్ వేసుకున్నారు. వీరిద్దరిని దాదాపు 69 సెకన్ల పాటు రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ చేశారు. దీంట్లో "ఆజ్ కల్ క్యా హెూ రహా హై భాయ్? (ఈ రోజుల్లో ఏమి జరుగుతోంది సోదరా?)" అని అదానీ మాస్క్ ధరించిన మాణిక్యం ఠాగూర్‌ను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తారు. ఇందుకు మాణిక్యం ఠాగూర్ మోడీ ఫేస్ మాస్క్‌తో ఉన్న పాటిల్‌పై చేయి వేసి... "మై జో భీ బోల్తా హు, యే కర్తా హై. మై కుచ్ భీ చాహ్తా హు, చాహియే, ఎయిర్‌పోర్ట్ చాహియే (నేను ఏది చెప్తే ఆయన అది చేస్తారు. నాకు ఏది కావాలంటే అది. ఎయిర్‌పోర్ట్ లేదా పోర్ట్)" బదులిస్తా రు. మరోసారి రాహుల్ స్పందిస్తూ.. "మీరు తదుపరి ఏమి అడుగుతున్నారు?" అని అడగగా, "సాయంత్రం మీటింగ్ ఉంది" అని ఠాగూర్ సమాధానం ఇస్తారు. అలాగే "మేము ఒకేలా ఉన్నాం. మేము ప్రతిదీ కలిసి చేస్తాం. మేం చాలా ఏండ్లుగా కలిసి ఉన్నాం" అంటు ఠాగూర్ అంటారు. కాగా, ఇలాంటి ఇంటర్వ్యూలు రికార్డ్ చేసి, ప్రసారం చేయడం నిబంధనలకు విరుద్ధమని లోక్‌సభ అధికారులు తెలిపారు. కేవలం మీడియా స్టాండ్ వద్ద సభ్యులు మాట్లాడేందుకు స్పీకర్ అనుమతి ఇచ్చారనీ, కానీ చట్టసభ సభ్యులు మాక్ సెషన్‌ను రికార్డ్ చేయడం చట్ట విరుద్ధమైన చర్య అని అన్నారు.

రాజ్యసభ ఛైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం

రాజ్యసభ ఛైర్మెన్ తీరును వ్యతిరేకిస్తూ ఆయనపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నాయి. రాజ్యసభలో ఛైర్మెన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటున్నట్టు ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆయన తమ ప్రసంగాలకు అంతరాయం కలిగిస్తున్నారనీ, క్లిష్టమైన అంశాలపై తగిన చర్చకు అనుమతించడం లేదనీ, వివాదాస్పద చర్చల సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి. అవిశ్వాస తీర్మానంపై ఇండియా బ్లాక్ పార్టీ నేతలు కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ తదితర పార్టీల ఎంపీలు 70 మంది సంతకం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(బి) కింద ఆ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టనున్నారు.

సెకన్లలోనే సభలు వాయిదా

దద్దరిల్లిన పార్లమెంట్ 15లో

ఢిల్లీలో కుస్తీ..తెలంగాణలో దోస్తీ..

అదానీతో రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందం

ఈ ఒప్పందాలపై రాహుల్‌గాంధీ వైఖరి స్పష్టం చేయాలి : ఎమ్మెల్యే కేటీఆర్

అదానీ- రేవంత్‌రెడ్డి టీ షర్ట్స్ ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిరసన

అరెస్ట్, తెలంగాణ భవన్‌కు తరలింపు

వివరాలు 6లో

బీఆర్ఎస్‌కు అధికారంపైనే ప్రేమ

తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర ప్రజల ఆకాంక్ష


అమ్మ విగ్రహం చూస్తుంటే చేతులెత్తి దండం పెట్టాలనిపిస్తుంది

ఎరుపంటే విప్లవ భావజాలం : అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

16కు సభ వాయిదా : స్పీకర్ ప్రసాద్‌కుమార్

15,16 తేదీల్లోనే గ్రూప్-2

టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు



అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం

పరీక్షకు వారం ముందు జోక్యం చేసుకోలేం

వాయిదా వేసేందుకు హైకోర్టు నిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల 15, 16 తేదీల్లోనే గ్రూప్–2 రాతపరీక్షలు ఆబ్జెక్టివ్ విధానంలో యథాతథంగా జరగనున్నాయి. గ్రూప్–2 రాతపరీక్షలను వాయిదా వేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈనెల 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) జూనియర్ ఇంజినీర్ (జేఈ) పరీక్ష కూడా నిర్వహిస్తున్నందున ..15లో

ఆర్బీఐ నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

నేడు శక్తికాంత దాస్ పదవీ విరమణ



న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియమితులయారు. ప్రస్తుతం ఆయన కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం డిసెంబర్ 10తో ముగియనుంది. శక్తికాంత 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం 2021లోనే ముగియగా మోడీ సర్కార్ మరో మూడేండ్లు పొడిగించింది. ప్రధాని మోడీకి అప్తమిత్రుడిగా గుర్తింపు పొందిన దాస్ పదవీకాలం నేటితో ..15లో

తగ్గిపోతున్న అమెరికా స్టూడెంట్ వీసాలు

జనవరి-సెప్టెంబర్ మధ్య భారతీయులకు ఎఫ్..1 వీసాలు జారీ



న్యూఢిల్లీ : అమెరికా విద్యా సంస్థల క్యాంపస్‌లు ఒకప్పుడు విదేశీ విద్యార్థులతో కళకళలాడేవి. అయితే గత సంవత్సరం జనవరి–సెప్టెంబర్ మధ్య భారతీయులకు అమెరికా విదేశాంగ శాఖ జారీ చేసిన ఎఫ్–1 స్టూడెంట్ వీసాలతో పోలిస్తే ఈ ఏడాది అదే కాలంలో జారీ చేసిన వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఈ సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో భారతీయులకు అమెరికా 64,008 ఎఫ్–1 స్టూడెంట్ వీసాలు మంజూరు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 1,03,495 వీసాలు జారీ అయ్యాయి. 2021లో ఇదే కాలంలో 65,235 వీసాలు, 2022లో 93,181 వీసాలు మంజూరు చేశారు. కోవిడ్ మహమ్మారి విరుచుకుపడిన 2020లో తొలి తొమ్మిది నెలల కాలంలో భారతీయులకు కేవలం 6,646 ఎఫ్–1 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. వీసాల ..15లో

ఆ వ్యాఖ్యలు ఆందోళనకరం

అలహాబాద్ హైకోర్టు జడ్జి ప్రసంగంపై సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కరత్



భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ

న్యూఢిల్లీ : విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొని, వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ బహిరంగ ప్రసంగంపై సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కరత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి లేఖ రాశారు. న్యాయ నిష్పాక్షికత, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే వీహెచ్‌పీ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను లేఖలో వివరించారు. "న్యాయవ్యవస్థలోని సీనియర్ సభ్యులు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ చేసిన బహిరంగ ప్రసంగం గురించి మీ దృష్టికి తీసుకురావటం నా కర్తవ్యంగా భావించి మీకు లేఖ రాసే స్వేచ్ఛను నేను తీసుకుంటున్నాను. ఈ ప్రసంగం పబ్లిక్ డొమైన్‌లో ఉన్నది. యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్నది. ఈరోజు మీడియాలో విస్తృతంగా ప్రచారమైంది. దీనిని చాలా మంది చూశారు. చదివారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లోనూ స్పందించారు. దాని ప్రభావం... ఆయన మాట్లాడినప్పుడు హాజరైన కొన్ని వందల మంది కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల భారత ప్రధాన న్యాయమూర్తికి వాస్తవాలను తెలియజేయటం తప్పనిసరి, అత్యవసరం. డిసెంబర్ 8న వీహెచ్‌పీ ఏర్పాటు చేసిన సమావేశానికి జస్టిస్ యాదవ్ హాజరయ్యారు. వీహెచ్‌పీ అధికారిక వెబ్‌సైట్ (వీహెచ్‌పీ.ఆర్గ్).. ' వీహెచ్‌పీ లక్ష్యం హిందూ సమాజాన్ని నిర్వహించటం, రక్షించటం, దానికి సేవ ..15లో

ప్రజల పక్షాన పోరు

బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు రక్షణ కల్పించాలి

ఆరాధనా స్థలాల చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలి

గ్రేటర్ నోయిడా రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

3లో..

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

కోఠి డీఎంహెచ్ఎస్ వద్ద ఆశావర్కర్ల ఆందోళన

- తీవ్ర ఉద్రిక్తత, అరెస్ట్ • సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు మహిళలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్/ధూల్‌పేట్

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆశా వర్కర్లు సోమవారం హైదరాబాద్ కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆశా వర్కర్లు.. బారికేడ్లను తోసుకొని రోడ్డుపైకి రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చినట్టు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో పోలీసులకు.. ఆశాలకు మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. రోడ్డుపైకి చేరిన ఆశాలను పోలీసులు అరెస్టు చేసి డీసీఎం వ్యాన్‌లలోకి ఎక్కించారు. ఈ క్రమంలో సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారిపై ఓ ఆశా కార్యకర్త చేయి చేసుకున్నారు. అరెస్టు చేసే క్రమంలో ఇద్దరు మహిళలు సొమసిల్లి పడిపోవడంతో వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అరెస్టు చేసిన వారిని నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అంతకుముందు ఆందోళనకు మద్దతుగా వచ్చిన బీఆర్‌టీయూ నాయకులు రాంబాబును పోలీసులు అరెస్టు చేశారు. బందోబస్తులో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసులు అక్కడకు ..15లో

కేరళ పట్ల కేంద్రం అలసత్వాన్ని ఎత్తిచూపుదాం

11 నుంచి 21వరకు దేశవ్యాప్తంగా ప్రచారం

సీఐటీయూ, ఏఐకేఎస్, ఎఐఏడబ్ల్యూయూ నిర్ణయం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కేరళ సంఘీభావ ప్రచారాన్ని డిసెంబరు 11 నుంచి 21వరకు సమిష్టిగా చేపట్టాలని సీఐటీయూ, ఏఐకేఎస్, ఎఐఏడబ్ల్యూయూ రాష్ట్ర శాఖలు నిర్ణయించాయి. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ ప్రజానుకూల విజయాలు, ప్రత్యామ్నాయాలపై ఈ ప్రచారం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనుంది. కేరళ ప్రభుత్వ రుణ పరిమితులను కుదించడం, సహకార సమాఖ్య వాదానికి ముప్పు వాటిల్లేలా చట్టబద్ధమైన ఆర్థిక కేటాయింపులను నిరాకరించడంతో సహా కేరళ ప్రజల హక్కులను అణచివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకుంటున్న కక్షసాధింపు చర్యలను ఈ ప్రచార సమయంలో ఎండగట్టనున్నారు.

ఈ మేరకు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌లు ఒక ప్రకటన జారీ చేశారు. వాయనాడ్ కొండచరియలు విరిగిపడిన విపత్తు బాధితులకు సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తోంది. ఈ విషాద ఘటనలో దాదాపు 400మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంత విషాదం సంభవించినా ఈ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న కేరళ ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం తిరస్కరిస్తోంది. బాధితులకు ఎంతగానో అవసరమైన సాయాన్ని అందించకపోవడం అమానుషమని, తీవ్రమైన వివక్ష అని దీన్ని ఏ రకంగానూ సమర్థించలేమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పది రోజుల ప్రచార పర్వంలో భాగంగా రాష్ట్రాల రాజధానులు, ప్రధాన నగరాల్లో సెమినార్లు నిర్వహించనున్నారు. మూడు సంఘాలకు చెందిన అఖిల భారత నేతలు ఈ సెమినార్లలో పాల్గొంటారు.

నేడు శాంతియుత నిరసన కార్యక్రమాలు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ పలు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేయనున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ తల్లి పేరు చెప్పి కాంగ్రెస్ తల్లి పేరుతో ఈ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా రాష్ట్రంలో ఉన్న ప్రతి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలతో పాటు పంచామృత అభిషేకాలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ చరిత్ర తెలియదని తెలంగాణ తల్లిని వేడుకుందాం... క్షమించమని అడుగుదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ కార్యకర్త ప్రతి ఒక్కరు తమ వాట్సప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో తెలంగాణ తల్లి చిత్రాన్ని ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకోవాలని సూచించారు.

ఆశా వర్కర్లపై దాడి అమానుషం

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసుల దాడి అమానుషమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీలో తెలంగాణ తల్లి గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలైన ఆశావర్కర్ల మీద పోలీసులచేత అమానవీయంగా దాడి చేయించారని ఆరోపించారు. మహిళలని చూడకుండా మగ పోలీసులు వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేకుండా ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశాలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పోలీసుల దాడిలో గాయపడ్డ వారి నాయకురాలు సంతోషి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందనీ, వెంటనే ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఆశాలపై పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ఆశావర్కర్లపై పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మగ పోలీసులు వారి చీరలను ఇష్టమొచ్చినట్టు లాగారనీ, ఇదేనా ప్రజా పాలనా? అంటూ నిలదీశారు. ఏసీపీ శంకర్ మహిళలపై స్వయంగా దాడి చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారి గౌరవవేతనాన్ని రూ.10 వేలకు పెంచగా, కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఉన్న హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల కోసం ఉద్యమిస్తున్న మాజీ సర్పంచ్‌లను జైల్లోకి పంపుతున్నారని విమర్శించారు. పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తూ, మాజీ సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలన పట్ల ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. తెలంగాణ తల్లులే కాంగ్రెస్ సర్కార్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

విజయోత్సవాల పేరిట ప్రజాధనం వృథా : కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్




ప్రజాపాలన విజయోత్సవాల పేరిట రాష్ట్రంలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. లేజర్ షోలు.. డ్రోన్ షోలు.. ఎయిర్ షోలు.. మ్యూజికల్ నైట్స్ ప్రోగ్రామ్‌లు నిర్వహించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు ఏం ఒరగబెట్టారని ఉత్సవాలు అని నిలదీశారు. తెలంగాణ కీర్తిని దిగజార్చేలా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి వక్రభాష్యాన్ని చెబుతున్నదన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని రూపొందించ చేటప్పుడు ప్రతిపక్ష నాయకులు, మేధావులు, వివిధ సంఘాల, సామాజిక సంస్థల నాయకులతో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. విగ్రహంలో బతుకమ్మను తీసేసి అభయహస్తం మాదిరి చేతిగుర్తును పెట్టుకోవడంపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర కాలం పాలనలో.. రాష్ట్ర ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేలా చేసిన పయత్నాలేమీ లేవని విమర్శించారు. పాత ప్రాజెక్టులనే ప్రారంభిస్తూ.. ప్రాజెక్టులు నిర్మించామని గొప్పలు చెప్పుకోవడం సరిగాదన్నారు. పజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రజాక్షేత్రంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆశాలపై లాఠీచార్జిని ఖండిస్తున్నాం : ఎన్వీ సుభాష్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద ప్రజాస్వామ్యయుతంగా ఆందోళనకు దిగిన ఆశా వర్కర్లపై పోలీసుల దాడిని తమ పార్టీ ఖండిస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమలు చేయాలని డిమాండ్ చేస్తే దాడులు చేయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తూనే మరో పక్కన మహిళలపై దౌర్జన్యానికి ఒడిగట్టడం దారుణమని పేర్కొన్నారు. ఆశావర్కర్ల (మహిళలు)పై పోలీసులు చేయిచేసుకోవడమే కాకుండా.. అసభ్యకర పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.



మరో సర్కారీ సినిమా !

వాస్తవాలు మరుగుపరచిన 'సబర్మతి రిపోర్ట్'

పాలకుల సేవలో 'ప్రచార' చిత్ర నిర్మాతలు

న్యూఢిల్లీ : ఇప్పుడు దేశంలో ఎక్కడ చూసినా 'ప్రచార' సినిమాల జోరు కొనసాగుతోంది. దాచిన సత్యాలను బయటపెట్టి వీక్షకులను చైతన్యవంతులను చేయడమే తమ చిత్రాల ఉద్దేశమని నిర్మాతలు చెప్పుకుంటారు. గతంలో జరిగిన ఘటనల వెనుక ఉన్న అసలైన కథ ఇదేనని నమ్మించే ప్రయత్నం చేస్తారు. అయితే గత చరిత్రపై వారికి పూర్తి అవగాహన ఉన్నదా అంటే లేదనే చెప్పాలి. మిడిమిడి జ్ఞానంతో సినిమా తీసి, ప్రేక్షకుల పైకి వదులుతుంటారు. మోడీ హయాంలో ఇలాంటి చిత్రాలు బాగానే వచ్చాయి. గతంలో ది కాశ్మీర్ ఫైల్స్, బస్తర్ : ది నక్సల్ స్టోరీ, ది కేరళ స్టోరీ సినిమాలు రాగా తాజాగా 'ది సబర్మతి రిపోర్ట్' పేరిట ఓ చిత్రం విడుదలైంది.

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు లేదా ఆ పార్టీ పాలనలో చోటుచేసుకున్న పరిణామాల గురించే ఈ చిత్రాలను రూపొందించడం యాధృచ్ఛికమేమీ కాదు. 77 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 54 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌ను అప్రదిష్టపాలు చేయాలనుకుంటున్న బీజేపీ లక్ష్యాలను నెరవేర్చేలా ఈ చిత్రాలు ఉండడం గమనార్హం. 'కాంగ్రెస్ ముక్త్ భారత్'ను సాధించాలన్న హిందూత్వ పార్టీ మిషన్‌కు ఇవి సాయపడుతున్నాయి.

ఈ చిత్రాలన్నింటిలోనూ హీరోలు అనేక ఇబ్బందులు పడతారు. 'ది సబర్మతి రిపోర్ట్'లోనే అంతే. ధీరజ్ సార్నా నిర్మించిన ఈ హిందీ చిత్రం మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విడుదలైంది. 2002లో గుజరాత్‌లోని గోద్రా పట్టణంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో అయోధ్య నుండి వస్తున్న 59 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం తెలిసిందే. రైలుకు నిప్పు పెట్టిన వారు ఎవరో ప్రపంచానికి తెలియకుండా చేయడమే ఈ చిత్రం ప్రధాన ఉద్దేశం. ఈ చిత్రాన్ని బీజేపీ నాయకత్వం పొగడ్తలతో ముంచెత్తింది. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఈ చిత్ర ప్రదర్శనకు పన్ను మినహాయింపులు కూడా ఇచ్చారు. మోడీ, ఆయన క్యాబినెట్ సహచరుల కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. లా ప్రచార తాపత్రయం కోసం తీసే సినిమాలలో జీవం ఉండదు. అవి చాలా పేలవంగా ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి 'సర్కారీ సినిమాలు'. వీటిలో వినోదానికి చోటే ఉండదు. ప్రభుత్వానికి అనుకూలంగా బాకా ఊదడమే వీటి పని. అవి ఏకపక్షంగా ఉంటాయి. ఇలాంటి చిత్రాలను ప్రోత్సహించడానికి బీజేపీ ప్రభుత్వం 'వినోదం' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. రాబోయే కాలంలో ఈ తరహా చిత్రాలు మరింత ఆధునికతను సంతరించుకోవచ్చు. ఎందుకంటే బాలీవుడ్ సినిమాలకు పుట్టినిల్లయిన మహారాష్ట్ర ఇప్పుడు బీజేపీ ప్రభుత్వ అధీనంలో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఆ కార్యక్రమానికి బాలీవుడ్ తారలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలి

ప్రధాని మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించాలి

జంతర్ మంతర్ వద్ద ఇండియా బ్లాక్ ధర్నా



న్యూఢిల్లీ : ఏడాదిన్నర కాలంగా అల్లర్లతో అల్లాడుతున్న మణిపూర్‌లో శాంతి, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాష్ కరత్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి, సామరస్యం, సాధారణ పరిస్థితులను నెలకొనేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జంతర్ మంతర్ వద్ద ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం ఇండియా బ్లాక్ నేతలు.. తక్షణమే మణిపూర్‌లో పర్యటించాలని ప్రధాని మోడీకి వినతిపత్రం సమర్పించారు. అలాగే, మణిపూర్‌లో హింసకు ప్రధాని బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ప్రాణాలకు, ఆస్తులకు భద్రత లేకుండా పోయిందన్నారు. సుదీర్ఘంగా కర్ఫ్యూ, ఇంటర్నెట్ నిషేధం, ధరల పెరుగుదల, మందుల కొరత, జాతీయ రహదారుల దిగ్బంధనం, కిడ్నాప్‌లు ప్రజలను అభద్రతా స్థితిలోకి నెట్టాయని అందులో పేర్కొన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌ను అగ్నిగుండంగా మారడానికి అనుమతిచ్చిన ముఖ్యమంత్రిని వెంటనే తప్పించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాష్ కరత్.. మాట్లాడుతూ బీజేపీ ప్రజలను విభజించి పాలించే సూత్రంపై పని చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు లేకుండా అక్కడి ప్రజలను హింసిస్తున్నారన్నారు. ప్రజలపై హింస మంచిది కాదనీ, మణిపూర్ కూడా ఇండియాలోనే భాగమని ప్రధాని తెలుసుకోవాలని సూచించారు. ఏడాదన్నరగా అక్కడ అరాచకం జరుగుతుంటే, కేంద్రం ఏమీ జరగనట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఓక్రమ్ ఇబోబీ సింగ్, డి. రాజా, కాంగ్రెస్ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్, ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీం, రాజారామ్ సింగ్ కుష్వాహ,అంగోమ్‌చా బిమోల్, జోతిమణి, శశి థరూర్, ఎన్‌కె ప్రేమచంద్రన్, రఖీబుల్ హుస్సేన్, సలోంగ్ సంగ్మా, సుపోన్ మెరిన్ జమీర్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కార్యదర్శి శాంత క్షత్రిమయం, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, గిరీష్ చోదంకర్, కన్హయ్య కుమార్ (ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లు), మయూక్ బిస్వాస్, ఆరిఫ్ సిద్దిక్ (ఎస్ఎఫ్ఐ), వరుణ్ చౌదరి (ఎన్ఎస్‌యూఐ), ఉదయ్ చిబ్ (యూత్ కాంగ్రెస్) పాల్గొని మాట్లాడారు.


ప్రపంచం వేడెక్కుతోంది

రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

అత్యంత అధిక ఉష్ణోగ్రత కలిగిన సంవత్సరంగా 2024 రికార్డు సృష్టించబోతోంది. వచ్చే సంవత్సరం ప్రారంభంలో ప్రపంచ దేశాల్లో ఉష్ణోగ్రతలు పెరగబోతున్నాయి. ఆందోళన కలిగించే ఈ అంచనాలను యూరోపియన్ యూనియన్‌కు చెందిన కాపర్‌నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ (సీ3ఎస్) అందజేసింది. తీవ్రమైన కరువు కాటకాలు, వరదలు, వడగాల్పులతో వివిధ దేశాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో సీ3ఎస్ ఈ అంచనాలు వేసింది.

ప్రతికూల వాతావరణ పరిస్థితులే కారణం

- కరువు కాటకాలు, వరదలతో అల్లాడుతున్న మానవాళి



న్యూఢిల్లీ : ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు 1.5 సెల్సియస్ డిగ్రీలు పెరిగాయి. గత సంవత్సరం అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉంది.

నవంబరులో కూడా వాతావరణం వేడిగా ఉన్నదని సీ3ఎస్ తెలిపింది. అసాధారణ ఉష్ణోగ్రతలకు ఇది ఉదాహరణ. ఇటలీ, దక్షిణ అమెరికాలో కరువు విలయతాండవం చేసింది. నేపాల్, సూడాన్‌తో పాటు యూరప్‌లోని కొన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మెక్సికో, మాలీ, సౌదీ అరేబియాలోని కొన్ని చోట్ల వీచిన తీవ్రమైన వడగాల్పులు వేలాది మందిని బలి తీసుకున్నాయి. అమెరికా, ఫిలిప్పీన్స్‌లో సంభవించిన తుపానులు విధ్వంసాన్ని సృష్టించాయి. మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల కారణంగానే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయి.

కార్బన్ ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావాలని ప్రపంచ దేశాలు ప్రతినబూని నప్పటికీ ఈ ఏడాది సీఓ2 ఉద్గారాలు రికార్డు స్థాయికి చేరే అవకాశం ఉంది. భవిష్యత్తులో సంభవించే వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరమని నిపుణులు సూచించారు.

లా నినా వృద్ధి చెందితే ఈ ఏడాది కంటే వచ్చే సంవత్సరం వాతావరణం కొంత చల్లగా ఉండవచ్చునని, అయితే ఇప్పటికీ ప్రమాదకరమైన వడగాల్పులు, తీవ్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉన్నామని లండన్‌లోని ఇంపెరియల్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు ఫ్రెడ్రిక్ ఒట్టో హెచ్చరించారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఐరాస ఇటీవల జరిపిన చర్చల సందర్భంగా 300 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇది ఏ మాత్రం సరిపోదని పేద దేశాలు పెదవి విరిచాయి.

ప్రజల పక్షాన పోరు

- బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు భద్రత కల్పించాలి
- ప్రార్థనా స్థలాల చట్టాన్ని కచ్చితంగా అమలుచేయాలి

వాయనాడ్ బాధితుల పట్ల కేంద్రం వివక్ష వీడాలి
సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ప్రకటన



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో మైనార్టీ మతస్తులకు పూర్తి స్థాయిలో రక్షణ, భద్రత కల్పించాలని, ప్రార్థనా స్థలాల చట్టాన్ని తు.చ తప్పకుండా అమలు చేయాలని, గ్రేటర్ నోయిడా రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ఈనెల 7,8 తేదీల్లో రెండు రోజుల పాటు ఇక్కడ సమావేశమైన పొలిట్‌బ్యూరో సోమవారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. యుపిలో రైతుల పోరాటానికి మద్దతు తెలిపింది. వయనాడ్ బాధితులకు తక్షణమే నిధులు అందజేయాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో డిమాండ్ చేసింది.

బంగ్లాదేశ్‌లో మతపరమైన మైనారిటీలకు భద్రత, పూర్తి స్థాయి రక్షణ కల్పించేలా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది. ఇందుకు సంబంధించి ఇస్లామిస్ట్ ఛాందసవాద శక్తుల కార్యకలాపాలను పాలనా యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు. అదే సమయంలో, భారత్‌లో ఈ అంశంపై రెచ్చగొట్టే ప్రచారం చేస్తూ ప్రజల మనోభావాలతో చెలగాటమాడేందుకు బీజేపీ - ఆర్ఎస్ఎస్, తీవ్ర హిందూత్వ సంస్థలు యత్నించడాన్ని పొలిట్‌బ్యూరో నిరసించింది. ఇటువంటి ధోరణి బంగ్లాదేశ్‌లోని మైనారిటీల ప్రయోజనాలకు ఏ విధంగాను తోడ్పడదని పేర్కొంది.

భారత్, బంగ్లాదేశ్‌ల్లో సరి హద్దులకు ఇరువైపులా గల ప్రజల ప్రయోజనాలను దెబ్బ తీసే అన్ని రకాల మతోన్మా దానికి వ్యతిరేకంగా బలంగా చేతులు కలపాలని ఇరు దేశాల్లోని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు పొలిట్‌బ్యూరో పిలుపు నిచ్చింది.

ప్రార్థనా స్థలాల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి

శతాబ్దాల నాటి మసీదులు వున్న ప్రదేశా లన్నీ ఒకప్పుడు ఆలయాలంటూ దిగువ కోర్టుల్లో కేసులు ఎక్కువగా నమోదవుతుండడం పట్ల పొలిట్‌బ్యూరో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వారణాసి, మథుర తర్వాత ఇప్పుడు సంభాల్‌లో 16వ శతాబ్దానికి చెందిన మసీదుపై సర్వే చేపట్టాల్సిందిగా దిగువ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా హింస చెలరేగింది. నలుగురు ముస్లిం యువకులు మరణించారు. ఆ తర్వాత అజ్మీర్‌లోని సివిల్ కోర్టులో అజ్మీర్ షరీఫ్ దర్గాకి సంబంధించి ఇటువంటి పిటిషనే ఒకటి నమోదైంది.

ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనల) చట్టం, 1991ని పరిరక్షించడం ద్వారా ఇటువంటి వ్యాజ్యాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకపోవడం దురదృష్టకరమని పొలిట్ బ్యూరో వ్యాఖ్యానించింది. అయోధ్య వివాదంపై సుప్రీం కోర్టులో 2019 నాటి ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈ చట్టం చెల్లుబాటును, దీని అమలును చాలా స్పష్టంగా సమర్థిస్తూ తీర్పు చెప్పింది. ఆ ఆదేశాల నేపథ్యంలో, సుప్రీంకోర్టు తక్షణమే జోక్యం చేసుకుని, చట్టాన్ని ఉల్లంఘించే ఇటువంటి చట్టపరమైన లావాదేవీలన్నింటికీ స్వస్తి పలకడం అవసరం.

పార్టీ మహాసభ సన్నాహాలు

వచ్చే ఏడాది ఏప్రిల్ మొదటివారంలో జరగనున్న పార్టీ 24వ అఖిలభారత మహాసభలో చేపట్టనున్న ముసాయిదా రాజకీయ తీర్మానంపై పొలిట్‌బ్యూరో చర్చించింది. ఈ చర్చ ఆధారంగా కోల్‌కతాలో జనవరి 17-19 తేదీల్లో సమావేశమయ్యే కేంద్ర కమిటీ ముందు ఆమోదానికి ఉంచుతారు.

వాయనాడ్ బాధితులకు తక్షణమే నిధులివ్వాలి

వాయనాడ్‌లో కొండచరియలు కూలిపడి పెను విపత్తు సంభవించిన నేపథ్యంలో బాధితులకు సాయం అందేలా చూడకుండా కేరళ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని పొలిట్‌బ్యూరో తీవ్రంగా విమర్శించింది. తక్షణ సాయంగా రూ.214.68 కోట్లు, సమగ్ర పునరుద్ధరణ, పునర్నిర్మాణ పనులకు రూ.2,319.1కోట్లు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసి నాలుగు మాసాలు గడిచినా ఇంతవరకు ఆ నిధులకు ఆమోదం తెలపకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించింది. కొండచరియలు విరిగిపడడాన్ని తీవ్రమైన ప్రకృతి విపత్తుగా ప్రకటించడానికి కేంద్రం నిరాకరించడం, పైగా బాధిత కుటుంబాలకు రుణాలు రద్దు చేయడానికి సుముఖంగా లేకపోవడం చూస్తుంటే కేంద్రం అన్యాయమైన, అమానవీయమైన వైఖరి స్పష్టమవుతోంది. సంక్షోభ సమయాల్లో సయితం ఫెడరలిజం సూత్రాలను దెబ్బ తీసేలా కేంద్రం వ్యవహరించడం దారుణమని విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం కోరిన నిధులను తక్షణమే విడుదల చేయాలని పొలిట్‌బ్యూరో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నోయిడా రైతుల పోరాటానికి మద్దతు

ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో రైతులపై పోలీసుల అణచివేత చర్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), ఇతర సంఘాలకు చెందిన దాదాపు 150 మంది నేతలు, కార్యకర్తలు జైలు పాలయ్యారు. అరెస్టయిన రైతులు జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇంకా అనేకమంది కార్యకర్తల గృహ నిర్బంధాలు కొనసాగుతున్నాయి. ఈ పోరాటం అగ్ర భాగాన వున్న మహిళలపై పోలీసులు దాడి చేయడం దిగ్భ్రాంతి కలిగించింది.

45 గ్రామాలకు చెందిన రైతులు ఈ గ్రేటర్ నోయిడా పోరాటం చేపట్టారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల కోసం గత కొంతకాలంగా వీరి భూములను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు తమకు అందే నష్టపరిహారం రేట్లను సవరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 1997లో కుదిరిన ఒప్పందం ప్రకారం రైతులకు ప్లాట్‌లను కేటాయించాలని కోరుతున్నారు. తప్పనిసరి ఉపాధి విధానం అమలు చేయడంతోపాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఈ పోరాటానికి సిపిఎం పూర్తిగా మద్దతిస్తోంది. రైతులపై ఈ అణచివేత చర్యలు తక్షణమే ఆపాలని కోరుతోంది. రైతుల న్యాయమైన డిమాండ్లను తప్పనిసరిగా ఆమోదించి, అమలు చేయాలని కోరింది.

మన అమ్మే...

- తల్లి విగ్రహాన్ని భవిష్యత్‌లో మార్పు చేస్తే చట్టపరంగా చర్యలు
- స్వరాష్ట్రం వచ్చింది ఓ వ్యక్తి, ఓ కుటుంబం, ఓ పార్టీ కోసం కాదు
- సోనియాగాంధీ వల్లే రాష్ట్రం ఏర్పాటు : తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"మన అమ్మ రూపమే...తెలంగాణ తల్లి రూపం. జాతి గుర్తింపు, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలకు తల్లే ఆధారం. ఆమెను గౌరవిస్తేనే జాతి మనుగడ సాధ్యమవుతుంది" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో 20 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారంనాడాయన ఆవిష్కరించారు. అక్కడే భారీ బహిరంగ సభ నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో, మెడలో గుండుపూసలు, హారం, ముక్కుపుడక, బంగారు అంచుతో ఆకుపచ్చ చీర, కాళ్లకు కడియాలు, మెట్టెలతో, ఒక చేతిలో వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకుల్ని చేతబట్టి, మరో చేతితో ఆశీర్వదిస్తూ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్రమంత్రులు, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ ప్రాముఖ్యతను వివరించారు. ఆరోజే యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆరోజే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి అప్పటి హెూం మంత్రి చిదంబరం లోక్‌సభలో తొలిసారిగా ప్రకటన చేశారని గుర్తుచేశారు. అదే రోజు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినమనీ, ఆమె స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన దేవత అని కొనియాడారు. గత పాలకుల పాలనలో అధికారిక రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పుడు రూపొందించిన విగ్రహం కొందరికి నచ్చలేదనీ, కేవలం ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒకపార్టీ కోసం తెలంగాణ రాలేదన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్‌లో విగ్రహ రూపురేఖల్ని ఏమాత్రం మార్చడానికి వీలులేకుండా చట్టపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని స్పష్టం చేశారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై ఏటా డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ అధికారిక రాష్ట్ర ఉత్సవాలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందనీ, కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి తెస్తామనీ, సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, అసమానతల నుంచి అభివృద్ధివైపునకు రాష్ట్రాన్ని నడిపిస్తున్నామని స్పష్టంచేశారు. గత పాలకుల పదేండ్ల పాలనలో తెలంగాణ తల్లి వివక్షకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో కవులు, కళాకారులు వెన్నుదన్నుగా నిలిచి, ఆట పాటలతో ఉద్యమాన్ని ఉగ్రూతలూగిస్తూ, సర్వస్వం ధారపోశారని గుర్తుచేసుకున్నారు. వారిని గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తొమ్మిది మంది తెలంగాణ కవులు, కళాకారులకు అధికారికంగా తామ్ర పత్రాలు ఇచ్చి, తరతరాలకు వారి సేవలు స్ఫూర్తివంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, అమరవీరుల స్థూపం రూపశిల్పి ఎక్కా యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, పాశం యాదగిరి, బండి యాదగిరి, గూడ అంజయ్య, గద్దర్, జయరాజ్ కుటుంబాలకు కోటి రూపాయల నగదు, ఫోర్త్‌సిటీలో 300 గజాల స్థలాన్ని బహుమానంగా ఇస్తున్నామని ప్రకటించారు. అమరుల త్యాగాలను మరువబోమని స్పష్టంచేశారు. అంతకుముందు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాలను వివరించారు. స్వరాష్ట్రం సిద్ధించినా గడచిన పదేండ్లలో ఆ ఆకాంక్షలు నెరవేరలేదనీ, తామిప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అన్ని విధాలా గాడిన పెడుతున్నామని చెప్పారు. అనంతరం నిర్వహించిన డ్రోన్ల షో ఆహూతులను ఆకర్షించింది. ఆకాశంలో డ్రోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను రూపొందించారు. బాణాసంచా వెలుగులు ఆహూతులను అబ్బురపరిచాయి. సచివాలయంతో పాటు ట్యాంక్‌బండ్ చుట్టుపక్కల పండుగ వాతావరణం ఏర్పడింది. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రత్యేక గీతాన్ని రూపొందించారు.

సీపీఐ(ఎం) జగిత్యాల జిల్లా కమిటీ ఎన్నిక

కన్వీనర్‌గా పుప్పాల శ్రీకాంత్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా పుప్పాల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. 11మందితో జిల్లా నూతన కమిటీ ఏర్పడింది. ఈనెల 8న ప్రారంభమైన సీపీఐ(ఎం) జిల్లా మహాసభ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సినారె కళాభవన్‌లో జరిగింది. తొలి రోజు బహిరంగ సభ నిర్వహించి అనంతరం ప్రతినిధుల సమావేశాన్ని జరిపారు. ఈ సందర్భంగా పార్టీ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా పుప్పాల శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. 11 మందితో జిల్లా కమిటీ, ఒక కో ఆప్షన్ సభ్యులు ఎన్నికైనట్టు రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ తెలిపారు. జిల్లా కమిటీ సభ్యు లుగా జి.తిరుపతి నాయక్, ఇందూరి సులోచన, ఎం.ఎ. చౌదరి, నాయిని శారద, కోమటి చంద్రశేఖర్, గర్వందుల రమేష్, మల్యాల సురేష్, బచ్చల వినోద్, మహిపాల్ నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. తమ పార్టీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతామని చెప్పారు. ఇప్పటికే జగిత్యాల, కోరుట్ల పట్టణాల్లో గుడిసెలు వేసుకున్న వేలాది మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభ బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. సోమవారం నాడు బీజేపీ... రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికల్లో మూడు రాష్ట్రాల నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, హర్యానా నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్య, ఒడిశా నుంచి సుజీత్ కుమార్, హర్యానా నుంచి రేఖా శర్మను బీజేపీ ప్రకటించింది.

మణిపూర్ హింసాకాండ

- ఆస్తుల దహనం, లూటీ, ఆక్రమణల వివరాలు ఇవ్వండి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం

న్యూఢిల్లీ : మణిపూర్‌లో గత ఏడాది మే నుంచి కొనసాగుతున్న హింసాకాండలో నేపథ్యంలో పూర్తిగా, పాక్షికంగా దగ్ధమైన భవనాలు, లూటీలు, ఆక్రమణలు గురించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. అలాగే అక్రమంగా ఆస్తులను ఆక్రమించిన వారిపై తీసుకున్న క్రిమినల్ చర్యలు, యజమానులకు చెల్లించిన పరిహారం వంటి వివరాలను కూడా అందించాలని పేర్కొంది. హింసాకాండ కారణంగా నిరాశ్రయులైన ప్రజలు దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌దారుల తరపున న్యాయవాదులు 'మణిపూర్‌లో హింసాకాండ అంతం కాలేదు. భారత ప్రభుత్వంపై అక్కడి ప్రజలు విశ్వాసం కొల్పోయారు' అని తెలిపారు. 'అది మాకు తెలుసు' అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

నవతెలంగాణ

బహిరంగంగా కన్పించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంగల వ్యక్తులవల్లే జాతికి ఎక్కువ ప్రమాదం - సర్వేపల్లి రాధాకృష్ణన్

మంగళవారం 10 డిసెంబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

సుద్దులేలా!



చట్టం ముందు అందరూ సమానులేనని రాజ్యాంగం స్పష్టీకరిస్తున్నా, తమ సంబంధీకులు మరింత అధిక సమానులని, వారి ప్రయోజనాల పరిరక్షణ తమ కర్తవ్యమనీ పాలకులు భావించే పాడుకాలం దాపురించింది. కేంద్రంలోని బీజేపీ, సమాఖ్య భావనకే తూట్లు పొడుస్తోంది. నిన్న కాక మొన్న రాష్ట్రానికి వచ్చిన ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు నడ్డా బీజేపీయేతర పార్టీలు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి అధికారంలో ఉన్నాయని, అలాంటి చోట అభివృద్ధి ఉండదని కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలారు. అదే సందర్భంలో కేంద్రంలో వారు అధికారంలో ఉన్నది అదే ప్రాంతీయ పార్టీలపై అన్న సంగతి కానీ, నిన్నటికి నిన్న మహారాష్ట్రలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం సైతం అదే ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిందన్న సంగతి అంత త్వరగా మర్చిపోతే ఎలా?

అన్నం పెడితే ఒక పూట ఆకలి తీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ బూర్జువా పాలకులు శాశ్వత పరిష్కారం వైపు కాకుండా తాయిలాలు పేరిట ఉపశమనాలు కల్పిస్తూ సంక్షేమం అని గొప్పగా చెప్పుకుంటున్నాయి. దీనికి ఏ బూర్జువా పార్టీ మినహాయింపు కాదు. అవన్నీ ఒక తానులో ముక్కలే. పదవులే పరమావధిగా, అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తాయి.

స్వతహాగా మీరో, లేదు మీ సంకీర్ణ పక్షాలో అధికారంలో ఉన్న చోట అభివృద్ధికి మీరు కేటాయించే నిధులు ఒకలా, ప్రతిపక్ష పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు కేటాయింపులు ఒకలా చేయడం మీ రెండు నాలుకల వైఖరికి నిదర్శనం. ' నేతి బీరకాయలో నెయ్యి చందంగా దేశంలో సహకార సమాఖ్య స్ఫూర్తి ఉంది. రాష్ట్రాలకు అందించే నిధులు, హక్కులకు సంబంధించి విసుగు చెందిన అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఘాటైన వ్యాఖ్యలు చేసిన సందర్భాలు అనేకం. భారతదేశ సమైక్యతకు, దేశ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకార సమాఖ్య స్ఫూర్తితో పనిచేయాలని రాజ్యాంగంలోని 256 - 263 వరకు ఉన్న అధికరణలు తెలుపుతున్నాయి.

మరోవైపు ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్ లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ 'సంక్షేమ రాజ్యం అన్న రాజ్యాంగ లక్ష్యాన్ని సాధించడంలో 2014 కంటే ముందు ఉన్న ప్రభుత్వాలు విఫలం అయ్యాయి' అని అన్నారు. ఈయన సైతం 2014 కంటే ముందు వీరి పార్టీ అధికారం ఉందన్న విషయాన్ని మరిచి పోయారా? లేక కావాలనే విస్మరించారా? అసలు మోడీ అధికారంలోకి రాకముందు ఈ దేశంలో సంక్షేమ పథకాలు అమలే జరగలేదని ఆయన సెలవిచ్చారు. పేదల కడుపు కొట్టి పెద్దల భోషాణాలు నింపడమే పరమావధిగా చట్టాలు చేసే పెద్దలు సంక్షేమ రాజ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రైతుల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టే, కార్పొరేట్లకు మేలు చేసే చట్టాలకు రూపకల్పన చేసిందెవరు? ఇది సంక్షేమరాజ్యమన్న మౌలిక సూత్రాన్నే మరిచి, అదే దేశాభివృద్ధికి సంక్షేమాలే అడ్డు అని చెప్పిన పెద్దమనిషే నేడు వాటి అమలు గురించి ఆందోళన చెందుతూ మాట్లాడటంలో ఉద్దేశమేమిటి?

దేశంలో పాలక బూర్జువా పార్టీలన్నీ ఎన్నికలను పథకాల చుట్టూనే తిప్పుతున్నాయి. వాటి అమలే సంక్షేమం అన్న వాదాన్ని బలంగా తీసుకెళ్లేందుకు ఒకరితో మరొకరు పోటీ పడుతున్నాయి. అందులోనూ బీజేపీ ఒక అడుగు ముందుకు వేసి దేశంలో తాము అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని మీడియాలో తెగ ఊదరగొడుతున్నది. రెండో వైపున ఇదే కమలదళం సంక్షేమ పథకాల పట్ల వ్యతిరేక వైఖరిని పెద్దఎత్తున ప్రదర్శిస్తున్నది. పన్నుల ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఉచితాల పేర ప్రజలకు పంచి పెట్టడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోతున్నదని వారి విమర్శ. మరోవైపు కాషాయేతర పార్టీలు అధికారంలో ఉన్న చోట సంక్షేమ పథకాల అమలు గురించి గొంతు చించుకుంటుంది. ఎన్నికలలో సంక్షేమ పథకాల ప్రచారాన్ని నిషేధించాలని, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో సైతం కేసు వేయించింది. అలాంటి పార్టీలో నెంబర్ టూగా ఉన్న అమిత్‌షా సంక్షేమ రాజ్యం గురించి ఇలా సుద్దపూస మాటలు మాట్లాడటం 'గురివింద తన నలుపెరుగదన్నట్టు...'గా ఉంది.

అన్నం పెడితే ఒక పూట ఆకలి తీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ బూర్జువా పాలకులు శాశ్వత పరిష్కారం వైపు కాకుండా తాయిలాలు పేరిట ఉపశమనాలు కల్పిస్తూ సంక్షేమం అని గొప్పగా చెప్పుకుంటున్నాయి. దీనికి ఏ బూర్జువా పార్టీ మినహాయింపు కాదు. అవన్నీ ఒక తానులో ముక్కలే. పదవులే పరమావధిగా, అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తాయి. అయితే ఇక్కడ కూడా కాషాయ దళం తన కుత్సితత్వాన్ని మరోసారి బయట పెట్టుకుంది. బీజేపీయేతర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ రంధ్రాన్వేషణ మొదలెట్టింది. ఇలా బొక్కలు వెతకటంలో వారు సిద్ధహస్తులు. వాస్తవానికి గత పదేండ్ల బీజేపీ పాలనలో వారిచ్చిన ఒక్క హామీని కూడా అమలుచేసిన పాపాన పోలేదని గుర్తెరగాలి.

నయా ఉదారవాద విధానాలు అంతిమ దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఏలినవారి లీలావిన్యాసాలివి. ఎదుటివారికి సుద్దులు చెబుతూ వారు మాత్రం కార్పొరేట్ ప్రయోజనాల కోసం పాకులాడటం అంటే ఇదేమరి! తమ యజమానులైన కార్పొరేట్, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకోసం, అసాంఖ్యాకులైన పేదల నోటికాడి కూడూ లాగేసుకునే కుతంత్రాలివి.

మన హక్కుల్ని కాపాడుకుందాం..

ఒక దేశాభివృద్ధి అక్కడున్న మానవవనరుల మీద ఆధారపడుతుందనేది నిర్వివాదాంశం. వారికుండే హక్కులు చక్కగా అమలయ్యేటప్పుడు మాత్రమే వారు ఆయా రంగాల్లో స్వేచ్ఛగా పని చేయగలుగుతారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి ఏడాది డిసెంబర్ పదిన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మానవ హక్కుల రంగంలో చేసిన కృషికి గాను ఐదేండ్లకోసారి బహుమతిని, ఇంకా ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని పొందిన వారికి ఈ రోజున అవార్డును ప్రదానం చేస్తారు.

"మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన" అనేది మానవ హక్కుల చరిత్రలో మైలురాయి వంటిది. ఇవి ఐక్యరాజ్యసమితి మొదటి ప్రధాన విజయాలలో ఒకటిగా నిలిచాయి. ఇది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన సాంస్కృతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించబడడమే కాకుండా మొట్టమొదటి సారిగా ప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబడాలని నిర్ణయించింది. ఈ ప్రకటన "జాతి, రంగు, మతం, లింగం, భాష, రాజకీయ, ఇతర అభిప్రాయాలతో సంబంధం లేకుండా మానవుడిగా ప్రతి ఒక్కరూ పొంద వలసిన అమూల్యమైన హక్కులను పొందుపరిచింది." ప్రతీ వ్యక్తికి గౌరవం, విలువ ఉంటుంది. మానవ హక్కులనేవి సమానత్వం న్యాయానికి సంబంధించినవి. ఇవి వారి వారి జీవితాలను ఎంపిక చేసుకోవడానికి, మానవులుగా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి, స్వేచ్ఛగా, స్వతంత్రంగా,



భయం, వేధింపులు, వివక్ష లేకుండా జీవితాన్ని గడపడం కోసం అవసరమైనవి. ప్రతి వ్యక్తి ప్రాథమిక విలువను గుర్తించే మార్గాలలో మొదటిది "వారి మానవ హక్కులను గుర్తించి గౌరవించడం." ఇవి ప్రతిరోజూ ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయి. ఈఏడాది థీమ్ " ప్రస్తుత మన హక్కులు, మన భవిష్యత్తు. " మానవ హక్కుల ప్రాముఖ్యత, ఔచిత్యాన్ని గుర్తించడానికి, ప్రతికూల మూసధోరణులు, అపోహలను ఎదుర్కోవడం ద్వారా అవగాహనలను మార్చడానికి, మానవ హక్కుల కోసం ప్రపంచ ఉద్యమాన్ని పునరుజ్జీవింప జేయడానికి, కార్యాచరణను సమీకరించడానికి ప్రతి ఒక్కరినీ ఇప్పుడే ప్రేరేపించాలాన్నదే దీని సారాంశం.ఈ థీమ్ మానవ హక్కుల విద్యపై తక్షణ శ్రద్ధ, ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.జీవించే స్వేచ్ఛ, బానిసత్వం హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయం భావప్రకటనా స్వేచ్ఛ, పని, విద్యాహక్కు, ప్రభుత్వంలో పాల్గొనే హక్కు.


మన దేశంలో చూస్తే ఈ మానవ హక్కులు 30 ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డాయి. అందులో ప్రధానమైన ప్రాథమిక హక్కులు ఆరు. సమానత్వపు హక్కు, స్వేచ్ఛా హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడే హక్కు, మతస్వేచ్ఛ హక్కు, సాంస్కృతిక, విద్యా, రాజ్యాంగ పరిష్కారాల హక్కులు. జాతీయ మానవ హక్కుల కమిషన్ అనేది 1993 మానవ హక్కుల పరిరక్షణ చట్టానికి సంబంధించి భారత రాజ్యాంగం ప్రకారం 1993లో స్థాపించబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. పిహెచ్ఆర్ చట్టంలోని సెక్షన్ 2(1) (డి) మానవ హక్కులను రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడిన లేదా అంతర్జాతీయ ఒడంబడికలలో పొందుపరచబడిన, భారతదేశంలోని న్యాయస్థానాలు అమలు చేయగల వ్యక్తి జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవానికి సంబంధించిన వాటిని హక్కులుగా పేర్కొంది. మన దేశ పౌర హక్కులను పరిరక్షించడం, ప్రోత్సహించడం ఈ కమిషన్ లక్ష్యం. వాతావరణ మార్పు, వ్యాపారం, మానసిక ఆరోగ్యం మెరుగుదలకు సంబంధించిన సమస్యలతో పాటు కమిషన్‌కు ప్రధాన ఆందోళనగా ఉన్న ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో వాయు కాలుష్యంపై నమోదు చేసిన స్వయం ప్రతిపత్తి కేసుల విచారణను కమిషన్ కొనసాగిస్తోంది.

జాతీయ కమిషన్‌లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లతో సమావేశాలు, క్యాంపు సిట్టింగ్, ప్రత్యేక రిపోర్టర్‌లు, ప్రత్యేక మానిటర్‌ల సందర్శనలు, మానవ హక్కుల ఉల్లంఘనలను పరిశీలించడం, పర్యవేక్షించడం, మూల్యాంకనం చేయడం, సలహా ఇవ్వడం నివేదించడం, జైళ్లు, అబ్జర్వేషన్ హోమ్‌లు, పాఠశాలలు, మానసిక ఆరోగ్య సంస్థలు, పోలీస్ స్టేషన్‌లు, బాలబాలికల కోసం జువైనల్ హోమ్‌లు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖలు, వృద్ధుల గృహాలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీలు మొదలైన వాటిలో ఎన్‌హెచ్‌ఆర్‌సి అనుసరించిన కొన్ని సమర్థవంతమైన విధానాలు దేశంలోని మానవ హక్కుల పరిస్థితిని గమనించి సంబంధిత అధికారులకు అవసరమైన సిఫార్సులు చేస్తుంది. ఈ ఏడాది నవంబర్ వరకు 44,940 కేసులు నమోదవ్వగా గతేడాది79,364 కేసులు నమోదు చేయబడ్డాయి. ఇందులో ప్రధానంగా మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసుల్లో ఉత్తరప్రదేశ్ 32,666తో మొదటి స్థానంలో నిలిచింది. అయితే ఈ హక్కులన్నింటిని రక్షించాల్సిన బాధ్యత ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. కానీ అవి విస్మరణకు గురవుతున్నప్పుడు ప్రశ్నించడం, నిలదీయడం కూడా మానవ హక్కే.

(నేడు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం)

- జనక మోహన రావు దుంగ,
8247045230

ఇన్సూరెన్స్ చట్ట సవరణలు ఎవరి కోసం?



జి.తిరుపతయ్య
9951300016

ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను(ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా ఎఫ్‌డిఐ) 74శాతం నుంచి వంద శాతానికి పెంచనున్న ప్రతిపాదనలపై ప్రజల నుండి అభిప్రా యాలు సేకరించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యం లోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డిఎఫ్ఎస్) ఆన్‌లైన్ ద్వారా కోరింది.ఈ నెల పదిలోపు తమ అభిప్రాయాల్ని వ్యక్తపరచాలని సూచించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రభుత్వం ఇలా కొన్ని అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించే ప్రయత్నం చేస్తున్నట్టుగా ప్రకటించుకోవడం లేదా బహిర్గత పరచుకోవడంలోనే చిత్తశుద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ఈదేశంలో ఆన్‌లైన్ ద్వారా ఆర్థికాంశాల పట్ల తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే అవకాశాలు, తమ అనుయాయుల నుండి తప్ప, చాలా తక్కువ. నిజంగా అలాంటి అభిప్రాయాలు స్వీకరించాలనుకుంటే ఇన్సూరెన్స్ రంగానికి సంబంధించిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, ఏజెంట్లు, ఏజెంట్ల సంఘాలు, పాలసీదారులు, ఇతరత్రా మేధావుల నుంచి సేకరిస్తే ప్రయోజన కలిగే అవకాశమెక్కువ. అలా కాకుండా సామాన్య ప్రజానీకం నుండి అభిప్రాయ సేకరణకు ప్రయత్నిస్తే ఫలితం ఉండదు. నిరంతరం అందులోనే మునిగి తేలుతున్న ఉద్యోగులు ఏజెంట్ల అసోసియేషన్లతో తక్షణమే సంప్రదించడం అత్యావశ్యకం. నిజంగా ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వాలే అయితే 1998లోనే దేశవ్యాప్తంగా ఒక కోటీ 65 లక్షల సంతకాలు ఇన్సూరెన్స్ రంగాన్ని ప్రయివేటు కంపెనీలకు అవకాశం ఇవ్వొద్దని అప్పటి లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి గారికి అందజేయడం జరిగింది. ఇతర అనేక సందర్భాలలోను ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అవసరం లేదని, సదరు ఎఫ్‌డీఐలు ఏవిధంగా సర్విస్ సెంటర్లో ప్రధాన భూమిక పోషిస్తున్న ఇన్సూరెన్స్ రంగానికి నష్టం కలిగిస్తాయో కూడా ప్రభుత్వాలకు విడమర్చి చెప్పడం జరిగింది. ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డీఐ పెంపుదలపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ ముందు కూడా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ అమానుల్లా ఖాన్, కామ్రేడ్ కె వేణుగోపాల్ తమ వాదనలు వినిపించి ఒప్పించారు కూడా. ఇలా వ్యక్తీకరించబడిన ఏ సందర్భంలోనూ ప్రజాభిప్రాయానికి గానీ లేదా సంఘాల అభిప్రాయాలకు గానీ విలువ ఇవ్వకుండా, ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఇన్సూరెన్స్ రంగంలోకి ఎఫ్‌డీఐలను క్రమం తప్పకుండా పెంచుతూనే ఉంది. ఇప్పటికిప్పుడు ఉన్నఫలంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా కొత్త కొత్త మార్పులకు శ్రీకారం చుట్టి తమ చేతికి రక్తం అంటుకోకుండా బయటపడాలన్న ఆలోచన చేస్తున్నది.

గతంలో కూడా ఇన్సూరెన్స్ చట్టాల సమగ్ర పునర్ వ్యవస్థీకరణ పై ఇన్సూరెన్స్ చట్టాల సవరణ (అమెండ్‌మెంట్) బిల్ ప్రవేశపెడుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కేంద్రం తలపెట్టింది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లులో అనేక ప్రమాదకర ప్రస్తావనలు ఉన్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రారంభించాలంటే వంద కోట్ల కనీస మూలధనం అవసరం దాన్ని తగ్గించాలనే ప్రతిపాదన ఇందులో ఉన్నది. ఎల్ఐసి ఆఫ్ ఇండియా పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నది కాబట్టి వంద కోట్ల రూపాయల మూలధనం అవసరం లేదని మొర పెట్టుకున్నా వినకుండా ఎల్ఐసీ ఆఫ్ ఇండియా నుండి వంద కోట్ల మూలధనాన్ని ఏర్పాటు చేయించింది. ఇప్పుడు ఇదే నిబంధనను కేవలం విదేశి కంపెనీలను సంతృప్తి పరచడం కోసం తొలగిస్తున్నది.

ఆశయంతో ఆవిర్భవించిన ఎల్ఐసి

245 ప్రయివేటు కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టి ప్రజలకు న్యాయమైన పద్ధతిలో ఇన్సూరెన్స్ అందిస్తూ ఉండాలన్న ప్రధాన ఆశయంతో1956లో ఇన్సూరెన్స్ రంగాన్ని జాతీయీకరిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. చిన్నమొత్తాల పొదుపులను సేకరించి మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వానికి నిధులు సమకూర్చాలని, ఇన్సూరెన్స్‌ని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరవేయాలనే నినాదంతో ముందుకొచ్చింది. అప్పటినుండి అప్రతిహతంగా సాగుతున్న ఇన్సూరెన్స్ రంగంపై ప్రయివేటు పెట్టుబడిదారుల కన్నుపడి నూతన ఆర్థిక విధానాలలో భాగంగా ఇన్సూరెన్స్ రంగంలోనికి ప్రయివేటు వ్యక్తులు కూడా ప్రవేశించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. 1995 వరకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో నడిచే ఇన్సూరెన్స్ రంగాన్ని రెగ్యులేట్ చేయడం కోసం ఒక కొత్త రెగ్యులేటరీ బాడీ అవసరమని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఐ.ఆర్.ఎ అనే ప్రతిపాదనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చింది. పార్లమెంట్‌లో ఈబిల్లును పాస్ చేయించడం కోసం నాటి ఆర్థిక మంత్రులు ఐకే గుజ్రాల్‌తో పాటు పి.చిదంబరం వేర్వేరు సందర్భాల్లో విశ్వ ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. 1999లో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని వాజ్‌పేయి ప్రభుత్వం ఈ ఐఆర్ఏ అనే పదాన్ని ఐఆర్‌డిఏ (ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ)గా నామకరణం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును కాంగ్రెస్ పార్టీ సాయంతో ఆమోదింపజేసుకున్నది. ఈ బిల్లు పాస్ అయినప్పుడు ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రయివేటు కంపెనీలు రావచ్చు అయితే 26శాతం మాత్రమే ఎఫ్‌డీఐలు ఉండాలన్న నిబంధన ఉంచారు. ఆశించిన మేర ప్రయివేటు కంపెనీలు నమోదు కాకపోవడంతో ఎఫ్‌డీఐని మరింత పెంచాలని తద్వారా ఫారిన్ కంపెనీస్ వస్తాయని చాలా ప్రయత్నాలు చేశారు. కానీ యూపీఎ (కాంగ్రెస్ ఆధ్వర్యంలో) వన్ ప్రభుత్వం ప్రభుత్వ రంగాలకు పెద్దపీట వేసే వామపక్ష పార్టీల మద్దతుతో ఉండటంతో అది సాధ్యపడలేదు. మళ్లీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత 2015లో ఎఫ్‌డీఐ 26 నుండి 49 శాతానికి పెంచారు. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదనే నెపంతో 2021లో దీనిని 74 శాతానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కూడా ఈ 25 ఏండ్ల కాలంలో అన్ని ప్రయివేటు కంపెనీలు కలిపి 25 సంఖ్యను కూడా చేరు కోలేకపోయాయి. అందుచేత ఇప్పుడు ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలను పెంచడం ద్వారా పుట్టగొడుగుల్లా ప్రయివేటు కంపె నీలు వెలసి ఇన్సూరెన్స్ రంగాన్ని అభివృద్ధి పరచగలవన్న "గాలిలో మేడలు" వంటి ఆశావాహ దృక్పథాన్ని కేంద్రం కలగంటోంది. అనగా ఇక నుండి దేశీయ భాగస్వామ్యం కలిగిన కంపెనీ లేవీ ఇన్సూరెన్స్ రంగంలో ఉండకుండా విదేశీ కంపెనీలు తమ దుకాణాలను ఇక్కడ తెరవవచ్చు. ఇప్పటికే ఇన్సూరెన్స్ బ్రోకరేజీకి సంబంధించిన రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉన్నది. అయినప్పటికీ ఈ బ్రోకరేజీ వ్యవస్థల ఫలితాలు ఆశించిన మేర లేవు. వెరసి అర్థం చేసుకోవాల్సిందేమంటే భారత ప్రజానీకం ప్రయివేటు ఇన్సూరెన్స్ రంగం పట్ల అంతగా ఆసక్తి కనబరచడం లేదు. కారణమేమంటే దీర్ఘకాలిక పొదుపు పట్ల, మరణానంతరం లభించే కుటుంబానికి లభించే సొమ్ము పట్ల ప్రభుత్వ గ్యారంటీ కలిగిన ప్రభుత్వ రంగాన్ని ఎంచుకుంటున్నారని అర్థం. అయినప్పటికీ న్యూ మిలీనియల్‌గా పిలువబడే యువతను తప్పుదోవ పట్టించే వక్ర ప్రకటనల ద్వారా ప్రయివేటు రంగం కొంత మార్కెట్ వాటాను చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తోంది. అయినా కూడా మిస్ సెల్లింగ్ అని మాల్‌ప్రాక్టీస్ అని అనేక సందర్భాల్లో ఐ ఆర్ డిఎఐ ప్రయివేటు కంపెనీలకు జరిమానాలు విధిస్తున్నట్లు కూడా బహిర్గతమవుతూనే ఉన్నాయి.

ఏజెంట్ల వ్యవస్థ సందిగ్ధం!

గతంలో కూడా ఇన్సూరెన్స్ చట్టాల సమగ్ర పునర్ వ్యవస్థీకరణ పై ఇన్సూరెన్స్ చట్టాల సవరణ (అమెండ్‌మెంట్) బిల్ ప్రవేశపెడుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కేంద్రం తలపెట్టింది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లులో అనేక ప్రమాదకర ప్రస్తావనలు ఉన్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రారంభించాలంటే వంద కోట్ల కనీస మూలధనం అవసరం దాన్ని తగ్గించాలనే ప్రతిపాదన ఇందులో ఉన్నది. ఎల్ఐసి ఆఫ్ ఇండియా పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నది కాబట్టి వంద కోట్ల రూపాయల మూలధనం అవసరం లేదని మొర పెట్టుకున్నా వినకుండా ఎల్ఐసీ ఆఫ్ ఇండియా నుండి వంద కోట్ల మూలధనాన్ని ఏర్పాటు చేయించింది. ఇప్పుడు ఇదే నిబంధనను కేవలం విదేశి కంపెనీలను సంతృప్తి పరచడం కోసం తొలగిస్తున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు సింగల్ రిజిస్ట్రేషన్‌తో లైఫ్, జనరల్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారం చేసుకోవచ్చు. ఈ కాంపోజిట్ లైసెన్స్‌తో అడ్వర్స్ (నష్ట దాయకమైనది) సెలక్షన్ జరగవచ్చనే ఆలోచనకు చరమ గీతం పాడుతున్నారు. ఇన్సూరెన్స్ ఏజెంట్లు లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఈ మూడు కంపెనీలకు ఒకే లైసెన్స్ తో పనిచేయవచ్చని మరో ప్రతిపాదన చేయబడింది. దీంతో ఏజెంట్లు వ్యవస్థ అస్తిత్వం ఒక సందిగ్ధావస్థలో పడే ప్రమాదం ఉంది. ఈ మార్పుతో పాటు ఇన్సూరెన్స్ సంస్థలు తమ ప్రధాన వీధి అయినటువంటి ఇన్సూరెన్స్‌తో కల్పనతో పాటు ఇతర ఇండెమినిటీ వ్యాపారాలు, ఆస్తిపాస్తుల అమ్మకాలు కొనుగోళ్ల వంటి ఇతర వ్యాపారాలు కూడా చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందట. దీని ద్వారా ప్రధాన ధ్యేయం పక్కదారి పడుతోంది. భీమా "సుగమ్" పేరున "ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ ఫ్రమ్ వన్ ప్లేస్" అనే ప్రతిపాదన ద్వారా ఇన్సూరెన్స్ మూలసూత్రాలైన "ఇన్సూరబిలిటీ ఇంటరెస్ట్, అడ్వర్స్ సెలెక్షన్ అండ్ అట్మోస్ట్ గుడ్ ఫెయిత్" వంటివన్నీ కూడా ప్రమాదంలో పడనున్నాయి. ఇలాంటి సరళీకరించబడిన విధానాలు ప్రయివేట్ కంపెనీలకు తమ లాభాల కోసం ఎంతకైనా ఒడిగట్టే అవకాశాన్ని ఇస్తాయి. దీర్ఘకాలిక కాంట్రాక్టులకు ఆలవాలమైన ఇన్సూరెన్స్ రంగంలో ఇలాంటి సరళీకరణ విధానాలు ప్రమాదాలుగా పరిణమిస్తాయి.

భారత ఇన్సూరెన్స్ రంగ తలుపులు బార్లా తెరవబడిన 25 ఏండ్ల తర్వాత కూడా లైఫ్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ సెక్టర్లలో కలిపితే అరవై కంపెనీలకు మించి దాటలేదు. చాలా ప్రయివేటు కంపెనీలు కోట్లలో జరిమానాలు కట్టాయి. ఇప్పటికే డజన్ కంపెనీలు బిచాణా ఎత్తేశాయి కూడా. క్లెయిమ్‌ల చెల్లింపుల్లోనూ భేరసారాల ద్వారా లబ్ధిదారులను ప్రయివేటు కంపెనీలు ఇబ్బంది పెడుతున్న సందర్భాలు కోకొల్లలు. ఇన్సూరెన్స్ రంగం ద్వారా(ఎల్ఐసి అండ్ జిఐసి కలిపి) దేశంలోకి వచ్చిన ఎఫ్‌డీఐలు 70వేల కోట్లను మించలేదు. భారతదేశంలో ప్రయివేటు కంపెనీలు సంపాదించిన లాభాలను మూడేండ్ల పాటు ఇక్కడే పెట్టుబడులు పెట్టాలన్న నిబంధనను (రిపాట్రియేషన్ క్లాజ్) 2015 లో బీజేపీ ప్రభుత్వం తొలగించిన తర్వాత విదేశీ కంపెనీలు తమ లాభాలను యథేచ్ఛగా ఎప్పటికప్పుడు తరలించుకుపోతూనే ఉన్నాయి. ఇలాంటి అనుభవం ఉన్న తర్వాత కూడా మరింత సరళీకరించడం నష్టదాయకమే అవుతుంది.



ప్రయివేటు కంపెనీలతో ఇబ్బందులు

భారత ఇన్సూరెన్స్ రంగ తలుపులు బార్లా తెరవబడిన 25 ఏండ్ల తర్వాత కూడా లైఫ్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ సెక్టర్లలో కలిపితే అరవై కంపెనీలకు మించి దాటలేదు. చాలా ప్రయివేటు కంపెనీలు కోట్లలో జరిమానాలు కట్టాయి. ఇప్పటికే డజన్ కంపెనీలు బిచాణా ఎత్తేశాయి కూడా. క్లెయిమ్‌ల చెల్లింపుల్లోనూ భేరసారాల ద్వారా లబ్ధిదారులను ప్రయివేటు కంపెనీలు ఇబ్బంది పెడుతున్న సందర్భాలు కోకొల్లలు. ఇన్సూరెన్స్ రంగం ద్వారా(ఎల్ఐసి అండ్ జిఐసి కలిపి) దేశంలోకి వచ్చిన ఎఫ్‌డీఐలు 70వేల కోట్లను మించలేదు. భారతదేశంలో ప్రయివేటు కంపెనీలు సంపాదించిన లాభాలను మూడేండ్ల పాటు ఇక్కడే పెట్టుబడులు పెట్టాలన్న నిబంధనను (రిపాట్రియేషన్ క్లాజ్) 2015 లో బీజేపీ ప్రభుత్వం తొలగించిన తర్వాత విదేశీ కంపెనీలు తమ లాభాలను యథేచ్ఛగా ఎప్పటికప్పుడు తరలించుకుపోతూనే ఉన్నాయి. ఇలాంటి అనుభవం ఉన్న తర్వాత కూడా మరింత సరళీకరించడం నష్టదాయకమే అవుతుంది. అయినప్పటికీ అంతర్జాతీయ వ్యాపార ఒప్పందాల ఒత్తిడి, భారత ఇన్సూరెన్స్ మార్కెట్ పై విదేశీ కంపెనీల అంచనాలు, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత ప్రయివేటీకరణ విధానాలు ఇన్సూరెన్స్ రంగాన్ని నష్టపరిచే ఇన్సూరెన్స్ చట్టాల అమెండ్‌మెంట్ బిల్లును ముందుకు తీసుకొస్తున్నాయి. 2022 మేలో అట్టహాసంగా ఎల్ఐసి లోని 3.5శాతం వాటాలను మార్కెట్‌లోకి విడుదల చేశాక ఎల్ఐసి వాటా ధర ఆశించిన ఫలితాలనివ్వకపోవడంతో సెబి నిబంధనల రిత్యా జరగవలసిన తదుపరి ఉపసంహరణను కేంద్రమే సెబిని అభ్యర్థించి నిలుపుదల చేసింది. వాటాల ఉపసంహరణ తరువాత మిరాకిల్స్ ఏమీ జరగకపోగా ఎల్ఐసి అనవసరపు పోటీ తత్వాన్ని ఎదుర్కొని లాభార్జనకై శ్రమిస్తుండటంతో మూల ధ్యేయమైన ప్రతి మారు మూల ప్రాంతాల్లోని ఒక్కరికీ ఇన్సురెన్స్ అనే నినాదం ప్రశ్నార్థకంలో పడింది. అందుచేత మొక్కుబడిగా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు కనిపించే తూతూ మంత్రాలు కాకుండా భాగస్వాములు అయిన ఇన్సూరెన్స్ రంగంలోని అంతర్గత సంఘాలతో చర్చిస్తే మంచి సూచనలొస్తాయి. ■

ఏడాది 'ప్రజాపాలన'-వికలాంగులకు ఏమిచ్చింది?



ఎం.అడివయ్య
9490098713

గత బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు తెలంగాణలో మార్పు తెస్తామని కాంగ్రెస్ హామీని నమ్మి అధికారాన్ని కట్టబెట్టారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తామని ప్రకటించారు. ప్రగతి భవన్ ముందు ఉన్న బారికేడ్లను కూలగొట్టించారు. ప్రజలు స్వాగతించారు. పదేండ్ల నియం తృత్వ ప్రభుత్వంపోయి ప్రజాపాలన వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం వెంటనే హైదరాబాద్ నగరానికి చెందిన రజని అనే వికలాంగురాలికి ఉద్యోగమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. దీంతో రాష్ట్రంలోని నలభై లక్షలమంది వికలాంగుల సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇచ్చింది కాంట్రాక్టు ఉద్యోగమే అయినా మాట నిలబెట్టుకున్నా రని, ఇక మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం పెన్షన్ రూ.6వేలకు పెంచుతారని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తారని సంబర పడ్డారు. అలాగే 2016-వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేస్తారని, క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో వికలాంగుల పోస్టులు భర్తీ చేసారని ఎదురుచూశారు. హామీలన్నీ వంద రోజు ల్లోనే అమలవుతాయనుకుంటే ఏడాది గడిచినా ఆశ నెరవేరలేదు. 2024 జనవరి నుండి ఇస్తామన్న రూ.6వేల పెన్షన్ ఊసేలేదు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం అమలు చేయలేదు. మరి ఏడాది పాలన వికలాంగులకు ఏమిచ్చింది? అంటే, నిరాశనే మిగిల్చింది.

నేషనల్ డిసబుల్డ్ సర్వే ప్రకారం రాష్ట్రంలో 43.02లక్షల మంది వికలాంగులున్నారు. వీరిలో 5.17లక్షల మందికి పెన్షన్స్ లబ్ధిదారులు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పెన్షన్స్ కోసం 2023 డిసెంబర్‌లో జరిగిన ప్రజాపాలనలో 24.85లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏడాదవుతున్న ఒక్క కొత్తపెన్షన్ కూడా రాలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు మరో 70 అంశాలతో ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి ప్రచారం చేసింది. ఇందులో ప్రధానంగా వికలాంగుల పెన్షన్ రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఐదు రకాల పెన్షన్స్ రూ.4వేలకు పెంచి జనవరి నుండి అమలు చేస్తామని హామీనిచ్చింది. 2024 -25వార్షిక బడ్జెట్లో ఆసరా పెన్షన్స్ సుమారు రూ.14 వేల కోట్లు నిధులు కేటాయించింది. ఈ నిధులతో ఆసరా పెన్షన్స్ పెంచి అమలు చేయడం సాధ్యం కాదు. అంటే బడ్జెట్‌లో వికాలంగుల సంక్షేమానికి ఒక్క పైసా కూడా అదనంగా కేటాయించలేదు. పార్లమెం ట్ ఎన్నికల వ్పుడు మే నెలలో తప్ప ఇప్పటి వరకు నెల మొదటి వారంలో పెన్షన్స్ రాలేదు.పెన్షన్ డబ్బుల కోసం లబ్ధిదారులు ఆందోళనలుచేస్తున్నా సర్కార్‌లో చలనం లేదు.

2014 ఆర్‌పిడి చట్టం, జీవో1 ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎందులోనూ వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పించ లేదు. ఆరు గ్యారంటీల అమలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ సకలాంగుల కోసం కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. మహిళా శక్తి క్యాంటిన్స్ ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించాలని నిర్ణయం చేసింది. మద్యం, ఇండస్ట్రీయల్, ఎంఎస్ఎంఈ-2024 వంటి పాలసీలను అమలు చేస్తున్నది. వీటన్నింటిలో ఎక్కడ కూడా వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రస్తావన లేదు. ఏడాది కాలంలో 53,310 మందికి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెబుతున్నప్పటికీ నియామకాల్లో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్స్ ఎందుకు అమలు చేయలేదు? వైద్య, ఆరోగ్య శాఖలో క్వాలిఫైడ్ సిబ్బంది లేరనే కారణంతో రిజర్వేషన్స్ అమలు పక్కనపెట్టింది ప్రభుత్వం. సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైకల్యాలు కలిగిన వారి వివరాలు సేకరిస్తాని ముందు ప్రకటించి సర్వే పత్రంలో 21రకాల వైకల్యాల కోడ్స్ లేకపోవడం దేనికి సంకేతం? ఇందిరమ్మ ఇండ్లల్లో ఐదు శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామని, లబ్ధిదారుల ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఎంపిక కమిటీల్లోనూ వికలాంగులకు స్థానం కల్పించలేదు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తూ విడుదల చేసిన జీవో 34 కూడా అమలుకు నోచకపోవడం బాధాకరం. వికలాంగులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక జాబ్ పోర్టల్ ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వం నుండి సహాయం పొందుతున్న ప్రయివేటు పరిశ్రమల్లో వికలాంగులకు ఐదు శాతం ఉద్యోగాలివ్వాలని జీవో విడుదల చేయకుండా ఎన్ని జాబ్ పోర్టల్స్ ఆవిష్కరణ చేసిన ఉపయోగం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ కార్పొరేషన్స్, గ్రంథాలయ, దేవాదాయ, మార్కెట్ కమిటీలకు చైర్మన్స్, పాలక మండల్లను నియమించింది. వీటిల్లో వికలాంగుల కార్పొరేషన్ మినహా ఎక్కడ కూడా వికలాంగులను నియమించలేదు.వికలాంగుల కోసం ప్రత్యేక గురుకులాలను కూడా ఏర్పాటు చేయడం లేదు.



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో వికలాంగులకు మిగిల్చిన కన్నీళ్లను ప్రజాపాలన ఉత్సవాల తరువాతనైనా తుడిచే ప్రయత్నం చేయాలి. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయడానికి తక్షణమే కార్యాచరణ ప్రకటించాలి. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో నాలుగు శాతం ఉద్యోగాలు గుర్తించి వికలాంగులతో భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 56నుండి 10లోపు మార్చేందుకు స్టేట్ సభార్డినేట్ సర్వీస్ రూల్స్‌కు సవరణ చేసి జీవో విడుదల చేయాలి. ప్రతి మండల కేంద్రంలో నైబర్ హుడ్ సెంటర్స్ ఏర్పాటు, ప్రభుత్వ హాస్పిటల్లలో అటిజం, స్పీచ్, హియరింగ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో వికలాంగులకు మిగిల్చిన కన్నీళ్లను ప్రజాపాలన ఉత్సవాల తరువాతనైనా తుడిచే ప్రయత్నం చేయాలి. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయడానికి తక్షణమే కార్యాచరణ ప్రకటించాలి. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో నాలుగు శాతం ఉద్యోగాలు గుర్తించి వికలాంగులతో భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 56నుండి 10లోపు మార్చేందుకు స్టేట్ సభార్డినేట్ సర్వీస్ రూల్స్‌కు సవరణ చేసి జీవో విడుదల చేయాలి. ప్రతి మండల కేంద్రంలో నైబర్ హుడ్ సెంటర్స్ ఏర్పాటు, ప్రభుత్వ హాస్పిటల్లలో అటిజం, స్పీచ్, హియరింగ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి. 2016 ఆర్‌పిడబ్ల్యూడి, 2017మెంటల్ హెల్త్ యాక్ట్, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి చట్టాల అమలు, పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో వికలాంగులు వినియోగించుకునే విధానంగా మార్చాలి. ప్రభుత్వం జీవోలు, సమాచారం బ్రేయిలి, సైన్ లాంగ్వేజ్‌లలో అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలి. ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 20న ప్రారంభమైన ఉద్యమం డిసెంబర్ 10న హైదరా బాద్‌లో తలపెట్టిన మహాధర్నాతో ముగుస్తుంది. ఈ పోరాటం రేవంత్ సర్కార్ ఏడాది పాలనలో వికలాంగులకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేస్తుంది. ■

గుకేశ్‌కు ఓటమి

12వ గేమ్‌లో డింగ్ గెలుపు



సింగపూర్ : ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్ 12వ గేమ్‌లో పరాజయం చవిచూశాడు. ఆదివారం 11వ గేమ్‌లో అద్భుత విజయం సాధించిన గుకేశ్‌కు.. డిఫెండింగ్ చాంపియన్, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్ చెక్ పెట్టాడు. గత మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయిన డింగ్ లిరెన్ సోమవారం సరికొత్తగా కనిపించాడు. తొలి ఎత్తు నుంచీ గుకేశ్‌పై ఒత్తిడి పెంచాడు. తెల్ల పావులతో ఎత్తులు వేసిన లిరెన్.. గుకేశ్‌ను కట్టిపడేశాడు. 39 ఎత్తుల్లో ముగిసిన గేమ్‌లో గుకేశ్ చేతులెత్తేశాడు. దీంతో లిరెన్ రెండో విజయాన్ని నమోదు చేశాడు. దీంతో స్కోరు 6-6తో సమంగా మారింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 14 గేములు ఉంటాయి. అప్పటికి ఫలితం తేలకుంటే టైబ్రేకర్లలో విజేతను నిర్ణయిస్తారు.

బీసీసీఐ కార్యదర్శిగా దేవజిత్ సైకియా

తాత్కాలిక బాధ్యతలు అప్పగించిన రోజర్ బిన్నీ



ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త కార్యదర్శి (తాత్కాలిక)గా దేవజిత్ సైకియా నియమితులయ్యారు. బీసీసీఐ కార్యదర్శిగా నవంబర్ 30 వరకు బాధ్యతలు నిర్వర్తించిన జై షా డిసెంబర్ 1 నుంచి ఐసీసీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. అప్పట్నుంచి బీసీసీఐ కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. నిజానికి, జై షా ఐసీసీ చైర్మన్‌గా వెళ్లడం ముందే ఖాయం కావటంతో.. ఈ ఏడాది జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో కొత్త కార్యదర్శిని ఎన్నుకుంటారనే అనుకున్నారు. కానీ బీసీసీఐ ఏజీఎం ఎజెండాలో కార్యదర్శి అంశమే లేదు. దీంతో, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించుకుని.. దేవజిత్ సైకియాను ఎంపిక చేశారు. బీసీసీఐ నిబంధన 7(1) (డి) ప్రకారం దేవజిత్ సైకియాను బోర్డు కార్యదర్శిగా తాత్కాలికంగా నియమిస్తున్న రోజర్ బిన్నీ ఆయనకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

'ఏదేని స్థానం ఖాళీ అయినప్పుడు ఆ స్థానం భర్తీ అయ్యేవరకు ఆ బాధ్యతలను మరో ఆఫీస్ బేరర్‌కు అప్పగించవచ్చు. బీసీసీఐ రూల్స్ ప్రకారం నాకు సంక్రమించిన అధికారాలతో కార్యదర్శి బాధ్యతలను దేవజిత్ సైకియాకు అప్పగిస్తున్నాను' అని రోజర్ బిన్నీ లేఖలో రాశారు. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో బీసీసీఐ ఏజీఎం జరుగుతుంది. అప్పటివరకు దేవజిత్ సైకియా బీసీసీఐ తాతాల్కిక కార్యదర్శిగా కొనసాగే అవకాశం ఉంది. ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి సైతం కార్యదర్శిని ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ.. బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శితోనే కొనసాగేందుకు మొగ్గుచూపుతుంది. దేవజిత్ సైకియా అస్సాం రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్‌గానూ కొనసాగుతున్నారు.

మహ్మద్ సిరాజ్‌కు జరిమానా

ట్రావిశ్ హెడ్‌కు ఐసీసీ హెచ్చరిక



అడిలైడ్ : బోర్డర్ గవాస్కర్ రెండో టెస్టులో వాతావరణాన్ని వేడెక్కించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్, ఆసీస్ బ్యాటర్ ట్రావిశ్ హెడ్‌లపై ఐసీసీ క్రమశిక్షణ నియమావళీ కొరఢా ఝుళిపించింది. పింక్ బాల్ టెస్టులో శతకబాదిన ట్రావిశ్ హెడ్‌ను అవుట్ చేసిన అనంతరం మహ్మద్ సిరాజ్ దూకుడుగా ప్రవర్తించాడు. ఇదే సమయంలో ట్రావిశ్ హెడ్ సైతం నోటికి పని చెప్పాడు. అంతకుముందు సైతం ఈ ఇద్దరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. దీంతో మ్యాచ్ రిఫరీ రంజిత్ సిరాజ్ మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించగా.. ట్రావిశ్ హెడ్‌కు అధికారిక హెచ్చరిక జారీ చేశాడు. దీనికి తోడు ఇద్దరు ఆటగాళ్లకు ఒక్కో డీ మెరిట్ పాయింట్ అందించాడు. బ్యాటర్‌ను అవుట్ చేసిన అనంతరం దురుసుగా ప్రవర్తించినందుకు సిరాజ్‌కు.. మ్యాచ్‌లో మరో ఆటగాడితో అభ్యంతరకరంగా ప్రవర్తించినందుకు హెడ్‌పై ఆన్ ఫీల్డ్ అంపైర్లు క్రిస్, రిచర్డ్ సహా థర్డ్ అంపైర్ కెటిల్‌బోరో, ఫోర్త్ అంపైర్ ఫిలిప్ గిలెస్పీలు ఫిర్యాదు చేశారు. మ్యాచ్ రిఫరీ ముందు సిరాజ్, హెడ్ తమ పొరపాటును అంగీకరించారు. దీంతో ఈ అంశంలో ఎటువంటి విచారణకు అవకాశం లేదు.

మాజీ సర్పంచుల అరెస్టు

- ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయించేందుకు అసెంబ్లీలో మాట్లాడాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చేందుకు సర్పంచుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీకి బయలుదేరిన మాజీ సర్పంచులను సిటీ కమిషనరేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు సందర్భంగా జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయాలనే ఉద్దేశంతో శాంతియుతంగా వెళ్తుంటే తమను ఎక్కడిక్కడ అరెస్టు చేయడం బాధాకర మన్నారు. నిర్బంధాలతో, అరెస్టులతో సర్పంచుల ఉద్యమాలు ఆపలేరని స్పష్టం చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లుల పై అసెంబ్లీ సమావేశంలో చర్చించి తమకు అండగా నిలవాలని ఎమ్మెల్యేలను కోరారు. ప్రతిరోజు ఆందోళన కార్యక్రమా లుంటాయని ప్రకటించారు. నిరసన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మధు, మల్లయ్య, సుభాష్ గౌడ్, జయలక్ష్మి, శారద, కుమార స్వామి తదితరుల పాల్గొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిని తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేసి ఐఎస్ సదన్ పీఎస్‌కు తరలించారు. మండ లాల్లో ఎక్కడికక్కడ మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మాజీ సర్పంచులకు ఇచ్చే గౌరవం ఇదేనా?

పెండింగ్ బిల్లులు చెల్లించాని కోరుతూ, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వస్తున్న మాజీ సర్పంచుల సంఘం నాయకులను, మాజీ సర్పంచులను ఎక్కడిక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదిగా మాజీ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఉత్తమ గ్రామాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచా యతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర కీలకమని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రాష్ట్ర సర్కారుకు మాజీ సర్పంచులకు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని నిలదీశారు. సీఎంగానీ, పంచాయతీ శాఖ మంత్రిగానీ మాజీ సర్పంచులను చర్చలకు పిలవాలనీ, వారి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

భారత్ నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తుశీల్

న్యూఢిల్లీ : భారత నౌకాదళంలోకి స్టీల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తుశీల్ ప్రవేశించింది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్ నౌకాశ్రయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు రష్యా అధికారులు ఈ యుద్ధనౌకను అప్పగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ 'ఆత్మ నిర్భర్ భారత్'కు రష్యా సంపూర్ణ మద్దతు ఇవ్వడం రెండు దేశాల మధ్య వున్న స్నేహబంధానికి మరొక ముఖ్యమైన ఉదాహరణ' అని అన్నారు. ఐఎన్ఎస్ తుశీల్‌తో సహా అనేక నౌకల్లో మేడ్ ఇన్ ఇండియా కంటెంట్ నిరంతరం పెరుగుతుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్, కౌంటర్ టెర్రరిజం వంటి రంగాల్లో పరస్పర నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భారత్-రష్యాలు నూతన సహకార యుగంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు.

షమి ఆల్‌రౌండ్ షో

క్వార్టర్‌ఫైనల్లో బెంగాల్



బెంగళూర్ : స్టార్ పేసర్ మహ్మద్ షమి ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. గాయం నుంచి కోలుకుని బెంగాల్ తరఫున దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీలో ఆడుతున్న మహ్మద్ షమి ఆదివారం జరిగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్లో చెలరేగాడు. బెంగాల్ తరఫున నం.10 బ్యాటర్‌గా క్రీజులోకి వచ్చిన షమి 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 17 బంతుల్లోనే 32 పరుగులు పిండుకున్నాడు. కరణ్ లాల్ (33), చటర్జీ (28), ప్రదీప్ (30) సైతం రాణించటంతో చండీగఢ్‌తో మ్యాచ్‌లో తొలుత బెంగాల్ 20 ఓవర్లలో 159/9 పరుగులు చేసింది. ఛేదనలో చండీగఢ్ మెరిసినా.. 3 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. సయాన్ ఘోష్ (4/30), మహ్మద్ షమి (1/25) రాణించటంతో చండీగడ్ 20 ఓవర్లలో 156/9 పరుగులే చేసింది. చండీగడ్ తరఫున మనన్ వోహ్రా (23), రజ్ బవ (32), పర్దీప్ (27), నిఖిల్ (22) రాణించారు.

దక్షిణాఫ్రికాదే సిరీస్

రెండో టెస్టులో శ్రీలంకపై గెలుపు



పోర్ట్‌ఎలిజబెత్ : శ్రీలంకపై దక్షిణాఫ్రికా ప్రతీకార విజయం సాధించింది. రెండు టెస్టుల్లోనూ లంకేయులను ఓడించి సొంతగడ్డపై సత్తా చాటింది. బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా మెరవటంతో రెండో టెస్టులో శ్రీలంకపై 109 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. 348 పరుగుల ఛేదనలో శ్రీలంక 238 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వ (50), కమిందు మెండిస్ (35), ఎంజెలో మాథ్యూస్ (32), దినేశ్ చండిమాల్ (29), కుశాల్ మెండిస్ (46) మెరిసినా.. శ్రీలంక గెలుపు గీతకు దూరంగానే ఉండిపోయింది. 69.1 ఓవర్లలో లంకేయుల కథ ముగిసింది. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ (5/76) ఐదు వికెట్ల మాయజాలం ప్రదర్శించాడు.

లగడపాటి శ్రీధర్ డబుల్ ధమాకా

జివికె ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్



హైదరాబాద్ : తెలుగు సినీ నిర్మాత, ఔత్సాహిక టెన్నిస్ క్రీడాకారుడు లగడపాటి శ్రీధర్ డబుల్ ధమాకా చూపించాడు. మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన జివికె ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ (ఐఏఎస్‌టీఏ)లో లగడపాటి శ్రీధర్ పురుషుల సింగిల్స్‌తో పాటు డబుల్స్‌లోనూ విజేతగా నిలిచాడు. ఆదివారం ఎల్బీ స్టేడియంలోని శాట్ టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్స్‌లో శ్రీధర్ రెండు విభాగాల్లోనూ టైటిల్స్ సొంతం చేసుకున్నాడు. మెన్స్ (55 ప్లస్) డబుల్స్ ఫైనల్లో ఆర్ఎన్ రమేశ్, పాల్ మనోహర్‌లతో మ్యాచ్ వర్షం కారణంగా సాగలేదు. దీంతో ఇరువురినీ సంయుక్త విజేతలుగా ప్రకటించారు. మెన్స్ సింగిల్స్‌లోనూ ఆర్ఎన్ రమేశ్‌తో మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. ఆర్ఎన్ రమేశ్‌తో కలిసి శ్రీధర్ టైటిల్‌ను పంచుకున్నారు. గత ఏడాది ఐఏఎస్‌టీఏలో చాంపియన్‌గా నిలిచిన శ్రీధర్.. వరుసగా రెండోసారి ఇక్కడ టైటిల్ నిలబెట్టుకున్నాడు.

రష్యాలో అసద్‌కు ఆశ్రయం

- స్పష్టం చేసిన క్రెమ్లిన్
- సిరియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలి : చైనా


(ఫైల్)

మాస్కో : సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అసద్‌కు రష్యా ఆశ్రయం కల్పించింది. అధ్యక్షుడు పుతిన్ స్వయంగా దీనికి ఆమోదం తెలిపారని క్రెమ్లిన్ (రష్యా అధ్యక్ష భవనం) ప్రకటించింది. రాజకీయ ఆశ్రయం కల్పించాలన్న అసద్ అభ్యర్థనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఆమోద ముద్ర వేశారని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ సోమవారం వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ నేతల మధ్య ఎలాంటి సమావేశం లేదని స్పష్టం చేశారు. అసద్ ఆచూకీ గురించి వివరాలు చెప్పేది కూడా ఏమీ లేదన్నారు. అసద్‌కు రాజకీయ ఆశ్రయం ఎలా లభించిందని ప్రశ్నించగా ఇటువంటి నిర్ణయాలు దేశాధినేత జోక్యం లేకుండా జరగవని, ఇది పుతిన్ సొంత నిర్ణయమని చెప్పారు. సిరియాలోని రష్యా మిలటరీ స్థావరాల భవితవ్యం గురించి ప్రశ్నించగా దాని గురించి ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవగలదని పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఈ స్థావ రాల గురించిన చర్చలు సిరియా కొత్త నేతలపై ఆధారపడి వుంటుందన్నారు. ప్రస్తుతం అక్కడ అస్థిరత నెలకొందన్నారు. సిరియాలో అకస్మాత్తుగా తలెత్తిన పరిణామాలు రష్యా సహా యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. ఎవరైతే అధికారంలో వున్నారో వారితో చర్చలు జరిపేందుకు ఇంకా సమయముందన్నారు. తమకు కూడా దేశంలోని దౌత్య కార్యాలయాలను అస్థిరపరిచే ఆలోచన లేదని సిరియా ప్రతిపక్ష బలగాలు స్పష్టం చేశాయి.

మంచు కుటుంబంలో విభేదాలు

తనయుడిపై నటుడు మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్: మంచు కుటుంబం లో విభేదాలు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. మోహన్‌బాబు, మనోజ్ వేర్వేరుగా పోలీసులను ఆశ్రయించడం గమనార్హం. తన కుమారుడు, నటుడు మనోజ్ , అతడి భార్య మౌనికపై చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్‌కు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ప్రాణానికి, ఆస్తులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో ఆయన పోలీసులను కోరారు. అసాంఘిక శక్తులుగా మారిన కొందరి నుంచి రక్షణ కల్పించాలని పేర్కొన్నారు.

నా ఇంటిని ఆక్రమించుకొని బెదిరిస్తున్నారు: మోహన్‌బాబు

"నేను జల్‌పల్లిలో 10 ఏళ్లుగా నివసిస్తున్నా. నాలుగు నెలల కిందట నా చిన్న కొడుకు ఇల్లు వదిలి వెళ్లాడు. మనోజ్ కొందరు సంఘ వ్యతిరేకులతో కలిసి నా ఇంటి వద్ద కలవరం సృష్టించాడు. మనోజ్ తన ఏడు నెలల కుమార్తెను ఇంటి పని మనిషి సంరక్షణలో విడిచిపెట్టాడు. మాదాపూర్‌లోని నా కార్యాలయంలోకి 30 మంది వ్యక్తులు చొరబడి సిబ్బందిని బెదిరించారు. మనోజ్, మౌనిక నా ఇంటిని అక్రమంగా ఆక్రమించుకొని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. నా భద్రత, విలువైన వస్తువులు, ఆస్తుల విషయంలో భయపడుతున్నాను.నాకు హాని కలిగించే ఉద్దేశంతో వారున్నారు. నా నివాసాన్ని శాశ్వతంగా ఖాళీ చేయాలని బెదిరించారు. సంఘ విద్రోహులుగా మారి నా ఇంట్లో ఉన్న వారికి ప్రాణహాని కలిగిస్తున్నారు. చట్టవిరుద్ధంగా నా ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు వారిద్దరూ ప్లాన్ చేశారు. నేను 70 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్‌ని. మనోజ్, మౌనిక, అతడి సహచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నా భద్రత కోసం అదనపు సిబ్బందిని కేటాయించండి. నా ఇంట్లో ఎలాంటి భయం లేకుండా గడిపేందుకు రక్షణ కల్పించండి" అని మోహన్‌బాబు ఫిర్యాదులో కోరారు. పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్‌లో మనోజ్ ఫిర్యాదు చేశారు.

తనపై దాడి జరిగిందంటూ నటుడు మంచు మనోజ్ పోలీసులను ఆశ్రయించారు.

'బీఆర్ఎస్'కు అధికారంపైనే ప్రేమ

- తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర ప్రజల ఆకాంక్ష
- ఎరుపంటే విప్లవ భావజాలం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభిప్రాయం చెప్పకుండా బయట ఉండటాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తప్పుబట్టారు. వారికి అధికారంపైనే ప్రేమ, తాపత్రయమే తప్ప తెలంగాణపై అభిమానం లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో చేసిన ప్రకటనపై భట్టి మాట్లాడారు. సభలో ఒకసారి ప్రకటన చేసిన తర్వాత దానిపై సహజంగా చర్చే ఉండదనీ, కానీ అందుకు భిన్నంగా కొత్త సాంప్రదాయానికి తెర లేపుతూ సభ్యులంతా తమ తమ అభిప్రాయాలు చెప్పాలని కోరారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభకు దూరంగా ఉండటం చూస్తే వారికి తెలంగాణపై, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రేమ లేదని సభ్యులంతా భావిస్తున్నారని తెలిపారు.

'13 డిసెంబర్ 2014లో ఇదే సభలో నాటి సభా నాయకుడు, సీఎం సభలో మాట్లాడుతూ సోనియా గాంధీకి హృదయపూర్వక కతజ్ఞతలు. వారి చొరవతోనే తెలంగాణ ఏర్పడింది. అందులో ఎవరు సందేహించాల్సిన అవసరం లేదు. మరోసారి వారికి నా ధన్యవాదాలు. అసెంబ్లీ రికార్డుల్లో అధికారికంగా తెలియజేస్తున్నాను' అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలంగాణ ఏర్పాటుకు కొన్ని దశాబ్దాలుగా పోరాటం జరుగుతుంటే డిసెంబర్ తొమ్మిదిన యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ తన జన్మదినం సందర్భంగా హోంమంత్రి చిదంబరంతో అధికారికంగా ప్రకటన చేయించారని గుర్తు చేశారు. సభ్యులు సభలో ఉండి తెలంగాణ ఏర్పాటుకు కారణభూతురాలైన సోనియాగాంధీని, ఆమె నిర్ణయాన్ని తెలంగాణ అమరుల కలలు నిజం చేసిన ఆమె ప్రకటనకు సభ మొత్తం ఏకగ్రీవంగా కతజ్ఞతలు చెప్పాల్సి ఉంది. రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో అద్భుతంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుంది. రాష్ట్రం మొత్తం పండుగలా జరుపు కుంటుంటే ఈ పండుగ మాకు అవసరం లేదని బీఆర్ఎస్ నేతలు బయటికి పోయి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రతిపక్షం అభిప్రాయాలు చెబితేనే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందనీ, పెద్దల సభ శాసనమండలిలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై నేను ప్రకటన చేస్తే సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారంటూ హర్షం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సభలో ఉండి అభిప్రాయాలు చెబితే బాగుండేదనీ, వారు మమ్మల్ని పొగడాలనీ, తెలంగాణ తల్లి విగ్రహం గొప్పగా ఉందని చెప్పాలని మేము కోరుకోవడం లేదని అన్నారు.

భిన్నాభిప్రాయాలు ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో సభను నడిపామనీ, తెలంగాణ బిల్లు చర్చకు వచ్చినప్పుడు నేను డిప్యూటీ స్పీకర్‌గా, శ్రీధర్‌బాబు శాసనసభపక్ష వ్యవహారాల మంత్రిగా అందరికీ అవకాశం ఇచ్చామని గుర్తు చేశారు. ఆనాడు అంతా సభలోనే ఉండి అభిప్రాయాలు చెప్పారనీ, ఎవరు సభను వదిలి వెళ్ళలేదు.. తీవ్ర భావోద్వేగాలు ఉన్న అందరూ సభలోనే ఉన్నారని వివరించారు. తెలంగాణ తల్లి ఉత్సవాలను డిసెంబర్ తొమ్మిదిన అధికారికంగా నిర్వహించాలనీ, ఈ కార్యక్రమం నిరంతరం అధికారికంగా ప్రతియేటా నిర్వహిస్తామనీ, ఇది మనందరి బాధ్యత అని చెప్పారు. ఆగస్టు 15, జనవరి 26న పండుగలు ఎలా జరుపుకుంటామో, అలాగే డిసెంబర్ తొమ్మిదిన కూడా అధికారిక నిర్వహణకు గెజిట్ విడుదల చేసి అధికారిక లాంఛనాలను పూర్తి చేస్తామన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం చూస్తుంటే ఒక అమ్మ, ఒక నాయనమ్మ కనిపిస్తున్నారు చేతులెత్తి దండం పెట్టాలని అనిపిస్తుంది. పంటల పచ్చదనానికి ఆకుపచ్చ చీర ప్రతిబింబం, రాజ్యహింస పెరిగినప్పుడు ప్రజలు తిరుగుబాటు చేస్తారు, దానికి పీఠంపైన పిడికిళ్ళు, ఎరుపు ప్రగతిశీల భావాలు ఉద్యమాలకు గుర్తు, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ సుభిక్షంగా ఉండాలని ఆపన్నహస్తంతో ఆశీర్వదిస్తారు, తెలంగాణలో పండే పంటలన్నీ తల్లి చేతిలో చూపిస్తున్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విగ్రహంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఈ విగ్రహం తెలంగాణ ప్రజల మనోభావాలకు అద్దం పడుతుందని అన్నారు. ప్రత్యేక దష్టి సారించి అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని విగ్రహ ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

అంతకుముందు మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, జూపల్లి కృష్ణారావు, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విగ్రహావిష్కరణ ఒక శుభకార్యమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలు వినోద్, రామ్మోహన్‌రెడ్డి, కందుల సామేల్, మదన్‌మోహన్, యేన్నం శ్రీనివాసరెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, రామారావు మాట్లాడారు.

16కు సభ వాయిదా:స్పీకర్ ప్రసాద్‌కుమార్

సభాధ్యక్షులు గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించారు. అనంతరం సభను ఈనెల 16వ తేదీకి వాయిదా వేశారు.



ఈ-కుబేర్‌లో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల బిల్లులు ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆ బిల్లులు 2023, మార్చి నుంచి పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మళ్లీ మార్చి వస్తే రెండేండ్లు పూర్తవుతాయని వివరించారు. జీపీఎస్, పార్ట్ ఫైనల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జీఎల్ఐ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దానివల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హెచ్ఎం పోస్టులకు పదోన్నతులు కల్పించాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్‌కు పీఆర్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) పోస్టులను అడ్‌హక్ పద్ధతిలో పదోన్నతులతో భర్తీ చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పుల్గం దామోదర్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏకీకృత సర్వీస్ రూల్స్, మిగిలిపోయిన పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని సూచిం చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను చెల్లిం చాలని తెలిపారు. సమగ్ర శిక్ష పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, విద్యాసంస్థల పటిష్టత కోసం ప్రభుత్వ నిర్ణయాలకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని వివరించారు. రెండు రోజుల్లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి తగు నిర్ణయాలు తీసుకుంటామని శ్రీధర్ హామీ ఇచ్చారని తెలిపారు.

ప్రొటోకాల్ రచ్చ

- గౌరవం లేనప్పుడు ఎమ్మెల్యే కార్డెందుకు
- దక్షిణ తెలంగాణకుప్రాధాన్యం.. మాకు అన్యాయం:రాకేశ్‌రెడ్డి
- మంత్రి శ్రీధర్‌బాబు సీటులో కూర్చున్న వెంకటరమణారెడ్డి
- వారించి పంపించిన మంత్రి తుమ్మల
- నియోజకవర్గాల్లో గౌరవం దక్కట్లేదంటూ బీజేపీ సభ్యుల ఆగ్రహం
- ప్రివిలైజ్‌కమిటీకి ఫిర్యాదు చేసినా చర్యల్లేవు
- పిలిచి మాట్లాడుతానని స్పీకర్ ప్రసాద్‌కుమార్ హామీ
- ఇరువురికి సర్దిచెప్పిన మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై శాసనసభలో సోమవారం సభ్యులు మాట్లాడుతున్న సమయంలో బీజేపీ సభ్యులు పైడి రాకేశ్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి ప్రోటోకాల్ అంశంపై లేవనెత్తారు. తమకు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా కనీస గౌరవం దక్కట్లేదనీ, ఓడిపోయినవారికి అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను, వెంకటరమణారెడ్డి కలిసి కలెక్టర్‌పై 60 అంశాలతో ప్రివిలైజ్ కమిటీకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గౌరవం లేనప్పుడు మీరిచ్చిన ఎమ్మెల్యే కార్డు ఎందుకు' అని పైడి రాకేశ్ రెడ్డి ఎమ్మెల్యే కార్డును తన టేబుల్‌పై విసిరేశారు. దక్షిణ తెలంగాణకు నిధులన్నీ మళ్లించుకుని పోతున్నారనీ, ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తమకు కొన్ని నిధులిచ్చి వారు బిందెల నిధులు పట్టుకుపోతున్నారని విమర్శించారు. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారిద్దరినీ వారించినా వినలేదు. 'తమకు సభలోనూ మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు' అని బీజేపీ సభ్యులు వాపోయారు. వెంటనే శ్రీధర్‌బాబు లేచి 'సమయం ఇవ్వట్లేదని మాట్లాడటం తగదు. అందరికీ మాట్లాడేందుకు స్పీకర్ అనుమతిస్తున్నారు. అధికార పక్షం నుంచి ఇప్పటిదాకా సీఎం, ఇద్దరు సభ్యులు మాట్లాడారు. అదే బీజేపీ సభ్యులు సభకు ఐదారుగురు వస్తే ఇప్పటికే ముగ్గురికి స్పీకర్ అవకాశం ఇచ్చారు. మిగతావారికీ మాట్లాడే అవకాశమిస్తారు. బీజేపీ సభ్యులు ఇలా సత్యదూరపు మాటలు మాట్లాడటం తగదు. వారు కొత్తగా సభకు వచ్చారు. సభా మర్యాదల్ని తెలుసుకుని నడుచుకోవాలి. తాము కూడా అటువైపు నుంచే వచ్చాం. అనేక ఆటుపోటులను ఎదుర్కొన్నాం. ప్రజలు ఆశీర్వదిస్తే ఇటువైపు కూర్చున్నామన్నారు. ప్రజా తీర్పును కాదని ఇటువైపు కూర్చుంటే మీ ఇష్టం' అని అన్నారు.

అసలేం జరిగిందంటే..

శాసనసభ ప్రారంభంకాగానే కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీటులో కూర్చున్నారు. విషయాన్ని గుర్తించిన మరోమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇది ప్రోటోకాల్ ఉల్లంఘన కిందకు వస్తుందని వారించారు. సమస్య ఉంటే స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కాసేపటి తర్వాత తెలంగాణ తల్లి అంశంపై మాట్లాడేందుకు స్పీకర్ మైకు ఇవ్వగా..వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు గౌరవం లేకుండా పోయిందనీ, నిరసన తెలిపేందుకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి స్థానంలో కూర్చున్నానని తెలిపారు. తన గౌరవం గురించి ప్రస్తావించడం లేదనీ, ఇవాళ తాను ఎమ్మెల్యేగా ఉండి అగౌరవానికి గురవుతున్నానని చెప్పారు. తన స్థానంలో రేపు మరోవ్యక్తి ఉండొచ్చని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎమ్మెల్యే స్థానానికి గౌరవం ఇవ్వాలనే దానిపైనే తాను మాట్లాడుతున్నానని చెప్పారు. తాను రాజకీయాలకు కొత్తకాదనీ, గతంలో ఓడిపోయినా 25 ఏండ్లకు పైగా రాజకీయ అనుభవం ఉందని అన్నారు. ప్రోటోకాల్ అంశంపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. మంత్రులు, ఇతర సభ్యులు ప్రసంగిస్తున్న సమయంలో అడ్డుకునేందుకు యత్నించారు. అలా మాట్లాడకూడదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ వారిని వారించారు. మొదటిసారి సభకు వచ్చిన సభ్యులు నేర్చుకోవాలనీ, పద్ధతిగా నడుచుకోవాలని సూచించారు. ఈ రోజు ఊరుకున్నా రేపు మాత్రం దీనిపై సభలో చర్చ చేపట్టాల్సిందేనని వెంకటరమణారెడ్డి తేల్చిచెప్పారు.

ఢిల్లీలో కుస్తీ.. తెలంగాణలో దోస్తీ..

అదానీతో రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందం

- ఈ ఒప్పందాలపై రాహుల్‌గాంధీ వైఖరి స్పష్టం చేయాలి : ఎమ్మెల్యే కేటీఆర్
- అదానీ- రేవంత్‌రెడ్డి టీ షర్ట్స్ ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిరసన, అరెస్ట్, తెలంగాణ భవన్‌కు తరలింపు
- గన్ పార్కులో అమరవీరులకు నివాళ్లర్పించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సిటీబ్యూరో/హిమాయత్‌నగర్



సీఎం రేవంత్‌రెడ్డి, అదానీ చీకటి ఒప్పందం చేసుకున్నారని, ఈ ఒప్పందంపై రాహుల్‌గాంధీ తన వైఖరి స్పష్టం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామనే భయంతోనే తమను అసెంబ్లీలోకి అనుమతించలేదన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోలు ముద్రించిన టీషర్టులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలోకి వెళ్తుండగా వారిని పోలీసులు అనుమతించలేదు. దాంతో బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ గేటు వద్ద నిరసన కొనసాగించారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళ్లర్పించారు. అదానీ, రేవంత్ బొమ్మ ఉన్న టీషర్టులతోనే లోపలికి వెళ్తామని తేల్చి చెప్పారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకొని, అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలు కేటీఆర్, టి.హరీశ్‌రావు, నేతలను అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీకి అనుచితమైన లబ్ది చేకూర్చేలా అనేక కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ఇదే అదానీని ఢిల్లీలో కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందన్నారు. కాంగ్రెస్ ఢిల్లీలో అదానీతో కొట్లాడుతున్నట్టు నాటకాలు ఆడుతూ.. తెలంగాణలో మాత్రం ప్రాజెక్టులను, తెలంగాణ వనరులను అదానీకి దోచిపెట్టే కుట్ర చేస్తోందని విమర్శించారు. బలవంతంగా భూములు గుంజుకుంటే బాధితుల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల మొదటిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రోడ్డు మీద నిలబెట్టారని, ఇది దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకతోపాటు 100 మంది ఎంపీలు అదానీ, ప్రధాని మోడీ బొమ్మ వేసుకుని పార్లమెంటు లోపలికి వెళ్లొచ్చుగానీ, తెలంగాణ అసెంబ్లీ లోపలికి మేము వెళ్లొద్దని అడ్డుకుంటున్నారని విమర్శించారు. పార్లమెంటులో ఒక నీతి, శాసనసభలో మరో నీతి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్లమెంటు ప్రొసీజర్స్ దేశమంతా ఒకేవిధంగా ఉండాలన్నారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీలా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి వైఖరిని ఎండగట్టేందుకే నిరసన తెలుపుతామన్నారు. తమకు సమాధానం చెప్పే దమ్ములేని దద్దమ్మలు పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ దీక్ష చేయకబోయి ఉంటే, డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన రాకపోయి ఉంటే తెలంగాణ శాసనసభ, శాసనమండలి ఉండేదా? అని ప్రశ్నించారు. అదానీతో రేవంత్‌రెడ్డికి ఉన్న అక్రమ సంబంధాన్ని బయట పెడతామన్నారు. శాసనసభ హక్కులను కాలరాస్తూ అసెంబ్లీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకున్న తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఆదేశాలతో పని లేకుండా ప్రభుత్వంలోని వ్యక్తులు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

అనంతరం ప్రభుత్వ నిరంకుశత్వం, తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా తెలంగాణ భవన్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అదానీతో వ్యాపార లాభాలతో పాటు అనేక రకాల కార్యక్రమాలు చేసినా కాంగ్రెస్ అధిష్టానం మౌనం వహించిందని, అందుకు కారణం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పంపిస్తున్న డబ్బు సంచులే అని ఆరోపించారు. ఇప్పటికైనా హిపోక్రసీని రేవంత్‌రెడ్డి అదానీతో చేస్తున్న వ్యాపారాలపై ఆ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ప్రజల నోట్లో మట్టిగొట్టేందుకు రామన్నపేటలో వేల ఎకరాలను అదానీకి ధారాదత్తం చేసేందుకు స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ విధానాలు, అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గ, అరాచక పాలన సాగుతోందని, ప్రజలు, ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు యత్నిస్తున్నారని అన్నారు. సభలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేయాలని ఎవరైనా ఉద్యమాలు చేశారా అని ప్రశ్నించారు. కొత్తగా రూపొందించిన విగ్రహంలో బతుకమ్మను తొలగించి, చెయ్యి గుర్తు పెట్టడమంటే తెలంగాణ మహిళలను కించపరచడమేనని, రాష్ట్ర ప్రజలకు ఇది అవమాన కరమని అన్నారు. కేసీఆర్‌పై కుట్రతోనే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖల్ని మార్చారని అన్నారు.

సోనియాగాంధీకి కృతజ్ఞతలు

- గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణకు డిసెంబర్ 9 ప్రత్యేకమైన రోజు అని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన ప్రయత్నంలో ఈ రోజు చారిత్రాత్మకమైందన్నారు. నాడు యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ జన్మదినాన తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని మతాల పెద్దలు రెండు చేతులతో ఆశీర్వదిస్తారనీ, విగ్రహం హస్తం గుర్తు ఆశీర్వదిస్తున్నట్టు భావించాలని సూచించారు.



ఆశాల ముందస్తు అరెస్టు

- నేడు చలో హైదరాబాద్
- కనీస వేతనంపై మెడికల్ ఆఫీసర్లకు వినతులు

నవతెలంగాణ- విలేకరులు

కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ఆందోళనకు సిద్ధమయ్యారు. సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం పలు జిల్లాల్లో ఆశావర్కర్లు, సీపీఐ(ఎం), సీఐటీయూ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. దాంతోపాటు ఆశావర్కర్లు నల్లగొండ పట్టణంలోని పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశావర్కర్లు అనురాధ, మాధవి, శైలజ, పద్మావతి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఆశా కార్యకర్తలను ఖమ్మం జిల్లాలో సోమవారం రాత్రి ముందస్తుగా అరెస్టు చేశారు. ఎర్రుపాలెం, ముదిగొండలో అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లును ముందస్తు అరెస్టు చేశారు.సీఐటీయూ మండల కన్వీనర్ బట్టి బాల్‌రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లు డాక్టర్లకు వినతిపత్రం అందజేశారు. రాచులూరు, లేమూరు, కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సబ్ సెంటర్లలో డాక్టర్లకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.

రూపశిల్పి రమణా రెడ్డికి అభినందనలు

- టి.జీవన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి రమణారెడ్డికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సోమవారం శాసనమండలిలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటన చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అభయహస్తం అన్ని విగ్రహాల్లోనూ కనిపిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం ఒక్క పార్టీకి పరిమితమైన ఉద్యమం కాదన్నారు. గతంలో విగ్రహం రాచరిక విధానాలకు అద్దం పట్టేదిగా ఉండేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విగ్రహానికి సంబంధించి రాజకీయాలకు తావు లేదని తెలిపారు. పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటును స్వాగతిస్తూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ ఏ.వీ.ఎన్.రెడ్డి మాట్లాడుతూ మునపటి విగ్రహాల కంటే ప్రస్తుతం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం బాగుందని కొనియాడారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ బిడ్డగా గర్విస్తు న్నట్టు తెలిపారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలనీ, అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపాన్ని అధికారికంగా ప్రారంభిం చాలని కోరారు. సహకరించిన వారందరికీ భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

పెన్ డౌన్.. చాక్ డౌన్..

క్రమబద్ధీకరణ కోసం నేటి నుంచి 'సమగ్ర శిక్షా' ఉద్యోగుల సమ్మె

- 15 ఏండ్లుగా తక్కువ వేతనంతో వెట్టిచాకిరీ
- సీఎం రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలి : దొనికెల శ్రీధర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన తమను క్రమబద్ధీకరణ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యోగులు మంగళవారం నుంచి 'పెన్ డౌన్.. చాక్ డౌన్' పేరుతో నిరవధిక సమ్మెకు దిగనున్నారు. 20 రోజుల క్రితమే తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం (టీఎస్ఎస్‌యూఎస్) విద్యా శాఖ డైరెక్టర్, ఎస్ఎస్ఏ డైరెక్టర్లకు సమ్మె నోటీసును అందచేసింది. ఈనెల 6, 7, 9 తేదీల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు రిలేదీక్షలు నిర్వహించారు. 2023లో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం 25 రోజులపాటు సమ్మెకు దిగారు. వరంగల్‌కు 2023 సెప్టెంబర్ 13వ తేదీన అప్పటి టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి.. దీక్షా శిబిరాన్ని సందర్శించి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దాన్ని అమలుచేయకపోవడంతో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్టు వారు చెబుతున్నారు. ఢిల్లీ, మణిపూర్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష కింద కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన ఉద్యోగులు, సిబ్బందిని క్రమబద్ధీకరణ చేశారని, అదే విధంగా తెలంగాణలోనూ క్రమబద్ధీకరణ చేపట్టాలని టీఎస్ఎస్‌యూఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. సమగ్ర శిక్ష కింద ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన దీని కింద దేశవ్యాప్తంగా 11.6 లక్షల పాఠశాలలు, 57 లక్షల మంది ప్రభుత్వ, ఎయిడెడ్ టీచర్లు దీని పరిధిలో ఉన్నారు. వీరికి రూ.10 వేల నుంచి రూ.30 వేల మధ్య వేతనాన్ని మాత్రమే అందిస్తున్నారు. గతేడాది టీపీసీసీ అధ్యక్షుని హెూదాలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఉద్యోగులు పలుమార్లు కలిసి ఈ విషయాన్ని గుర్తు చేసి తమను క్రమబద్ధీకరించాలని కోరినా పట్టించుకోవడం లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యారంగంపై తీవ్ర ప్రభావం

పాఠశాలల్లో, కస్తూర్బా గాంధీ కళాశాలల్లోనూ పెద్ద సంఖ్యలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. కస్తూర్బా గాంధీ కళాశాలల్లో సుమారు 30వేల మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరు సమ్మెకు దిగితే పాఠశాలతోపాటు కస్తూర్బా గాంధీ కళాశాలల్లో విద్యాబోధనతోపాటు ఇతర పనులపై తీవ్ర ప్రభావం పడనుంది. అభియాన్ కింద జిల్లాస్థాయిలో ఏపీఓలు, సిస్టమ్ అనలిస్టులు, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్లు, డీఎల్ఎంటీ, మెసెంజర్లు పనిచేస్తున్నారు.

మండలస్థాయిలో మండల ఇన్ఫర్మేషన్ కో ఆర్డినేటర్లు (ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు), డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్‌పీలు, మెసెంజర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్పీ), పాఠశాలస్థాయిలో పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు (ఆర్ట్, పీఈటీ, వర్క్ ఎడ్యుకేషన్), కేజీబీవీ/యూఆర్ఎస్‌ల్లో స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్‌టీలు, సీఆర్‌టీలు, సీఈటీలు, ఏఎన్ఎమ్‌లు, అకౌంటెంట్లు, క్రాఫ్ట్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, కుక్‌లు, వాచ్ ఉమెన్, స్వీపర్లు, స్కావెంజర్లు తదితర హోదాల్లో పనిచేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు కనీసవేతనం ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, ఎస్-ఎస్ఏ ఉద్యోగులకు, పదవీ విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వ విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని అడుగుతున్నారు.

సీఎం మాట నిలుపుకోవాలి

సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లో మా దీక్షకు వచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. మీరు అధికారంలోకి వచ్చి 365 రోజులు ముగిసింది. ఇప్పటికైనా మాట నిలుపుకొని న్యాయమైన మా డిమాండ్లను పరిష్కరించాలి.



దొనికెల శ్రీధర్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు, టీఎస్ఎస్‌యూఎస్

బిజినెస్

టాటా కార్ల ధరలు 3 శాతం ప్రియం



న్యూఢిల్లీ : కొత్త ఏడాదిలో కార్లు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులపై అదనం భారం పడనుంది. ఇప్పటికే దిగ్గజ సంస్థలు మారుతి సుజుకి, హ్యుందాయ్ మోటార్, ఆడి, మహీంద్రా, ఎంజి మోటార్ కంపెనీలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. తాజాగా టాటా మోటార్స్, కియా ఇండియా మోటార్స్ ఆదే బాటులో నిర్ణయం తీసుకున్నాయి. జనవరి ఒక్కటో తేది నుంచి తమ తమ అన్ని రకాల కార్లపై 3 శాతం వరకు ధరలు పెంచనున్నట్లు దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ సోమవారం వెల్లడించింది. విద్యుత్ కార్లపైనా పెంపు ఉంటుందని తెలిపింది. ఉత్పత్తి వ్యయం పెరిగిన కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొంది. అదే విధంగా కియా కూడా కొత్త ఏడాది నుంచి తన కార్ల ధరలను 2 శాతం మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. ముడిసరకు ధరలు పెరగడం, సరఫరా వ్యయాలు అధికమవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

వంద విమానాలకు ఎయిరిండియా ఆర్డర్

న్యూఢిల్లీ : టాటా గ్రూపులో భాగమైన ఎయిరిండియా కొత్తగా 100 విమానాలను కొనుగోలు చేయనుంది. ఇందుకోసం ఫ్రెంచ్‌కు చెందిన ఎయిర్‌బస్‌కు ఆర్డర్ ఇచ్చింది. ఇందులో పది ఎ350, 90 నారోబాడీ ఎ320తో పాటు ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్ ఎ321 నియో విమనాలున్నాయి. గతేడాది దేశీయ విమానయాన కంపెనీ ఎయిర్‌బస్‌కు 250 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. దీంతో మొత్తం విమానాల ఆర్డర్ సంఖ్య 350కి పెరిగింది. ప్రస్తుత నిర్వహణ అవసరాల కోసం ఎయిర్‌బస్ ఫ్లైట్ అవర్ సర్వీసెస్ కాంపోనెంట్‌ను ఎంచుకున్నట్లు టాటా సన్స్, ఎయిర్ ఇండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. భారతదేశ ప్రయాణికుల సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాల కంటే వేగంగా పెరుగుతోందన్నారు. కొత్తగా ఆర్డర్ ఇచ్చిన వంద ఎయిర్‌బస్ విమానాలు.. ఎయిర్‌లైన్స్‌ను వృద్ధి పథంలో తీసుకెళ్లడంతో పాటు భారతదేశాన్ని అనుసంధానించే ఎయిర్ ఇండియాను ప్రపంచ స్థాయి విమానయాన సంస్థగా మార్చే తమ మిషన్‌కు దోహదం చేయనుందన్నారు.

మార్కెట్లలో ఒడిదుడుకులు

- సెన్సెక్స్ 200 పాయింట్ల పతనం

ముంబయి : బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి స్టాక్స్‌ల్లో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను నష్టాలకు గురి చేశాయి. రోజంతా ఒడుదొడుకులను ఎదుర్కొన్న.. బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 201 పాయింట్లు లేదా 0.25 శాతం కోల్పోయి 81,508.46కు పడిపోయింది. ఇంట్రాడేలో 81,783-81,412 మధ్య కదలాడింది. నిఫ్టీ 58.80 పాయింట్ల నష్టంతో 24,619.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ స్వల్పంగా తగ్గి 84.74 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30లో హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఎల్అండ్‌టి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు అధికంగా లాభపడ్డాయి. నిఫ్టీలో ఫైనాన్సియల్ సర్వీసెస్, ఐటి, లోహ, రియాల్టీ సూచీలు రాణించాయి.

ఎబిక్స్‌క్యాష్‌కు రూ.33.5 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : కర్నాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (కెఎస్ఆర్‌టిసి) నుంచి రూ.33.5 కోట్ల ఆర్డర్‌ను దక్కించుకున్నట్లు ఎబిఎక్స్‌క్యాష్ తెలిపింది. ఎరాయ లైఫ్‌స్పేసెస్‌కు చెందిన ఎబిక్స్‌క్యాష్ స్మార్ట్, టికెటింగ్, డేటా సెంటర్ సొల్యూషన్స్ అందించడానికి కెఎస్ఆర్‌టిసితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. తొలుత 84 డిపోల్లోని 8,00 బస్సుల్లో డిజిటల్ చెల్లింపులకు వీలుగా పరికరాలను అందించనున్నట్లు వెల్లడించింది. వచ్చే ఐదేళ్లలో 15వేల పరికరాలను సరఫరా చేయనున్నట్లు పేర్కొంది.

వికాస లైఫ్‌కేర్ కొత్త తయారీ ప్లాంట్ ఏర్పాటు

జైపూర్ : వికాల్ లైఫ్‌కేర్ లిమిటెడ్ కొత్తగా రాజస్థాన్‌లో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. రాజస్థాన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ స్కీమ్ (ఆర్ఐపిఎస్)లో భాగంగా షాహజాన్‌పూర్‌లో 20వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ థర్మోప్లాస్టిక్ రబ్బర్, ఇవిఎ, ఎటిహెచ్, థర్మోప్లాసిక్ ఎలాస్టోమర్ తదితర హైగ్రేడ్ కమోడిటీ పరికరాలను తయారు చేయనున్నట్లు తెలిపింది.

హెచ్‌డిఎఫ్‌సి రుణాలు ప్రియం

ముంబయి : ప్రయివేటు రంగంలోని విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను (ఎంసిఎల్ఆర్)ను గరిష్టంగా 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. దీంతో ఆ బ్యాంక్ వడ్డీ రేట్లు 9.20 శాతం నుంచి గరిష్టంగా 9.50 శాతం వరకు ఉన్నాయి. కొత్త వడ్డీ రేట్లు 7 నుంచి అమల్లోకి వస్తాయని ఆ బ్యాంక్ తెలిపింది. ఓవర్‌నైట్ టెన్యూర్ ఎంసిఎల్ఆర్‌ను 5 బేసిస్ పాయింట్లు పెంచడంతో 9.15 శాతం నుంచి 9.20 శాతానికి చేర్చింది. కాగా.. ఈ ఒక్క టెన్యూర్‌పైనే బ్యాంక్ లోన్ వడ్డీ రేట్లు పెంచేసింది. ఇతర కాలపరిమితి ఎంసిఎల్ఆర్ మాత్రం యథాతథంగా ఉంచింది. ఒక నెల ఎంసిఎల్ఆర్ 9.20 శాతంగా ఉంది. 3 నెలల టెన్యూర్ ఎంసిఎల్ఆర్ 9.30 శాతంగా ఉంది. మూడేళ్ల కాలపరిమితి ఎంసిఎల్ఆర్‌ను 9.50 శాతంగా ఉంది.

ఆగ్నేయ బంగాళాఖాతంలో స్థిరంగా అల్పపీడనం

- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి : ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కేంద్రీకృతమైందని,ఈ ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో కోస్తా, రాయల సీమలో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఈ మేరకు ఆ సంస్థ సోమవారం ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 10న అల్లూరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి వైఎస్ఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.11న ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని పేర్కొంది.12న తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు, నెల్లూరు, వైఎస్ఆర్, శ్రీసత్య సాయి జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశ ముందని తెలిపింది. కాకినాడ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని పేర్కొంది.

ఏపీ డిప్యూటీ సిఎం పేషీకి బెదిరింపు కాల్స్

- రంగంలోకి పోలీస్‌శాఖ

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేషీకి సోమవారం బెదిరింపు కాల్స్ రావడంతో అగంతుకుడిని పట్టుకునేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్ చేయడం, ఆ క్రమంలో అభ్యంతరకరమైన భాషతో హెచ్చరిస్తూ అగంతకుడు మెసేజ్‌లు పెట్టినట్లు కార్యాలయ సిబ్బంది డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. పేషీ అధికారులు బెదిరింపు కాల్స్ విషయాన్ని డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలివెళ్తున్న విషయంపై డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సీరియస్‌గా దృష్టిసారించడం, ప్రభుత్వం సిబిసిఐడికి ఈ కేసు విషయం ఇవ్వడంలో పవన్ కీలకపాత్ర పోషించారు. బియ్యం మాఫియా ఏమైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడి ఉండొచ్చా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తమ పేషీకి అగంతుకుడి నుంచి బెదిరింపు కాల్స్ వచ్చిన మాట నిజమేనని జనసేన పార్టీ కార్యాలయం ధ్రువీకరించింది. ఇదే తరహాలో హోంమంత్రి వంగలపూడి అనితకు రెండు ఫోన్ కాల్స్ వచ్చినట్లు తెలిసింది.

అమిత్ షా మమ్మల్ని కలవలేదు

బెంగాల్ పోలీసులపై నమ్మకం లేదు

- ఆశలన్నీ సీబీఐ దర్యాప్తు పైనే
- విచారణ పురోగతిపై అసంతృప్తిగానే ఉంది
- నిరసనలు కొనసాగిస్తూనే ఉంటాం
- 'ది వైర్'తో బెంగాల్ హత్యాచార బాధితురాలి తల్లిదండ్రులు



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్జీ వైద్య కళాశాల ఆస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురై నాలుగు నెలలు గడిచాయి. ఈ అమానుష ఘటనపై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసింది. నిరసన ప్రదర్శనలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. జూనియర్ వైద్యులు నిరాహార దీక్షలు జరిపారు. కోల్‌కతా శివారులోని సోద్‌పూర్‌లో ఉన్న వైద్యురాలి ఇంటి వద్ద మూడు నెలల పాటు పోలీసు నిఘా కొనసాగింది. బారికేడ్లు ఏర్పాటు చేసి అక్కడికి వచ్చే పోయే వారిని పోలీసులు వివిధ రకాలుగా ప్రశ్నించారు.

మరి ఇప్పుడో...కేవలం ముగ్గురు పోలీస్ అధికారులు మాత్రమే ఆ ఇంటి వద్ద విధుల్లో ఉన్నారు. రాకపోకలు సాగించే వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు. ప్రశ్నించడమూ లేదు. ఆంక్షలు కూడా ఏమీ లేవు. ఒకప్పుడు నిరసన ప్రదర్శనలతో కిక్కిరిసిపోయిన వీధులు నేడు ఖాళీగా కన్పిస్తున్నాయి. వైద్యురాలి తండ్రి దుస్తులు కుట్టే టైలర్. పుట్టెడు దు:ఖాన్ని దిగమింగుకొని కుటుంబాన్ని పోషించడానికి ఆయన తిరిగి తన పనిలో నిమగ్నమైపోయారు. ఆయన భార్య మాత్రం ప్రతి రోజూ తన కుమార్తెను తలచుకుంటూ, ఆమె ఉపయోగించే వస్తువులను చూసుకుంటూ రోదిస్తూనే ఉంది. గత వారం వారిద్దరూ ఓ సామాజిక మాధ్యమ పేజీని తెరిచారు. వీరిద్దరినీ 'ది వైర్' పోర్టల్ ప్రతినిధులు పలకరించగా కేసు దర్యాప్తు, నిరసనలు, ప్రజా ప్రతినిధుల తీరుపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. అవి వారి మాటల్లోనే...

ప్రశ్నిస్తే వేధించారు

ఇప్పటికే నాలుగు నెలలు గడిచాయి. ప్రజలు ఎంత కాలం నిరసన కొనసాగిస్తారు? విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంతో నిరసనకారులు నిరుత్సాహానికి గురయ్యా రు. అది సహజం. ఇప్పుడు మాకు వ్యక్తిగత భద్రత అవస రమే లేదు. మా వద్ద ఉన్నదంతా ఆగస్ట్ 9వ తేదీనే పోయింది.

ఇప్పుడు కేవలం న్యాయం కోసం ఎదురు చూస్తున్నాము. హత్యాచారం ఘటనలో మరో నలుగురి ప్రమేయం ఉన్నదని మేము మొదటి నుండీ చెబుతూనే ఉన్నాం. కానీ వారిని అరెస్ట్ చేసి ప్రశ్నించలేదు. తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అధికారిని సస్పెండ్ చేశారు. కానీ ప్రధాన నిందితుడైన సందీప్ ఘోష్ దర్జాగా ఉన్నాడు. ఇవన్నీ చూడడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది.

న్యాయం కావాలని అడిగిన వారిని లక్ష్యంగా చేసుకొని వేధించారు. ఉద్యోగాల నుండి తీసేశారు. దాడులు చేశారు. మాజీ ఐజీ పంకజ్ దత్తాను మానసికంగా వేధించి చంపేశారు. ఆయన మొదటి నుండీ మా పక్షానే నిలిచారు. ఆయన మరణం మా కళ్లు తెరిపించింది. ఆయన భార్యకు నైతికంగా మద్దతు ఇస్తాం. వీధుల్లోకి వచ్చి పోరాడతాం.

సీబీఐని నమ్మక ఏం చేస్తాం?

ఇప్పటి వరకూ జరిగిన విచారణపై మేము పూర్తి సంతృప్తితో లేము. పోలీసులు ఒకరి పైనే కేసు పెట్టారు. సిబిఐ ఇద్దరిని అరెస్ట్ చేసింది కానీ ఇప్పటి వరకూ ఛార్జిషీటు దాఖలు చేయలేదు. దేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థ ఇంత సమయం తీసుకోవడం బాధిస్తోంది. కానీ మాకు ఇప్పటికీ నమ్మకం ఉంది. ఆధారాలను ధ్వంసం చేసేందుకు కోల్‌కతా పోలీసులు ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నించారు. సీబీఐ విచారణ కొనసాగుతున్నందున ఏం జరుగుతుందో చూద్దాం. ఒక తరగతి గదిలో దారుణ హత్య జరిగింది. సీబీఐని నమ్మడం మినహా మాకు మరో దారి లేదు. అనుమానాలు, ప్రశ్నలు ఉన్న మాట నిజమే. ఈ దేశమే కాదు...ప్రపంచం కూడా ఈ కేసు వైపు చూస్తోంది.

విచారణలో వేగం ఏది?

మేము అమిత్ షాను కలవాలని అనుకున్నాము. ఎందుకంటే ఆయన కేంద్ర హోం మంత్రి. ఆయన జోక్యం చేసుకుంటే తటస్థ విచారణ వేగవంతం అవుతుంది. ఆయన కోల్‌కతా వచ్చినప్పుడు మేము రోజంతా ఎదురు చూశాం. కానీ ఆయనతో కొద్ది నిమిషాలు మాట్లాడే అవకాశం కూడా కలగలేదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ మా పట్ల కనీసం మానవత్వం కూడా చూపలేదు. మేము కేవలం న్యాయం కోసం వారిని కలిశాను. ప్రారంభంలో బీజేపీ మా పక్షాన నిలిచింది. కానీ ఆ తర్వాత వారి వైఖరి ఎందుకు మారిందో తెలియదు. సీబీఐ అధికారులు నాలుగైదు సార్లు మా ఇంటికి వచ్చి ప్రశ్నించారు. వారు అడిగిన వాటికి సమాధానాలు ఇచ్చాము. అయితే విచారణ పురోగతి ఎలా ఉందో మాకు తెలీదు. సీల్డ్ కవరులో సమర్పించిన ఏడు నివేదికలను అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సమీక్షించారు. ఆ ఆర్వాత సీబీఐకి కోర్టు ఎలాంటి తాజా ఆదేశాలు ఇవ్వలేదు. మేము నిరుత్సాహపడిన మాట నిజమే.

రాష్ట్ర పోలీసులపై విశ్వాసం లేదు

ప్రారంభంలో పోలీసులు మమ్మల్ని బెదిరించి కొంత సొమ్ము ఇవ్వజూపారు. కేసును సీబీఐ చేపట్టిన తర్వాత పోలీసులు మమ్మల్ని కలవలేదు. కొందరు సిబ్బందిని మా ఇంటి సమీపంలో ఉంచారు. ఎందుకో వారికే తెలియాలి. రాష్ట్ర పోలీసులపై మాకు నమ్మకం లేదు. వారి అవసరం మాకు లేదు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని సంప్రదించనే లేదు. మా కుమార్తె చనిపోయినప్పుడు తృణమూల్ కాంగ్రెస్ కౌన్సిలర్ ఒకరు హడావిడిగా ఆమె మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించారు. అక్కడ సర్టిఫికెట్‌పై కూడా ఆయనే సంతకం చేశారు. మమ్మల్ని సంప్రదించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు కానీ నీచుడితో మాకేం పని?. ప్రతిపక్ష నేతలు మాత్రం మమ్మల్ని కలుస్తూనే ఉన్నారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నా సీపీఐ (ఎం) మాజీ ఎంపీ తరిత్ బరన్ తప్‌దార్ ఇటీవలే వచ్చారు. ఆర్జీ కార్ ఆస్పత్రి వైద్యులు మాకు దూరంగానే ఉంటున్నారు. ఇతర కాలేజీల విద్యార్థులు మాత్రం మాకు మద్దతు ఇస్తూ మా పోరాటాన్ని సజీవంగా ఉంచుతున్నారు.

న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఉంటాం

మా కుమార్తెను తమ కూతురిగా భావించి తల్లడిల్లిపోయిన ప్రజానీకానికి మా కృతజ్ఞతలు. విచారణ దీర్ఘకాలం కొనసాగుతుందని మాకు తెలుసు. కొత్తగా చేరిన అనుమానితులను అరెస్ట్ చేయకపోవడాన్ని చూస్తుంటే అనుమానాలు, అసహనం కలుగుతున్నాయి. అయినప్పటికీ మన రాజ్యాంగాన్ని, న్యాయ వ్యవస్థను నమ్ముతున్నాం. న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఉంటాం. వీధుల్లో మా నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటాం.

గోపిమూర్తి ఘన విజయం

- మొదటి ప్రాధాన్యతా ఓట్లతోనే గెలుపు
- 9,165 ఓట్లను సాధించిన పిడిఎఫ్ అభ్యర్థి
- సమీప ప్రత్యర్థి నారాయణరావుపై 3,906 ఓట్ల మెజారిటీ
- అన్ని రౌండ్లలోనూ కొనసాగిన ఆధిక్యత



కాకినాడ : గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయులు మరోసారి ఉద్యమ నేతకు పట్టం కట్టారు. పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తికి ఘన విజయాన్ని కట్టబెట్టారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం కాకినాడ జెఎన్‌టియు ప్రాంగణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ ఎన్నికలో మొత్తం ఐదుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. 16,737 మంది ఓటర్లకుగానూ 15,494 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటిలో 814 ఓట్లు చెల్లనివిగా అధికారులు ధ్రువీకరించారు. మిగిలిన 14,680 వ్యాలిడ్ ఓట్లలో విజయానికి అవసరమైన కోటా ఓట్ల సంఖ్య 7,341గా నిర్ధారించారు. గోపిమూర్తికి తొలి రౌండ్‌లోనే 9,165 ఓట్లు వచ్చాయి. ప్రధాన ప్రత్యర్థి గంధం నారాయణరావుకు 5,259 ఓట్లు పోలయ్యాయి. పులుగు దీపక్‌కు 102, నామన వెంకటలక్ష్మికి 81, కవల నాగేశ్వరరావుకు 73 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. తొలి రౌండ్‌లోనే కోటాకు మించి ఓట్లు రావడంతో బొర్రా గోపిమూర్తి ఎంఎల్‌సిగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ప్రకటించి ధ్రువపత్రాన్ని అందించారు. సమీప ప్రత్యర్థి నారాయణరావుపై 3,906 ఓట్ల మెజారిటీని గోపిమూర్తి సాధించారు.

విజయోత్సవ ర్యాలీ

ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు జెఎన్‌టియుకె వద్దకు చేరుకున్నారు. పూలమాలలతో గోపిమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. జెఎన్‌టియుకె నుంచి భానుగుడి, కలెక్టరేట్ మీదుగా బైక్ ర్యాలీతో యుటిఎఫ్ హోమ్‌కు చేరుకున్నారు. పిడిఎఫ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఇది అందరి విజయం : విజయోత్సవ సభలో వక్తలు

గోపిమూర్తి విజయం అందరి విజయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో విజయోత్సవ సభ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నారం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోపిమూర్తి విజయం కోసం యుటిఎఫ్‌తోపాటు అనేక ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు పని చేశాయన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయుల నిజాయితీ మరోమారు రుజువైందని పేర్కొన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మాణిక్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు నిరంతరం పనిచేస్తున్నారన్నారు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గోపిమూర్తి విజయంతో యుటిఎఫ్‌కి మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. గోపిమూర్తి మాట్లాడుతూ ప్రత్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినప్పటికీ మెజారిటీ ఓటర్లు తన వైపు నిలబడి భారీ విజయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తొలుత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఎల్‌సిలు, యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై గళం విప్పుతా : మీడియాతో గోపిమూర్తి



ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై శాసనమండలిలో గళం విప్పుతానని ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి తెలిపారు. సోమవారం ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన అనంతరం ఆయన కాకినాడ జెఎన్‌టియుకె ఆవరణలో మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి డబ్బులు పంచి, ప్రలోభలకు గురిచేసి గెలుపు కోసం కొందరు కార్పొరేట్ వ్యక్తులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారన్నారు. మెజారిటీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు నిజాయితీ వైపే నిలిచి తనకు ఈ విజయాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు. భారీ మెజారిటీని అందించి ప్రజాస్వామ్య విలువలను కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఇప్పటికే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాల్లో పాల్గొన్నానని, భవిష్యత్తులో తనకు అప్పగించిన బాధ్యతతో సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని అన్నారు.

బాబా సిద్దికి హత్య కేసులో 13 మందికి 16 వరకూ కస్టడీ

ముంబయి : ఎన్‌సిపి నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దికి హత్య కేసులో 13 మంది నిందితులకు ఈ నెల 16 వరకూ పోలీసు కస్టడీ విధిస్తూ ముంబయిలోని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సిద్దికి హత్య కేసును ముంబయి క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రధాన నిందితుడు శివకుమార్ గౌతమ్ సహా 26 మందిని అరెస్టు చేసింది. వీరిపై మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ (ఎంసిఒసిఎ)లోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీరిలో 13 మందిని సోమవారం ఎంసిఒసిఎ కోర్టు ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ హత్య కేసులో ఆర్థిక కోణాలను గురించి కూడా విచారించాల్సిన అవసరం ఉందని, కస్టడికి ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ నెల 16 వరకూ వారికి కోర్టు కస్టడీ విధించింది. ఈ కేసులో అరెస్టయిన మిగిలిన నిందితులు ఇప్పటికే జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 12వ తేదీ రాత్రి ముంబయిలోని బాంద్రా ప్రాంతంలో బాబా సిద్దికిని కాల్చి చంపారు.


రాజకీయ పార్టీలకూ 'పోష్' చట్టం

- సుప్రీంకోర్టులో పిటీషన్

న్యూఢిల్లీ : పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిహారం (పోష్) చట్టాన్ని రాజకీయ పార్టీలకూ వర్తింపజేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ విషయంపై ముందుగా ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషన్‌దారులకు సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయవాది యోగమయ ఎంజి దాఖలు చేసిన ఈ పిటిషన్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ మన్మోహనలతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా 'రాజకీయ పార్టీలకు యజమాని - ఉద్యోగి మధ్య సంబంధం లేనందున పోష్ చట్టాన్ని పాటించాల్సిన అవసరం లేదని కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును' జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తావించారు. రాజకీయ పార్టీలకు సంబంధించినంత వరకూ ఎన్నికల కమిషన్‌కు పూర్తి అధికారం ఉందని, ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని పిటిషనర్‌కు సూచించారు. ఒకవేళ పిటీషనర్ ఆందోళనను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోతే తగిన న్యాయఫోరమ్‌ను ఆశ్రయించాలని తెలిపారు.

ఏపీలో ఉన్మాది ఘాతుకం

- ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య



అమరావతి : నంద్యాల జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఉన్మాది ఘాతుకానికి ఇంటర్ విద్యార్థిని బలైంది. ఈ ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నందికొట్కూరు పట్టణం బైరెడ్డి నగర్‌లోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లహరి (17) చదువుతోంది. ప్రేమ పేరుతో ఆమెను రాఘవేంద్ర అనే యువకుడు వేధిస్తుండేవాడు. ఆదివారం అర్ధరాత్రి ఆమె గదిలోకి ఆ యువకుడు ప్రవేశించాడు. నోట్లో గుడ్డలు కుక్కి ఒంటిపై పెట్రోల్‌పోసి నిప్పటించాడు. లహరి గదిలో నుంచి పెద్ద శబ్దాలు రావడంతో ఆమె అమ్మమ్మ తాతయ్య తలుపులు తెరిచి చూశారు. అప్పటికే ఆ విద్యార్థిని పూర్తిగా కాలిపోయి మృతి చెంది ఉంది. సగం వరకు శరీరం కాలిన రాఘవేంద్ర పారిపోతుండడంతో చు ట్టుపక్కల వారి సహాయంతో పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అతన్ని అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి పో లీసులు తరలించారు. లహరి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటినప్పుడు రాఘవేంద్ర గాయపడి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. వెల్దుర్తిలో లహరి, రాఘవేంద్ర కలిసి పదో తరగతి వరకు చదివారు. వెల్దుర్తికి చెందిన రాఘవేంద్రరావు ఈ పరిచయాన్ని ఉపయోగించు కొని ప్రేమ పేరుతో లహరిని వేధించేవాడు. లహరి సొంత గ్రామం వెల్దుర్తి మండలం రామళ్లకోటలోని అమ్మమ్మ, తాతయ్య ఇంట్లో ఉంటూ ఇంటర్ చదువుతోంది. సంఘటనా స్థలాన్ని నంద్యాల జిల్లా ఎస్‌పి ఆదిరాజ్ సింగ్ రాణా పరిశీలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. రాఘవేంద్ర పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలిపారు. త్వరలో అన్ని విషయాలూ వెల్లడిస్తామని చెప్పారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పరిశీలించారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్నారు. రాఘవేంద్రరావు టెన్త్ తర్వాత చదువు ఆపేసి పువ్వుల వ్యాపారం చేస్తున్నాడు.

విద్యార్థుల నిరసన ప్రదర్శన

ఈ ఘటన నేపథ్యంలో నందికొట్కూరు జూనియర్ కాలేజీ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా

ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎంఆర్ నాయక్ మాట్లాడుతూ లహరిని హత్య చేసిన యువకుడిని కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

హోంమంత్రి ఆగ్రహం

ప్రేమించలేదనే కారణంతో ఇంటర్ విద్యార్థిని లహరిపై రాఘవేంద్ర అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర హోంమంత్రి అనిత ఆదేశించారు. ఉన్మాద చర్య పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో విద్యార్థిని మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నంద్యాల జిల్లా ఎస్‌పితో ఫోన్‌లో మాట్లాడానని, ఈ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నానని, సంఘటనా స్థలాన్ని పరిశీలించాలని ఎస్‌పిని ఆదేశించానని పేర్కొన్నారు.

ఏపీ క్యాబినెట్‌లో నాగబాబుకు చోటు..

- సీఎం చంద్రబాబు నిర్ణయం





అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఏపీ క్యాబినెట్‌లో చోటు దక్కింది. ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జనసేనలో చురుగ్గా పనిచేస్తోన్న నాగబాబు.. ప్రస్తుతం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంతో నాగబాబు త్వరలోనే మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.


ఏపీలో అసెంబ్లీ స్థానాల సంఖ్యను అనుసరించి.. 25 మంత్రి పదవులకు అవకాశం ఉంది. కానీ, ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. జనసేన నుంచి ప్రస్తుతం పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే మంత్రులుగా ఉన్నారు. కానీ, కూటమి పొత్తుల్లో భాగంగా జనసేనకు 4, బీజేపీకి ఒక మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది. భర్తీ కావాల్సిన ఆ ఒక్క స్థానం జనసేన నుంచి ఖరారు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రిమండలిలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

రాజ్యసభ అభ్యర్థుల్ని ఖరారు చేసిన ఏపీ టీడీపీ

మరోవైపు, ఏపీ నుంచి ఖాళీ ఏర్పడిన మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ నుంచి ఒకరిని, టీడీపీ నుంచి ఇద్దర్ని ఎంపిక చేయాలని కూటమి అధిష్టానం నిర్ణయించింది. తాజాగా టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్ పేర్లు ఖరారయ్యాయి. ఇటీవల బీద మస్తాన్ రావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా.. మళ్లీ ఆ స్థానాన్ని టీడీపీ ఆయనకే కేటాయించింది. మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీ చేసేందుకు సానా సతీష్‌ను అభ్యర్థిగా నిలబెట్టింది. ఈ ముగ్గురు కూటమి అభ్యర్థులు మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది.

బీడు భూములకు జీవం

70వ వడిలోకి అడుగుపెట్టిన 'సాగర్'



- వేలాది మంది కార్మికుల కష్టం, ఇంజినీర్ల ప్రతిభ
- ప్రపంచంలో అతిపెద్ద మానవ నిర్మిత ప్రాజెక్టుల్లో ఒకటి
- ఆధునీకరణపై దృష్టి పెట్టాలని నిపుణుల విజ్ఞప్తి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్. ప్రపంచంలోనే మానవ నిర్మిత మహాద్భుతంగా, 45 వేల మంది కార్మిక శక్తికి, భారతీయ ఇంజినీర్ల ప్రతిభకు నిలువెత్తు నిదర్శనంగా పేరొందిన సాగర్ ప్రాజెక్టుకు పునాదిరాయి వేసి సరిగ్గా నేటికి 69 వసంతాలు పూర్తి చేసుకుని 70వ వసంతంలోకి అడుగుపెట్టింది. 1955 డిసెంబర్ 10న ఆనాటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. దీన్నొక ఆధునిక ఆలయంగా ఆనాడే ఆయన అభివర్ణించారు. వ్యవసాయాభివృద్ధికి, దాని ద్వారా గ్రామీణ చైతన్యానికి సాగర్ జలావయం బీజం పడింది. నాగార్జున సాగర్ అంటే అందరికీ గుర్తుండిపోయేది. ఈ సందర్భంగా సాగర్ డ్యాంపై ప్రత్యేక కథనం.

నాగార్జున కొండ ప్రాంతంలో ఒకనాడు నెలకొన్న విజయపురి పట్టణం జలాశయంలో అంతర్భాగమైనప్పటికీ నేడు చారిత్రక, ఆధ్యాత్మిక, వ్యవసాయం, పారిశ్రామిక కేంద్రంగా ఉపయోగ పడుతోంది. బుద్ధ భగవానుని సందేశం విశ్వవ్యాప్తం కావటానికి ఈ ప్రాంతం దోహదపడితే.. జలాశయం నిర్మాణం తర్వాత అన్ని రంగాల్లోనూ రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల జీవనాన్ని సుఖసంతోషాలమయమైంది.



ఆనాటి ఆలోచన

1900 నుంచి కృష్ణానదిపై జలాశయాలు కట్టాలనే ఆలోచన నాటి బ్రిటీష్ పాలకులకు కలిగింది. నిజాం రాజులు కూడా కృష్ణానదిపై ఆనకట్ట కట్టాలని ప్రతిపాదనలు చేశారు. స్వతంత్ర భారతంలో కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోవాలని జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన ముక్త్యాల రాజా ప్రయత్నాలు ప్రారంభిం చారు. ఆకలి చావులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేం దుకు ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని స్వాతంత్ర్యం సిద్ధించాక నవభారత నిర్మాత, తొలి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయించారు. ఇందు కోసం సాగునీటి వసతులు కల్పించాలని భావించ టంతో అందుకు తగిన విధంగా తొలి పంచవర్ష ప్రణాళిక నుంచే సాగునీటి పథకాలు, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే దక్షిణాదిన నాగార్జున సాగర్‌కు శ్రీకారం చుట్టారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం అవతరించాక సాగర్ నిర్మాణానికి అధ్యయనం చేసేందుకు ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, డీవీ రావుల ఆధ్వర్యంలో కమిటీని నియమించారు. రెండేండ్ల తర్వాత 1955లో నాటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం, సొంతంగా ప్రణాళికా పెట్టుబడులు, కనీస యంత్రాల వినియోగంతో పూర్తి స్థాయిలో మానవ నిర్మిత జలాశయంగా 1956 ఫిబ్రవరిలో పనులు మొదలయ్యాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం నేటి జలయజ్ఞానికి స్ఫూర్తిగా ఉంటుందన టంలో సందేహం లేదు. ప్రధానంగా జలాశయం నిర్మాణ పనుల్లో రోజుకు కనీసం 45వేల మంది కార్మికులు పాలుపంచుకున్నారు. పూర్తిగా రాతికట్టగా పనులు ప్రారంభించారు. 1969లో జలాశయం పనులు పూర్తి చేశారు. 1967, ఆగస్టు 4న నాటి ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సాగర్ కాలువలకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. 1974లో జలాశయానికి గేట్లు అమర్చటంతో పూర్తిస్థాయిలో నీటిని నిల్వచేయటం అప్పటి నుంచి సాధ్యమైంది. 408 శతకోటి ఘనపుటడుగుల నీటి నిల్వ సామర్థ్యంతో 124.66 మీటర్ల ఎత్తు, 97.5 మీటర్ల వెడల్పుతో 26 క్రస్ట్ గేట్లు కలిగిన అతిపెద్ద మట్టి, రాతికట్ట జలాశయంగా ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందింది.

> "హలో.. నాపేరు సాగర్. నన్ను నిర్మించడంలో వేలాది మంది కార్మికుల నిరంతర శ్రమ.. ఎంతో మంది ఇంజినీర్ల ప్రతిభ దాగి ఉంది. నాకు దేశ తొలి ప్రధాని నెహ్రూ బీజం వేస్తే.. ఆ తర్వాతి ప్రధాని ఇందిరమ్మ పురుడు పోశారు. అందుకే ఇన్ని సంవత్సరాలైనా నా సత్తువ తగ్గలేదు. నా తర్వాత పుట్టిన వాళ్లు కుంగిపోవడం, నిలువునా కూలిపోతున్నా.. నేను మాత్రం కుంగిపోలేదు.. కొంత మట్టితో పూడుకుపోయినా కోట్లాది మంది గొంతు తడుపుతూ.. కడుపు నింపుతున్న, ప్రతి ఇంటా విద్యుత్ కాంతులు వెదజల్లుతున్న.. బీడు భూములకు జీవం పోస్తూ అందరికీ ఆరాధ్యమై, ఆధునిక ఆలయమై ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం పొందా. ఇప్పుడు 70వ వడిలోకి అడుగుపెడుతున్నా. ఇకనైనా నా ఆలనాపాలనాలో నా తల్లిదండ్రులు (ప్రభుత్వాలు) శ్రద్ధ పెట్టాలి. నేను ఇలాగే దృఢంగా ఉండి నా పనులు నేను చేసుకునేలా నన్ను ఆదరించాలంటే నన్ను ఆధునీకరించాలి. లేదంటే నేనూ నా తమ్ముళ్ల (కొత్త ప్రాజెక్టులు) మాదిరిగానే దెబ్బతినే ప్రమాదం ఉంది.. ఇంతకీ నా పూర్తి పేరు చెప్పలేదు కదూ.. నేనే ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత ప్రాజెక్టుల్లో ఒకటిగా పేరు తెచ్చుకున్న 'నాగార్జున సాగర్ బహుళార్థసాధక' ప్రాజెక్టును.

లక్షల ఎకరాలకు నీరందిస్తోంది

నాగార్జున సాగర్ వల్ల నేడు సుమారు 22 లక్షల ఎకరాలకు నీరందుతోంది. విద్యుత్ వెలుగులను అందిస్తోంది.. కోటి గొంతుకలను తడుపుతున్నది ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు. ప్రాజెక్టును బృందావనంగా మార్చాల్సిన అవసరం ఉందని నిపుణులు, రైతు సంఘాల నేతలు చెబుతున్నారు. కాలువలను ఆధునీకరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ఇది ప్రపంచ పర్యాటక కేంద్రం. ప్రాజెక్టును చూడటానికి ప్రపంచ పర్యాటకులు వస్తుంటారు. వారికి తగు సమాచారం కల్పించే విధంగా ప్రాజెక్టు యంత్రాంగం, ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రాజెక్టు భవిష్యత్‌లో పటిష్టంగా ఉండటానికి చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు మారుతున్నా నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతపై, రక్షణపై చర్యలు అంతంతే ఉండటంతో నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సాగర్ ప్రాజెక్ట్ ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన జలవివాదాలకు నిలయమై పరిష్కరించలేని సమస్యగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన సాగర్ ప్రాజెక్టు సమస్య నివురుగప్పిన నిప్పులా రగులుతూనే ఉంది. ప్రస్తుతం కేంద్ర సాయుధ బలగాల ఆధీనంలో ప్రాజెక్టు ఉంది. ఇరు రాష్ట్రాల పాలకులు సాగర్ ప్రాజెక్టు భవిష్యత్, భద్రత దృష్ట్యా సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు వివరాలు

రాతి కట్టడం పొడవు	: 4756 అడుగులు
రాతి కట్టడం ఎత్తు	: 407 అడుగులు
మొత్తం జలాశయం పొడవు	: 1545 అడుగులు
స్పిల్ వే	: 1550 అడుగుల పొడవు
క్రస్ట్ గేట్లు	: 26 (ఒక్కొక్కటి పొడవు 45, వెడల్పు 44 అడుగులు)
డ్యాం పూర్తిస్థాయి నీటి నిలువ ఎత్తు	: 590 అడుగులు
స్థూలంగా నీటి నిల్వ	: 408. టీఎంసీలు(ప్రస్తుతం 312 టీఎంసీలు)
కనీస నీటి విడుదల మట్టం	: 510 అడుగులు

శ్రమైక జీవనానికి ప్రతీక 'తెలంగాణ తల్లి'

- పదేండ్లలో కేసీఆర్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? : కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వేముల వీరేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రమైక జీవనానికి ప్రతీకగా తెలంగాణ తల్లిని రూపొందించామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వేముల వీరేశం తెలిపారు. సోమవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారికంగా ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ సబ్బండ వర్ణాలు మెచ్చేలా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఎందుకు విమర్శిస్తు న్నారని నిలదీశారు. 2006లో స్వరాష్ట్ర ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న తరుణంలో ప్రజల్లో స్ఫూర్తి నింపేందుకు బీఆర్‌ఎస్ తెలంగాణ తల్లిని రూపొందించిందని అన్నారు. ఆ విగ్రహ రూపాన్ని అప్పట్లోనే మేధావులు, కవులు, కళాకారులు ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే తెలంగాణ జాతీయ గీతంతో పాటు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ భావోద్వేగాలకు సంబంధించిన అంశంపై శాసనసభలో చర్చ జరుగుతుండగా, ప్రధాన ప్రతిపక్షనేత ఎందుకు అసెంబ్లీకి రాలేదని ప్రశ్నించారు. టీఆర్‌ఎస్ నుంచి బీఆర్‌ఎస్‌గా మారిన ఆ పార్టీకి తెలంగాణ తల్లిపై మాట్లాడే హక్కు లేదని తేల్చి చెప్పారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు విమర్శలు మాని సర్కార్ చేస్తున్న మంచి పనులకు సహకరించాలని కోరారు.

తెలంగాణ తల్లి విగ్రహంపై దిగజారి మాట్లాడడం సరికాదు

- నందిని సిధారెడ్డి ఆరోపణలు విరమించుకోవాలి : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రముఖ రచయిత, కవి, అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి నందిని సిధారెడ్డి దిగజారి మాట్లాడడం ఆయన స్థాయికి తగదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి హితవు పలికారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. ఆ ఆరోపణలను సిధారెడ్డి ఉపసంహరించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. దేవతలు, ప్రజలకు ప్రతిరూపం తెలంగాణ తల్లి విగ్రహం అని, అంత గొప్ప విగ్రహానికి విపక్షాలు వంకలు పెట్టడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ దేవతా విగ్రహాన్ని గమనించినా భుజం కింది నుంచి చేతితో ఆశీర్వదిస్తున్నట్టుగానే ఉంటాయనీ, తెలంగాణ తల్లి విగ్రహం కూడా అలాగే ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు దేవతా విగ్రహాల చిత్రాలను ఆయన ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాలలో ప్రతిష్టించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ మోహన్ కూడా పాల్గొన్నారు.

రూ. ఆరు వేలకు పింఛన్ పెంచాలి

- నేడు వికలాంగుల మహాధర్నా
- హాజరుకానున్న వివిధ రాజకీయ పార్టీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'వికలాంగులకు పింఛన్‌ను పెంచాలి. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి. వారి సమస్యలను పరిష్కరించాలి' అనే డిమాండ్‌పై మంగళవారం హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్టు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) తెలిపింది. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌తోపాటు సీపీఐ(ఎం), సీపీఐ, టీడీపీ, టీజేఎస్ పార్టీల నేతలు తమ సంఘీభావాన్ని ప్రకటించనున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య తెలిపారు. రూ.ఆరు వేలకు పింఛన్‌ను పెంచాలని వారు డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.నాలుగు వేలకు పెంచుతామని చెప్పిన హామీ అమలు కావటం లేదని గుర్తు చేశారు. అధికారంలోకొచ్చి ఏడాదైన సందర్భంగా ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రభుత్వానికి వికలాంగు లకిచ్చిన హామీలు అమలు చేయాలనే ధ్యాస ఎందుకు లేదని ప్రశ్నించారు. పింఛన్ పెంచకుంటే..పెరిగిన ధరలను తట్టుకుని వికలాంగులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఈ విషయంలో సర్కారు కాలయాపన చేయటం తగదని హితవు పలికారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పింఛన్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందనీ, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా జిల్లాల్లోని వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్‌కి 10ను తగ్గించాలని కోరారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ. 25వేలు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలనీ, జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్‌ను బలోపేతం చేసి, అందులో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లను అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్లు రిజెక్టైన వారికి సర్టిఫికెట్లు పునరుద్ధరించాలని కోరారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు

ఏసీబీ వలలో ట్రెజరీ ఉద్యోగి

- రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

నవతెలంగాణ-ఖమ్మం

చనిపోయిన ఉద్యోగికి రావాల్సిన బెనిఫిట్స్ కోసం రూ.40 వేలు లంచం డిమాండ్ చేసినందుకు ఖమ్మం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న కట్టా నగేష్‌ను ఏసీబీ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడ్ పీహెచ్‌సీలో మెట్టు మల్లయ్య అటెండర్‌గా విధులు నిర్వహించి ఇటీవల చనిపోయారు. ఉద్యోగి భార్యకు రావాల్సిన చెల్లింపు స్థిరీకరణ, సేవా పింఛను, గ్రాట్యూటీ, సాధారణ కుటుంబ ఫించన్ బిల్లులు మొత్తం రూ.3,92,960 రావాల్సి ఉంది. వీటి కోసం అప్లై చేసుకోగా.. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కట్టా నగేష్ రూ.40వేలు లంచం డిమాండ్ చేశాడు. దాంతో ఫిర్యాదురాలు ఏసీబీని ఆశ్రయించింది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్.. ఉద్యోగి లంచం తీసుకునేటప్పుడు పట్టుకున్నారు. సుమారు రెండు గంటలపాటు నగేష్‌ను విచారించారు. ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

కొడంగల్ కోర్టుకు పట్నం నరేందర్‌రెడ్డి

- రెండ్రోజుల కస్టడీ అనంతరం కోర్టుకు
- ప్రభుత్వం కావాలనే వేధిస్తోంది
- సంబంధం లేని ప్రశ్నలు అడిగారు : 'పట్నం' తరపు న్యాయవాదులు



నవతెలంగాణ-కొడంగల్

లగచర్ల ఘటనలో ఏ1గా ఉన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డి రెండ్రోజుల కస్టడీ అనంతరం సోమవారం ఉదయం పోలీసులు వికారాబాద్ జిల్లా కొడంగల్ కోర్టులో జడ్జీ ముందు హాజరుపరిచారు. రెండు వర్గాలు తమ వాదనలను న్యాయమూర్తికి వినిపించారు. అనంతరం నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు. నరేందర్‌రెడ్డి కొడంగల్ కోర్టుకు వస్తున్నారన్న సమాచారంతో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులను కోర్టుకు దూరంగా ఉండాలని పోలీసులు చెప్పడంతో పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి తరపు న్యాయవాదులు మాట్లాడుతూ.. రెండు రోజుల కస్టడీలో కొడంగల్ ఎస్‌హెచ్‌ఓ అడిగినటువంటి ప్రశ్నలకు నరేందర్‌రెడ్డి సమాధానం చెప్పినట్టు తెలిపారు. లగచర్ల కేసుకు, తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో నరేందర్‌రెడ్డి తెలిపారని చెప్పారు. నరేందర్‌రెడ్డిపై, రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం మలుపు తిప్పేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వం అకారణంగా వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. నరేందర్‌రెడ్డికి 99 శాతం తెలియని విషయాలు అడిగి కేసులో ఇరికించేందుకే ప్రయత్నించారని తెలిపారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని, ఎటువంటి పంచులపై సంతకం చేయలేదని నరేందర్‌రెడ్డి కోర్టులో తెలిపారన్నారు. 22 రోజులుగా వికారాబాద్ కోర్టులో ఉంచుకొని, వికారాబాద్ కోర్టులో జ్యుడీషియల్ లేదని నాంపల్లి కోర్టుకు బదిలీ చేశారని తెలిపారు. ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు తిప్పుతున్నారని అన్నారు. ఫార్మాసిటీని ప్రభుత్వం విరమించుకున్నా కేసులు ఎందుకు ఎత్తివేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పెట్టిన కేసులో నరేందర్‌రెడ్డితోపాటు రైతులు నిర్దోషులుగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ఆర్టీసీ డ్రైవర్ మృతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం అందోల్ మైసమ్మ దేవాలయం దగ్గర హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై జరిగింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సాయంత్రం 4గంటల సమయంలో 50మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయల్దేరింది. దండుమల్కాపురం అందోల్ మైసమ్మ దేవాలయం దగ్గరికి రాగానే రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు కావడంతో డ్రైవర్ సలీంపాష(50) అందులో ఇరుక్కుపోయాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డ్రైవర్ సలీంపాష సొంతూరు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం. ఉద్యోగ రీత్యా కుటుంబంతో కలిసి నల్లగొండలో ఉంటున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

శ్రమైక జీవన సౌందర్యానికి తెలంగాణ తల్లి ప్రతీక

- బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటే
- తల్లిని చంపి బిడ్డను వేరుచేశారని ప్రధాని అన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు?
- టీఎస్‌గా మార్చినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు? : బీజేపీ సభ్యులపై మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ధ్వజం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శ్రమైక జీవన సౌందర్యానికి తెలంగాణ తల్లి ప్రతీక అని మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) నొక్కిచెప్పారు. తెలంగాణ ఆడబిడ్డలు ఎట్టిబిడ్డలు కాదు మట్టి బిడ్డలు, గట్టి బిడ్డలనీ, వారికి ప్రతిరూపంగా విగ్రహం ఉందని అన్నారు. సోమవారం శాసనసభా సమావేశాల్లో ఆమె మాట్లాడారు. సోనియాగాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు సొంత రాజకీయ ఎజెండాతో వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడి పదేండ్లు అవుతున్నా ఇప్పటిదాకా తెలంగాణ తల్లికి అధికారికంగా రూపం లేదన్నారు. కేవలం బీఆర్‌ఎస్ రూపం, ఆ పార్టీ జెండా రూపం, కేటీఆర్ చెల్లికి విగ్రహ రూపం ఇచ్చి తెలంగాణ తల్లి విగ్రహం అని ప్రచారం చేసి ప్రజలమీద రుద్దారని విమర్శించారు. టీఆర్‌ఎస్ పార్టీ పేరుకు అనుగుణంగా రాష్ట్ర సంక్షిప్త పేరును టీఎస్‌గా మార్చారన్నారు.

ఉద్యమకారులు బండ్లమీదనే కాకుండా గుండెల మీద టీజీ గుర్తు వేయించుకున్నారనీ, వారి ఆకాంక్షల మేరకు ఇప్పుడు టీజీగా మార్చామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గుండె నిండుగా పాడుకునే జయ జయ హే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా చేసుకుందామని ఆలోచన చేయలేదని విమర్శించారు. అందెశ్రీ గీతాన్ని వినడానికి కూడా గత పాలకులు వినడానికి ఇష్టపడలేదనీ, ప్రజాప్రభుత్వం అధికారికంగా గుర్తించడంతో ఇప్పుడు ఏ సమావేశానికి వెళ్లినా దళిత బిడ్డ అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపిస్తుంటే మనసు పులకరిస్తున్నదని చెప్పారు. ఇప్పుడు తమ ప్రజాప్రభుత్వం ఏం చేయాలని చూసినా బీజేపీ, బీఆర్‌ఎస్ సభ్యులు అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని పార్లమెంటు సభలో ప్రధాని మోడీ అవమానించారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటును కించపరిచిన చరిత్ర బీజేపీదన్నారు. ఇప్పుడు బీజేపీ సభ్యులు తెలంగాణ తల్లి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తాను ఎక్కడున్నా పోరాటంలోనే, ప్రజలతోనే ఉన్నాననీ, తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం కూడా అనుభవించానని చెప్పారు.

తాము గతంలో ఉన్న టీడీపీ పార్టీతో బీజేపీ అంటకాగుతున్నదనీ, ఆ పార్టీతో ఆధారపడే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర గీతం లేనప్పుడు, రాష్ట్రం సంక్షిప్త పేరును టీఎస్‌గా మార్చినప్పుడు బీజేపీ సభ్యులు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. తమ ప్రభుత్వానికి ఏడాది నిండకముందే హామీలు ఏమయ్యాయంటూ నిలదీస్తున్న బీజేపీ సభ్యులు...పదేండ్ల కిందట ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనీ, విదేశాల్లోని నల్లధనం రప్పించి ప్రజల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు వేస్తామన్న ప్రధాని మోడీ హామీల గురించి కూడా మాట్లాడాలని చురకలు అంటించారు.

చెన్నమనేని రమేష్‌కు హైకోర్టులో చుక్కెదురు

జర్మనీ పౌరుడేనని తేల్చి చెప్పిన కోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పౌరసత్వం కేసులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడేనని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ 2019లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను సమర్థించింది. జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా కొనసాగారనీ, తప్పుడు ధ్రువపత్రాలతో గత 15 ఏండ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఆయనకు రూ.30 లక్షల జరిమానా విధించింది. నెలలోపు చెల్లించాలని ఆదేశించింది. దీనిలో రూ.25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, రూ.ఐదు లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని కోరింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం తీర్పు చెప్పారు. తప్పుడు సమాచారంతో ఎన్నికల్లో పోటీ చేశారంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో చెన్నమనేని రమేష్‌కు వ్యతిరేకంగా ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. 2009లో తొలిసారి వేములవాడ నుంచి చెన్నమనేని రమేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి ఆయన పౌరసత్వంపై వివాదం కొనసాగుతోంది. ఆది శ్రీనివాస్ న్యాయపోరాటం చేస్తూ ఇప్పుడు విజయం సాధించారు. 2009, 2014, 2018లో ఎన్నికల్లో విజయం సాధించిన చెన్నమనేని రమేష్ ఎన్నిక చెల్లదంటూ ఆది శ్రీనివాస్ ఎన్నికల పిటిషన్లు కూడా హైకోర్టులో వేశారు. అయితే, పౌరసత్వ వివాదం తేలని కారణంగా ఎన్నికల పిటిషన్లపై హైకోర్టు తీర్పు వెలువరించలేదు. ఈ తీర్పుతో ఈపీలపై హైకోర్టు తీర్పు చెప్పనుంది. తాజా తీర్పును డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేస్తామని చెన్నమనేని రమేష్ ప్రకటించగా, ఈ తీర్పును స్వాగతిస్తున్నట్టు ఆది శ్రీనివాస్ ప్రకటించారు.

తెలంగాణ తల్లిపై రాజకీయం చేస్తే చరిత్ర క్షమించదు

- అధికారికంగా రూపకల్పన చేస్తే తప్పు జరిగినట్టా?
- గత విగ్రహ రూపకల్పనలో ప్రతిపక్షాలను బీఆర్‌ఎస్ ఆహ్వానించిందా?
- భేషజాలు పక్కనబెట్టి తెలంగాణ గౌరవాన్ని పెంచండి : సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయం చేస్తే చరిత్ర క్షమించబోదని సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. సామాన్యులకు అందుబాటులో ఉండటమే తల్లి రూపమనీ, తెలంగాణ తల్లి చేతిని చూస్తే ఆశీస్సులు ఇస్తున్నట్టుగా ఉన్నదని చెప్పారు. ఎటువంటి బేషజాలు, బింకాలకు పోకుండా, మానసికి అడ్డంకులను వదిలి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 'తెలంగాణ తల్లి' విగ్రహ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటనపై సోమవారం జరిగిన చర్చలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. బీఆర్‌ఎస్ తమ మనసులో అనుకున్నట్టు అన్నీ ఉండబోవని స్పష్టంచేశారు. ప్రస్తుతం ఉన్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాదన్నారు. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చుకోవచ్చుగానీ..తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా రూపకల్పన చేసి ప్రకటిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన విషయంలో నాటి ప్రతిపక్ష పార్టీలను అప్పటి టీఆర్‌ఎస్ సర్కారు ఆహ్వానించిందా? అని నిలదీశారు. విధి విధానాలు ఎలా ఉండాలి? ఆవిష్కరణలో ఉండాల్సిన పలు అంశాలపై ఎవ్వరితో గత ప్రభుత్వం చర్చించలేదన్నారు. విశాలాంధ్ర కోసం అనేక త్యాగాలు చేసిన సీపీఐ..ఆ తర్వాత తెలంగాణకు ఏర్పాటుకు అనుకూలంగా జాతీయ సమితి నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో వస్తే తెలంగాణ రాష్ట్రం ఇస్తామని నాడు సోనియాగాంధీ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణ కోసం తాను జైలులో ఏడు రోజుల పాటు దీక్ష చేపట్టానని, 700 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేశానని గుర్తుచేశారు. జయశంకర్, కోదండరామ్ లాంటి అనేక మంది మేధావులు దిశానిర్దేశం, అనేక మంది ఉద్యమకారుల త్యాగాలతో తెలంగాణ సిద్ధించిందన్నారు. సకలజనుల సమ్మె సమయంలో సింగరేణిలో, ఆర్టీసీలో గుర్తింపు సంఘాలు తమ పార్టీవేననీ, ఆ సమ్మె విజయవంతంతో వాటి పాత్ర కీలకమని చెప్పారు. సోనియా గాంధీ భిన్నాభిప్రాయాలతో ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. బేషజాలను పక్కన పెట్టి, అందరూ ఒక తాటిపైన ఉంటేనే తెలంగాణ తల్లి పట్ల గౌరవం ఉన్నట్టు అర్థమవుతుందని సూచించారు. మలిదశ తెలంగాణలో యువత, ప్రాణత్యాగాలు చేసిందని, తమ విద్యార్థి నాయకుడు స్టాలిన్ పైన 250కి పైగా కేసులు ఉన్నాయన్నారు. తెలంగాణ సాయుధపోరాటం, అందులో మహనీయుల త్యాగాల గురించి వివరించారు. వారి త్యాగాలతోనే హైదరాబాద్ సంస్థానం నుంచి తెలంగాణ విముక్తి చెందిందనీ, దీనినెప్పుడూ కమ్యూనిస్టు పార్టీ వ్యక్తిగతంగా చెప్పుకోలేదని కూనంనేని అన్నారు. ఇదే చర్చలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, శ్రీధర్‌బాబు, విప్ బీర్ల అయిలయ్య, శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మట్టా రాగమయి, సత్యం, శ్రీహరి, పద్మావతి, గడ్డం వినోద్, పాయల్ శంకర్, కె.వెంకటరమణారెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, తదితరులు మాట్లాడారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

- 20 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు



నవతెలంగాణ- మేడ్చల్

ఓ స్కూల్ బస్సు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో 20 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బండమాదారం వద్ద సోమవారం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని చాణిక్య విజన్ హైస్కూల్‌కు చెందిన బస్సు దాదాపు 30 మంది విద్యార్థులతో మధ్యాహ్నం 3.30 గంటలకు స్కూల్ నుంచి బయలుదేరింది. మార్గమధ్యలో గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాల్లో విద్యార్థులను దింపేసింది. బండమాదారం గ్రామానికి వెళ్తుండగా మధ్యలో బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్లే ప్రమాదం జరిగిందని భావించి అతనిపై ఒకరిద్దరూ తల్లిదండ్రులు దాడి చేసినట్టు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా నెగిటివ్ వచ్చింది. అయితే, బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ప్రాంతంలో కరెంట్ పోల్ ఉంది. బస్సు స్తంభాన్ని ఢీకొడితే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. కానీ స్తంభం వద్దకు వచ్చి ఆగిపోవడంతో పిల్లలకు ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. సత్యనారాయణ రెగ్యులర్ డ్రైవర్ కాదని, టెంపరరీ డ్రైవర్ అని స్కూల్ యాజమాన్యం తెలిపింది. రెగ్యులర్ డ్రైవర్ సెలవులో ఉండటంతో సత్యనారాయణకు బస్సు ఇచ్చి పంపినట్టు తెలిపింది.

బస్సు కండిషన్‌లో లేదు : డ్రైవర్ సత్యనారాయణ

బస్సు స్టీరింగ్ తిప్పినా తిరగలేదని, అది కండిషన్‌లో లేదని డ్రైవర్ తెలిపారు. దాంతో పక్కనే ఉన్న పంట పొలాలకు మళ్లించానని చెప్పారు. బస్సు కండిషన్‌లో లేదని పాఠశాల యాజమాన్యానికి తెలిపినా పట్టించుకోలేదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

మంచు కుటుంబంలో ఫిర్యాదులు..

నవతెలంగాణ-హాయత్ నగర్

నటుడు మంచు మనోజ్ పై ఆయన తండ్రి సీనియర్ నటుడు మోహన్ బాబు రాచకొండ పోలీస్ కమిషనర్‌కు బాబు లేఖ రూపంలో ఫిర్యాదు చేశారు. తనకు మనోజ్ నుంచి ముప్పు ఉందని.. రక్షణ కావాలని కోరారు. ఆయన లేఖలో 'నేను జల్‌పల్లిలో పదేళ్లుగా నివసిస్తున్నా. నాలుగు నెలల కిందట నా చిన్న కొడుకు ఇల్లు వదిలి వెళ్లాడు. మనోజ్ కొందరు సంఘ వ్యతిరేకలతో కలిసి నా ఇంటి వద్ద కలవరం సృష్టించాడు. మనోజ్ తన 7 నెలల కుమార్తెను ఇంటి పని మనిషి సంరక్షణలో విడిచిపెట్టాడు. మాదాపూర్‌లోని నా కార్యాలయంలోకి 30 మంది వ్యక్తులు అక్రమంగా చొరబడి సిబ్బందిని బెదిరించారు. మనోజ్, మౌనిక నా ఇంటిని అక్రమంగా ఆక్రమించుకుని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. నా భద్రత, విలువైన వస్తువులు, ఆస్తి విషయంలో భయపడుతున్నాను' అని తెలిపారు. అంతేగాక, తనకు హాని కలిగించే ఉద్దేశంతో వారున్నారని, తన నివాసాన్ని శాశ్వతంగా ఖాళీ చేయాలని బెదిరించారన్నారు. "సంఘ విద్రోహులుగా మారి నా ఇంట్లో ఉన్న వారికి ప్రాణహాని కలిగిస్తున్నారు. చట్టవిరుద్ధంగా నా ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు వారిద్దరూ ప్లాన్ వేశారు. నేను 70 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్‌ని. మనోజ్, మౌనిక, అతడి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నా భద్రత కోసం అదనపు సిబ్బందిని కేటాయించండి. నా ఇంట్లో ఎలాంటి భయం లేకుండా గడిపేందుకు రక్షణ కల్పించండి' అని ఫిర్యాదులో మోహన్ బాబు కోరారు.

అంతకుముందు మంచు మనోజ్ పహాడి షరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ రెడ్డి, కిరణ్ రెడ్డి సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు. పహాడి షరీఫ్ఇన్‌స్పెక్టర్ గురువరెడ్డి మాట్లాడుతూ మోహన్ బాబుపై అతని కుమారుడు మనోజ్ ఎలాంటి పిర్యాదు చేయలేదని గుర్తు తెలియని వ్యక్తులపై మాత్రమే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మోహన్ బాబు ఇంటిలో ఆస్తి తగాదాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, దాని గురించి మనోజ్ తమకు ఎలాంటి పిర్యాదు చేయలేదన్నారు. మనోజ్ ఇంట్లో ఉండగా పదిమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వచ్చి అరిచారనీ తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారని తెలిపారని, వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా పారిపోయారని చెప్పాడన్నారు. ఆ సమయంలో తనకు గాయాలయ్యాయన్నారు. ఆయన, నా కుటుంబం సభ్యులకు థ్రెట్ ఉందని మనోజ్ తెలిపారని, ఆయనపై దాడి చేసిన వారి వివరాలు కూడా చెప్పలేదని తెలిపారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని తెలిపారు.



జీహెచ్ఎంసీ ప్రజావాణికి 118 ధరఖాస్తులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో హెడ్ ఆఫీస్‌తో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో వ్యాప్తంగా మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 2 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. ప్రధాన కార్యాలయంలో 52 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ఎఫ్.ఏ సెక్షన్ 12, ట్యాక్స్ సెక్షన్ 8, ఇంజనీరింగ్ 3, వెటర్నరీ సెక్షన్, శానిటేషన్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ 2 చొప్పున, స్పోర్ట్స్ సెక్షన్ కు ఒకటి చొప్పున విన్నపాలు అందాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 66 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్‌లో 36, ఎల్బీనగర్ జోన్‌లో 10, సికింద్రాబాద్ జోన్‌లో 8, శేరిలింగంపల్లి జోన్‌లో 2, ఖైరతాబాద్ జోన్‌లో 4, చార్మినార్ జోన్ లో 6 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, సత్యనారాయణ, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ గంగాధర్, వాటర్ వర్క్స్ జీఎం సాయి రమణ, హౌసింగ్ యస్ ఈ పీపీ రమణ రాజేశ్వర్ రావు ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడిగల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య



నవతెలంగాణ-హాయత్ నగర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టా లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడిగల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్యలు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దన్నారు. సీపీఐ(ఎం) హయత్ నగర్ సర్కిల్ మహాసభ జడ్జెస్ కాలనీ శివాజీ పార్క్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు మాట్లాడుతూ గతంలో పేదలకు నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను ,కష్టజీవులను విడదీసి ప్రజలను కొల్లగొడుతున్నదని తెలిపారు. డీజిల్ పెట్రోల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో తగ్గితే దేశంలో మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయన్నారు.పరోక్షంగా నిత్యావసరల ధరలు పెరగడంలో ఇది భూమిక పోషిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలను దోపిడీ చేస్తూ పెద్దలకు రాయితీలు కల్పిస్తోందని చెప్పారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పార్టీ మహాసభలో తీర్మానం చేసినట్టు తెలిపారు. ప్రజలకు ఉచిత విద్య ,వైద్య సౌకర్యం కల్పించాలని మహాసభలో తీర్మానించారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని పార్టీ మహాసభలు తీర్మానం చేశాయన్నారు. సర్కిల్ మహాసభలో 9 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. కార్యదర్శిగా కీసరి నర్సిరెడ్డి ఎన్నికైనారు. కమిటీ సభ్యులుగా సీహెచ్ కృష్ణయ్య సీహెచ్ మల్లేశం బూరెల్లి భాస్కర్, తిరుమల సంధ్య,కొత్త గణేష్ గౌడ్,దోనూరు కృష్ణారెడ్డి,జక్కిడి అనిల్ రెడ్డి, భీమనపల్లి కనకయ్య తదితరులు ఎన్నికయ్యారు. సీనియర్ నాయకుడు చంద్ర మోహన్ ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం...



నవతెలంగాణ-హాయత్ నగర్

వ్యక్తి అదృశ్యమైన ఘటన హాయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాయత్ నగర్ కట్టమైసమ్మ కాలనీలో నివాసం ఉంటున్న ఐనల యాకయ్య ఈనెల 5న మెస్త్రీ పనికి వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. దాంతో అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



పేదలకు అండగా సీఎం సహాయనిధి

- చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధరాంరెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

పేదలకు కొండంత అండగా సీఎం సహాయనిధి సహాయ పడుతుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధరాంరెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 20 వార్డులకు చెందిన 13 మంది లబ్దిదారులకు రూ.4.67లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనురాధ రాంరెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి సహాయనిధి ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, రేవల్లె యాదగిరి, పుల్లగురం విజయానంద్‌రెడ్డి, చెరుకు బాలశివుడు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌ను విడుదల చేయాలి



- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మండలం కేంద్రం లో జాతీయ రహదారి పై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అవుతున్నా 8, 792 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడానికి నిరసనగా విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం చేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలన్నారు. లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, రోహిత్, మహేష్, నితిన్,చితేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బడంగ్ పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.సోమవారం పనులను స్థానిక కార్పొరేటర్ జెనిగ పద్మ ఐలయ్యతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,సీనియర్ నవారు మల్లారెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, రామిడి విరకర్ణా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏక సభ్య కమిషన్ ఎదుట విచారణకు మాదిగ కులాలు కదిలి రావాలి

- సుధాకర్ మాదిగ



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎస్సీ కులాల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డిసెంబర్ 10న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నదని ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్ మాదిగ తెలి పారు. ఎమ్మార్పీఎస్ ఉపాకులాల నాయకులు, కార్యకర్తలు హాజరై మద్దతు తెలిపాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరలో ఉదయం 11 గంటల నుండి రెండు గంటల 30 నిమిషాల వరకు విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీము అక్టర్ వినతులు స్వీకరిస్తారని సుధాకర్ మాదిగ తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న 58 కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ వినతి పత్రాలను ఇవ్వాలన్నారు. సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీ జనాభా దమాష ప్రకారం జరగాలని వినతిపత్రం రూపంలో కోరుతు వినతులు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి సుధాకర్ మాదిగ, ఇమ్మనియులు మాదిగ, జిల్లానాయకులు ప్రకాష్ మాదిగ ,నియోజిక వర్గ కార్యదర్శి రాజు, చంపాపేట్ శేఖర్, కొత్తపేట పరశరామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా జీవిద్దాం..ఆరోగ్యాంగా ఉందాం

- ఏఎంసీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి
- బాటసింగారం పండ్ల మార్కెట్‌లో మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఆరు దశాబ్దాల ఆకాంక్ష, నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి రాష్ట్రం ఋణపడి ఉంటుందని ఏఎంసీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 9న సోనియాగాంధి జన్మదినం పురస్కరించుకొని బాట సింగారంలోని పండ్ల మార్కెట్ లో రైతులకు, కార్మికులకు, వర్తకులకు మలక్ పేట యశోద హాస్పటల్స్ సహకారంతో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వైద్య మందులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం రంగం అభివద్ధి చెందే కొద్దీ రైతుల జీవితంలో ప్రగతి వెల్లువిరుస్తుందన్నారు. సోనియా గాంధీ గొప్ప త్యాగమూర్తి అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందించిన ఘనత మన సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఏఎంసీ పాలకవర్గం సాకారంతో పండ్ల మార్కెట్ అభివృద్ధి వేగవంతం చేసేందుకు కృషి చెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు రఘుపతి రెడ్డి, అంజయ్య, గణేష్ నాయక్, వెంకట్ గుప్త, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, యశోద డాక్టర్లు అరవింద్,మౌనిక, ఉమాదేవి, సిబ్బంది సూర్య, వాసు కిరణ్, శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి



- ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు

నవతెలంగాణ-హాయత్ నగర్

తెలంగాణ ప్రభుత్వ యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాలతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో సోమవారం విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించారు. యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తగా ఉండాలని, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అధ్యాపకులు, విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి.నరసింహ, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డి. మధు, యూజీసీ కోఆర్డినేటర్ డా. ఇందిరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఈ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ డా. ఏ. యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా. అనిత, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



అంతర్జాతీయ కరాటే పోటీల్లో 'నాగార్జున' విద్యార్థులకు పతకాలు

నవతెలంగాణ - హస్తినాపురం

ఇటీవల మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఎల్బీనగర్ మండల పరిధిలోని నాగార్జున విద్యాసంస్థలకు చెందిన ఆర్ సాన్వి, ఎల్ ప్రణవ్‌లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించారు. 9వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ - కే.ఎల్ మేయర్స్ కప్ - 2024" పోటీలలో, రమావత్ సాన్వి నాయక్ 8-9 సంవత్సరాల రెండు విభాగాల్లో ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 12-13 ఏళ్ల విభాగంలో ప్రణవ్ బంగారు పతకం సాధించాడు. హస్తినాపురం డివిజన్ పరిధి సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి సాన్వి, ఎల్ ప్రణవ్‌లను పుష్పగుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. విశాలమైన క్రీడా మైదానాలతో పాటు అన్ని క్రీడలకు ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. విఠల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తి, నైపుణ్యాలను గుర్తించి ఆయా క్రీడల్లో ప్రోత్సహిస్తున్నా మన్నారు.నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ జి.రజనీ విఠల్ రెడ్డి, అకడమిక్ డీన్ ఎస్ .రాజశేఖర్ , పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ రావు, కరాటే డు అకాడమీ కోచ్ లు రాజానాయక్ , ఈశ్వర్ నాయక్ , కిషోర్ పాల్గొన్నారు.



ప్రజా పాలన విజయోత్సవ, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బడంగ్ పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 31వ డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకలో బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. మేయర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉన్న తెలంగాణ కోరికను సహకారం చేసిన సోనియా గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని పేదల కోసం అనేక అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి ఎంతో కషి చేస్తున్నారని తెలిపారు. సంవత్సర కాలంలో దశలవారీగా మ్యానిఫెస్టో అమలు చేస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి సహకరిస్తున్న మంత్రులకి కతజ్ఞతలతో పాటు సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, పన్నాల రాజేందర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-హాయత్ నగర్

తెలంగాణ మాథ్స్ ఫోరం హాయత్ నగర్,అబ్దుల్లా పూర్ మెట్ మండల శాఖల ఆధ్వర్యంలో హాయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ కరపత్రాలను హయత్ నగర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ దినేష్,హాయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, టీఎంఎఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్,గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, యాదయ్య, సులోచన, జ్యోతి,నాగ శైలజ వివిధ మండలాల నుంచి విచ్చేసిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ : కేఎల్ఆర్





నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

తన పుట్టిన రోజున తెలంగాణ రాష్ట్రాన్ని బహుమతిగా అందించిన ఘనత సోనియా గాంధీదని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కెఎల్ఆర్ అన్నారు. ఆర్ కె పురం డివిజన్ టెలిఫోన్ కాలనీలో సోమవారం జరిగిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు పీసీసీ. సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన సోనియాగాంధీ చొరవతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే పురం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేణులు హాజరయ్యారు.

సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్ కె పురం డివిజన్ వాసవి కాలనీలో సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షుడు బంధం దామోదర్, ప్రధాన కార్యదర్శి వూటూరి రామ్ కిషన్, టి. శుభకర్ రావు, పివి మనోహర్ రావు, కష్ణమూర్తి, బాలయ్య, లింగుస్వామి గౌడ్, ఎస్. బ్రహ్మనందం, నాగమణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

దిల్ సుఖ్ నగర్ చౌరస్తాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గడ్డి అన్నారం మున్సిపల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, చందర్ యాదవ్, రవీందర్ గడ్డి అన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బద్దుల వేణు గోపాల్ యాదవ్, విజయ్, శ్రీనివాస్ , కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలో పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పి పర్సన్ తీగల అనిత రెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పుట్టగల జగన్, సత్యనారాయణ, ఆంజనేయులు,ఢిల్లీ శ్రీధర్, హమ్మద్ బామ్, సీనియర్ నాయకులు యూసఫ్ పటేల్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, గిరి నాయక్ పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గుడ గ్రామంలో సోమవారం యూత్ కాంగ్రెస్ బాలాపూర్ మండల అధ్యక్షులు పి.రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం



నియోజకవర్గం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డిలు హాజరయ్యారు. కేక్ కట్ చేసి పండ్లు,స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయపల్లి వెంకట్ రెడ్డి,నవ్వారు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బాల్ లింగని జంగయ్య,ప్రతాప్ రెడ్డి, కెంచే నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలిన మహిళలు

నవతెలంగాణ, బడంగ్ పేట్

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 26 బస్సుల్లో భారీ ఎత్తున మహిళా సంఘాల సభ్యులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి,కమిషనర్ సరస్వతిలు జెండాను ఊపి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కార్యాలయ సిబ్బం ది, మహిళా సంఘాల సభ్యులు,అర్ పిలు, ఓబీలు తదితరులు తరలి వెళ్లారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిల అధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి సర్కారుకు చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షులు కౌశెట్టి ప్రసాద్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్‌రావునగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు అజీజ్ లింగస్వామి, పాకాల రాజు, పెద్ది శ్రీనివాస్, పెద్ది నాగరాజు, రాఘవ రెడ్డి, పావని ఉష, మామిడి శ్రీనివాస్, సునీత, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ రావు, బాషా, కాసీం తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను దశలవారీగా అభివృద్ధి పరుస్తా...



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-చర్లపల్లి

ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కాలనీలో రూ.25 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రయినేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

కార్పొరేటర్ పీడీఆర్ మాట్లాడుతూ.. అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు ధర్మారెడ్డి, కుంటి కృష్ణ, ఇస్మాయిల్, ముత్యంరెడ్డి, జమ్మయ్య, వెంకటరెడ్డి, మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫైళ్ల ప్రవీణ్ కుమార్, ఉస్మాన్, సీతాల వీరస్వామి, రఘు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను అమె అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు అందించాలని, ఉప్పల్‌లో డ్రయినేజి సమస్య లేకుండా, శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి, గుల్లపలి నాగరాజ్, కరే శ్రీనివాస్, గౌరిగ ఐలయ్య, టి.బాల్ రెడ్డి, సుదీర్ కుమార్, నర్సింహా గౌడ్, పోచయ్య, నవీన్, హరిబాబు, బాలు క్రాంతి బాబు, రమేష్, వేణు, నర్సింగ్ రావు, మహేందర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ బ్రహ్మోత్సవాలకు మాజీ హెచ్ఎండీఏ కమిషనర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ భాగయత్‌లో నెలకొన్నటువంటి కాలభైరవ బ్రహ్మోత్సవాలు ఈనెల 22, 23 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు పూర్వపు హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీ మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. భగాయత్‌లో హెచ్ఎండీఏ లేఔట్ చేసి ప్లాట్లు కేటాయించే సమయంలో కాలభైరవుడు నెలకొన్నటువంటి స్థలాన్ని కాలభైరవుని దేవాలయానికి విడిచి పెట్టాలని స్థానిక రైతులు కోరారు. దానికి అనుగుణంగా హెచ్ఎండీఏ దేవాలయానికి ఆ స్థలాన్ని విడిచి పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దేవాలయ సేవా సమితి సభ్యులు కంచె మీద శివయ్య ముదిరాజు, శామీర్పేట్ వినోద్ రెడ్డి, కమ్మ లక్ష్మణ్, పూజల ప్రభాకర్, అర్చకులు కన్నయ్య పాల్గొన్నారు.

నాగారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో సాధారణ నిధులు రూ.5 లక్షల 40లతో చేపట్టుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి నాగారం మున్సిపల్ చైర్‌పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమములో వైస్ చైర్‌పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బిజ్జ శ్రీను గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

వినాయక నగర్ వార్డు ఆఫీసులో కాప్రా ఏఎస్‌రావు నగర్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కృష్ణ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ సేవాకార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్ళెం కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. పేదప్రజలకు లయనిజమ్ సేవలను వివరించారు. శిబిరంలో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డా.అనిల్ బృందం కళ్ళ పరీక్షలు, దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ క్లినిక్ డా.దినేష్ బృందం దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ పరీక్షలు, హియర్ జాప్ డాక్టర్లు చెవి పరీక్షలు చేశారు. 117 మంది పాల్గొని అన్ని వైద్యపరీక్షలు పొందారు. 11మంది కళ్ళకు కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు. కాంప్‌లో క్లబ్ అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి, కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సురేష్ కుమార్ మందా, సునీల్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, డివిజన్ ప్రెసిడెంట్ ఓంప్రకాష్ నాయకులు గోపాలకృష్ణ, ఉడతా నారాయణ, శ్రీకాంత్ యాదవ్, జగదీష్ చారి సాయి సురేష్, రాజేష్ స్వామి, సుశీల పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ఎంపీ/నకిలీ వైద్యులపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, పీసీపీఎన్‌డీటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి హెచ్చరించారు. సోమవారం ఆర్ఎంపీ డాక్టర్లతో కలెక్టరేట్‌లోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలు మాత్రమే అందించాలనీ, యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు, నొప్పి నివారణ మందులు వంటివి ఇచ్చే అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆర్ఎంపీలు డాక్టర్ అనే పదాన్ని ఉపయోగించరాదనీ, క్లినిక్స్‌ను "ఫస్ట్ ఎయిడ్ క్లినిక్స్" అనే బోర్డులతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతీయ వైద్య కమిషన్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిర్వహించే తనిఖీలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. గైడ్‌లైన్స్ పాటించకపోతే క్లినిక్స్ మూసేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే ఉపేక్షించబోమనీ, ఆర్ఎంపీలపై అవసరమైతే చట్ట రీత్యా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూస్తామని హెచ్చరించారు.

ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌ను సన్మానించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్‌టీఈపీ, ఎన్‌వీబీడీసీపీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎన్నికయ్యారు. సోమవారం ఎర్రగడ్డలోని రాష్ట్ర టీబీ, శిక్షణ, ప్రదర్శన కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి కలెక్టరేట్‌లో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ ఇది జిల్లా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగానికి గర్వకారణమైన క్షణం అన్నారు. తమ జిల్లా అన్ని అంశాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. అన్ని కార్యక్రమాధికారులు, సిబ్బంది ఇలాంటి పురస్కారాలను తీసుకురావడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీడీ, మినీ హబ్‌లు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, జిల్లా టీకా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కౌశిక్, డాక్టర్ వెంకట్ నరేశ్, ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మంజులారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గంలోకి జి. శ్రీనివాసులు



నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా మూడోవ మహాసభలు డిసెంబర్ 7, 8 తేదీలలో ప్రగతి నగర్ కుత్బుల్లాపూర్‌లోని లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ మహాసభలలో జరిగిన మూడెండ్ల పార్టీ కార్యకలాపాలపై జిల్లా కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను ప్రతినిధి వర్గం చర్చించి, సమీక్షించి రాబోయే మూడెండ్ల కాలానికి సంబంధించి కార్యాచరణ రూపొందిచారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కొరకు దాదాపు 14 అంశాల పైన తీర్మానాలను ఏకగ్రీవంగా మహాసభ ఆమోదించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ 18 మందితో ఎన్నుకోకున్నారు. జిల్లా కార్యదర్శిగా మూడోవసారి పి.సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 7 మందితో జిల్లా కార్యదర్శి వర్గమును ఎన్నుకున్నారు. కాప్రా సర్కిల్ నుండి జి.శ్రీనివాసులును కొత్తగా కార్యదర్శి వర్గ లోనికి తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జి. శీనివాసులు మాట్లాడుతూ.. పార్టీ జిల్లా కమిటీ, జిల్లా నాయకత్వం నాకు అప్పగించిన బాధ్యతలపై విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజా సమస్యల పైన, కార్మిక వర్గ సమస్యల పైన, కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంతరం పోరాటం చేస్తానని, పార్టీ పునాది, విస్తరణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

అధికారంలో ఉన్నప్పుడు అదమరిచి నేడు విమర్శలెందుకు..?



- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్
- ఘటకేసర్ రైల్వే బ్రిడ్జ్ పనులపై ప్రజలను తప్పు దోవా పట్టించేందుకు ప్రతిపక్షాల కుట్ర

నవతెలంగాణ-ఘట్కేసర్

పది ఏండ్లు అధికారంలో ఉండి ప్రజ సమస్యలు పట్టించుకోకుండా మీన వేషాలు వేసి కాలం గడిపిన మల్లారెడ్డి నేడు అధికారం పోగానే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై చౌకబారు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పు దోవా పట్టించే కుట్రలు చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం రైల్వే బ్రిడ్జ్ పనులను మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. నాడు ఎంపీగా, మంత్రిగా పది ఏండ్లు అధికారం వెలగ బెట్టిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఏ ఒక్క రోజు కూడా రైల్వే బ్రిడ్జ్ పనులపై చిత్త శుద్ధితో పని చేయాలేదని నేడు రాష్ట్రంలో అధికారం పోగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అంశంపై ముఖ్యమంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చూశారన్నారు. గత పది ఏండ్ల కాలంలో పనులు ఎందుకు కాలేదో సమాధానం చెప్పే దమ్ము లేని మల్లారెడ్డి నేడు చౌకబారు విమర్శలు చేస్తే ప్రజలు ఉరుకోరని వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు ఈ సమస్యపై ఎందుకు దృష్టి సారించలేదో ప్రజలకు సమాధానం చెప్పాకే దీక్షలకు సంఘీభావం చెప్పాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను డిమాండ్ చేశారు. ఏప్రిల్ వరకు బ్రిడ్జ్ పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై వేధింపులు, బెదిరింపులు వెంటనే అపాలి

- ఆశాలకు రూ.18000 వేతనం ఇవ్వాలి
- ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలి
- సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-ఉప్పల్

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో ఆశా వర్కర్లపై అధికారులు బెదిరింపుల.ు, వేధింపులు మానుకోవాలని, సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ అన్నారు. సోమవారం ఉప్పల్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఆశా వర్కర్లపై వేధింపులు, బెదిరింపులు, ఆపకపోతే డీఎం అండ్ హెచ్‌ఓ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ముందుగానే బకాయి సర్వే డబ్బులు ఇస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు డబ్బులు ఇవ్వకుండా కొత్త సర్వే చేయాలని ఆశలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఆశాలు పని చేయకపోతే ఉద్యోగాలకు రాజీనామా చేయండి, లేకపోతే మీ ఉద్యోగాలు తీసేస్తారు. మీరు భవిష్యత్తులో చాలా ఇబ్బంది పడతారని మెడికల్ ఆఫీసర్లు, కొంతమంది అధికారులు ఆశాలను బెదిరిస్తున్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ చట్టప్రకారమే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని డిసెంబర్ 10న నిర్వహించనుంది. దానికి సంబంధించిన నోటీసు ఇప్పటికే డీఎమ్‌హెచ్‌ఓ ఆఫీస్ వద్ద ఇచ్చామన్నారు. ఇదే నోటీసు మెడికల్ అధికారులకు ఇస్తే వారు తీసుకోవడం లేదన్నారు. డీఎమ్‌హెచ్‌ఓ ఆఫీస్ వద్ద పర్మిషన్ తీసుకురావాలని ఆశాలను బెదిరిస్తూ, లేకపోతే ఉద్యోగాలు నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఆశాలపై బెదిరిస్తున్న మెడికల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ ఉప్పల్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

తప్పులతడకగా ఉన్న ఓటర్ లిస్టును సరి చేయాలి

- చనిపోయిన వారికి ఓట్లు.. బతికున్న వారి ఓట్లు గల్లంతు...
- రైసింగ్ సొసైటీ అధ్యక్షులు కుమ్మరి రాజు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంకి చెందిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షులు కుమ్మరి రాజు సోమవారం మల్కాజిగిరిలోని జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షులు కుమ్మరి రాజు పాల్గొని ప్రతి ఎలక్షన్స్‌లో తప్పులతడకగా ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టుని సరి చేయాలనీ సర్కిల్ డీసీ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ.. ప్రతి ఎలక్షన్స్‌లో తప్పులతడకగా ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్ట్ బాగోతం వివరించడం జరిగిందని, జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ నుంచి మొదలుకొని, ఎమ్మెల్యే సాధారణ ఎలక్షన్స్, ఎంపీ ఎలక్షన్స్‌లో ప్రతిసారి ఒకే రకమైన ఓటర్ లిస్టుని ఎలక్షన్ కమిషనర్ ప్రవేశపెట్టడాన్ని తప్పు పట్టారు. మల్కాజిగిరిలో స్థానికంగా నివసిస్తున్న ఎంతోమంది ఓట్లు గల్లంతయాయని, మరికొంతమందికి అల్వాల్ ఇతర ప్రాంతాల్లో ఓట్లు కేటాయించడం, అదేవిధంగా ఐదు, పది ఏండ్ల కిందట చనిపోయిన వ్యక్తులకు పదేపదే ఓటర్ లిస్టులో ఓట్లు రావడం చూస్తుంటే ప్రతి ఏటా జీహెచ్ఎంసీ అధికారులు, ఎలక్షన్ కమిషన్ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే అంతా ఉత్తదేనా అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో 25 ఏండ్ల వయసు దాటిన ఎంతో మంది యువతి యువకులు ఇంకా ఓటు నమోదు చేసుకోలేదని, అలాంటి వారికి అవగాహన కల్పించి ఓటు నమోదు చేసుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ.. సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ



- నెమలి అనిల్ కుమార్

నవతెలంగాణ-చర్లపల్లి

స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్‌లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశోక్ నగర్‌లో మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జోష్ విక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంతో ఇక్కడి ప్రజలతో సోనియాగాంధీది విడదీయలేని అనుబంధమన్నారు. 60 ఏండ్ల పోరాటాన్ని గౌరవించి.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు విద్యార్థులు సహాయం చేయడం అభినందనీయం





- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృప

నవతెలంగాణ-చర్లపల్లి

విద్యార్థులకు చిన్నప్పటి నుంచి తమ దగ్గర ఉన్న వస్తువులను ఇతరులకు సహాయచేయడంలో ఉన్న గొప్పదనాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పడం గూర్చి షేర్ అండ్ కేర్ కార్యక్రమం నిర్వహించామని కృపా విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృప తెలిపారు. జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్‌లోని ఈసీ నగర్‌లో కృపా విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్‌లో విద్యార్థులకు చిన్నతనం నుండే తమ దగ్గర ఉన్న వస్తువులను, పేదలకు అందజేయడంలో ఉన్న గొప్పతనాన్ని తెలియజేయడం కోసం షేర్ అండ్ కేర్‌లో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల కిరాణా సామాగ్రి, పప్పు, గోధుమపిండి, సబ్బులు, కోల్గేట్, టీ పొడి వంటి వస్తువులను సేకరించి, పీర్స్ అనాథాశ్రమ గృహానికి అందజేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృప తెలిపారు. విరాళాలు ఇవ్వడంలో ఉన్న గొప్పదనాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పడంలో పాఠశాల సిబ్బంది పాత్ర స్పష్టమవుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను బోధిస్తున్నామని అన్నారు. ఇంత పెద్ద విరాళాన్ని సేకరించిన పిల్లలందర్నీ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రీటా, అర్జున్, నాగమణి, ప్రత్యూష, భువనేశ్వరి, శ్రావణి, షీబా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలం కబ్జా'





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధి శ్రీరంగవరం గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మాజీ సర్పంచ్ అమ్మగారి విజయానందా రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలోని వెంకటేశ్వర స్వామి అలయానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులందరూ ముక్తకంఠంతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి 450గజాల స్థలాన్ని గతంలోనే కేటాయించినట్టుగా చెప్పారని గుర్తుచేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గతంలో పునాది సైతం తీసినట్టుగా చెప్పరు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంటును సబ్ రిజిస్టర్ రద్దు చేయాలని కోరారు. వెంటనే రెవెన్యూ అధికారులు, తహశీల్దార్ స్పందించి సదరు కబ్జా నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

14న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు.. కూకట్‌పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లో ఈ నెల 14 వ తేదీన జాతీయ లోక్ ఆదాలతో నిర్వహించడం జరుగుతుందని మండల లీగల్ సర్వీస్ సంస్థ న్యాయ అధికారి మూడవ అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి సోమవారం తెలియజేశారు. ఈ లోక్ అదాలత్ లో 12 బెంచీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులలో.. భార్యా, భర్తల తగాదాలు, 498 ఏ, డీవీసీ, మనీ రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు. ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కేసులు రాజీ మార్గాలలో పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

మన్నె రాజు హౌస్ అరెస్ట్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మెన్ మన్నె రాజును సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. 32 జిల్లాలకు సొసైటీ చైర్మెన్‌లను నియమించకుండా కాలయాపన చేస్తున్న... తెలంగాణ వ్యాప్తంగా చెరువులలో 50 శాతం చేప పిల్లలను కూడా వదలకుండా మత్స్య కారులను మోసం చేస్తున్నారని మన్నె రాజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో.. ముందస్తు హౌస్ అరెస్టు చేసి సూరారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలి



- ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ నాయకులు దేవదానం, పసుల అంజయ్య

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆశ వర్కర్లపై పని భారం తగ్గించి.. అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఈ.దేవదానం, పసుల అంజయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆశాలపై అధికారుల వేధింపులకు నిరసనగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో..షాపూర్ నగర్ సాగర్ హోటల్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నరన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఏడాదిగా సమస్యలు పరిష్కరిస్తారని ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో.. పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. సమ్మెకు వెళ్లడానికి కూడా ఆశ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆశావర్కర్‌లకు రావాల్సిన కరోనా రిస్క్ అలవెన్స్, పీఆర్సీ, లేప్రసీ, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీలు, ఇతర సర్వేలకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలన్నారు. ఇప్పటికీ లెప్రసీ హెచ్ఐవి రోగులను అక్కున చేర్చుకుని వాళ్లకు కావాల్సిన వైద్యాన్ని అందిస్తున్నది ఆశలేనని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆశాలపై పెత్తనం తగ్గించాలని, లేనిపక్షంలో అధికారులు అనధికారికంగా చేస్తున్న వ్యాపారాలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కీలుకాని లక్ష్మణ్, శ్రీనివాస్ ఖలీల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను

అమలు చేయాలి : ఎన్‌పీఆర్‌డీ



- చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు (రూ.6 వేల ఆసర పెన్షన్) అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్. పి.ఆర్.డి) జిల్లా కోశాధికారి జంగిటి మల్లేష్ కోరారు. డిసెంబర్ 10న చలో హైదరాబాద్ వికలాంగుల మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ.. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, సభ్యులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని ఉపన్యాసాలు ఇస్తూ.. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలకులు మర్చిపోయారా ప్రశ్నించారు. పెన్షన్ పెంపులో కాలయాపన చేయడం వికలాంగుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆక్షేపించారు. పెన్షన్ పెంపు నిర్ణయం కోసం 44.44 లక్షల మంది వికలాంగులు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, బ్యాక్ లాగ్ లా పోస్టుల భర్తీ, వికలాంగులకు వర్తింపజేసే చట్టాలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. మేడ్చల్ జిల్లాలోని వికలాంగులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ సభ్యులు పాల్గొన్నారు.

జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో

టీబీఎస్‌ఎఫ్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పలిల్లి జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం (టీబీఎస్‌ఎఫ్) మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో కూకట్‌పల్లి, బాలనగర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎంఈఓ కిషన్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నరేందర్ రెడ్డి, టీబీఎస్‌ఎఫ్ కన్వీనర్లు పి.మల్లారెడ్డి, పి.శ్రీధర్‌లు హాజరయ్యారు. బాలనగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హస్మత్ పేట్, కూకట్‌పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మూసాపేట్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మూసాపేట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంషిగూడ, విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. మండల స్థాయి కుకట్‌పల్లి పోటీలో ప్రథమ స్థానంలో విజేతగా మూసాపేట్ జెడ్‌పీహెచ్‌ఎస్‌కు చెందిన, ఎస్.పూజ, శంషిగూడ జెడ్‌పీహెచ్‌ఎస్‌కు చెందిన కే.హన్సిత్, బాలానగర్ మండల స్థాయిలో హస్మత్ పేట్ జెడ్‌పీహెచ్‌ఎస్‌కు చెందిన పి.రితికలు గెలుపొందారు. వారికి పథకాలు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాథోడ్ శంకర్, శ్రీరంజని, ఉమా వసుంధర, ఆంజిలయ్య పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు, చెరువు పరిసర ప్రాంతాలలో, దోమల బెడద సమస్య పరిష్కారానికై, కార్పొరేటర్, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి, దోమల నివారణ కోసం ఎల్లమ్మ చెరువులో, తిమేపాస్ కెమికల్‌ను డ్రోన్ యంత్రం సహాయంతో పిచ్చకారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు తిమేపాస్ కెమికల్ డ్రోన్ యంత్రం సహాయంతో, పిచికారి చేయడం వలన చెరువులో ఉన్నటువంటి, దోమ గుడ్లు, దోమ పిల్లలు అనగా దోమలు (లార్వ దశలోనే) అరికట్టవచ్చు అన్నారు. కాబట్టి ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి, మన ఇంటి పరిసరాలు, ఇంటి బయట, లోపల ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారైనా నీటి నిల్వలను తనిఖీ చేసుకోవాలన్నారు. నీటి నిల్వల పాత్రలపైన ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలన్నారు. చెత్తను వీధుల్లోనూ, కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట రెడ్డి, రాజు గౌడ్, నరసింహులు, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం చింతల్‌లోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు, సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి.పలువురు కేక్ కట్ చేయించి, బాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లను వారి నివాసాల వద్ద వేరువేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా

మహాసభల్లో పలు తీర్మానాలు ఆమోదం

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన నాయకులు

సీపీఐ(ఎం) నూతన జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాణ-దుండిగల్

సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభలు ముగిసిన సందర్భంగా సీపీఐ(ఎం) నూతన జిల్లా కార్యదర్శి పి.సత్యం ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రగతి నగర్ అంబీర్ చెరువు కాలుష్య నివారణకై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల 10 కిలోమీటర్ల పరిధిలో జనావాసాల్లో మురికి కాలుష్యం, దుర్గంధం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌ను నగరం నలుమూలలకు నాలుగు యార్డులుగా ఏర్పాటుచేసి విభజించాలన్నారు. గ్రేటర్ హైదరా బాద్ పరిధిలో కుటుంబానికి అలాగే 20వేల లీటర్లు నెలకు ఉచితంగా ఇస్తున్నారని.. ఆ పథకం శివారు మున్సిపల్ ప్రాంతాలన్నింటికీ అమలు చేయాలని తెలిపారు. నాలుగు తీర్మానాలను ఆమోదించారు. వీటిపై భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా ఇప్పుడున్న వేతనాలనే జీవో తీసుకువచ్చిందన్నారు. ఆశాలకు ఎన్నికల ముందు రూ.18,000 వేతనం అమలు చేస్తామని, ఇప్పుడు వెనకడుగు వేస్తుందన్నారు. నేడు ఆశాలు రాష్ట్ర వ్యాప్తంగా చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నారని ఈ ధర్నా కార్యక్ర మానికి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆశాలకు కాంగ్రెస్ పార్టీ ఫిక్స్ ఫిక్స్ వేతనంతో పాటు వెహికిల్ ఇస్తామని హామీ తెలిపారు. అంతేకాకుండా ఆశ వర్కర్స్ పై జిల్లా అధికారులు వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే దానికోసం ప్రభుత్వము, అధికారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులను ఐక్యపరిచి పోరాటాల తోనే తిప్పికొడతా మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా కార్మికులకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లపై వేధిం పులు ఆపకపోతే సీపీఐ(ఎం) ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, జి.శ్రీనివాసులు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పారి శ్రామికంగా విస్తరించి ఉన్నదని వేలమంది కార్మికులు పరిశ్రమల్లో పనిచేస్తున్నారన్నారు. వారికి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయట్లేదని, ప్రభుత్వం పట్టనట్లు కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. వలస కార్మికుల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు, మండలి సూచించిన రూ.18 వేలు అమలు చేయకుండా, ప్రస్తుతం ఉన్న వేతనాలనే కనీస వేతనాలుగా జీవో ఇచ్చిందని ఎద్దేవా చేశారు. వెంటనే కనీస వేతన మండలిని ఏర్పాటు చేసి, కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఉత్పత్తి లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేనిపక్షంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.వెంకట్రామయ్య మాట్లాడుతూ నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో మాదిరిగానే కుటుంబానికి 20వేల లీటర్లు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువు దగ్గర నుండి జేఎన్‌టీయూ వరకు రోడ్డు విస్తరణ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ట్రాఫిక్ సమస్యను నివారించి ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చేయాలని తెలిపారు. అంబీర్ చెరువు సుందరి కరణ చేపట్టాలని, ఇక్కడి ప్రజల దోమల సమస్యలు పారిశుద్యం వంటి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి పరిష్కరించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. మహాసభలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు, మాదకద్రవ్యాల మాఫియాను సమూలంగా నియంత్రించి భవిష్యత్ తరాల యువత విద్యార్థుల జీవితాలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. మహాసభలో నూతన కార్యదర్శి వర్గంగా కే.రవి, జె.చంద్రశేఖర్, అశోక్, వినోద, రాజశేఖర్, జి.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. నూతన జిల్లా కమిటీగా ఎన్నికైన వారిలో ఆర్ సంతోష్, బి.వెంకటరామయ్య, ఆర్.వరప్రసాద్, కీలుకానీ.లక్ష్మణ్, ఎంపీ నరేష్, ఏం.శంకర్, లింగస్వామి, ఎన్.సబిత, జే.వెంకన్న, జీ లక్ష్మణ్, ఎస్.శ్రీనివాస్ నూతనంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు సీపీఐ(ఎం) బాచుపల్లి మండల నాయకులు ఎం.చంద్రశేఖర్, బాల వెంకటేశ్వర్లు, మల్లయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా

ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక..



నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్ ఈనెల7న సీపీఐ(ఎం) జిల్లా 3 మహాసభలు లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా మహాసభలలో 14 అంశాలపైన తీర్మానాలు ఆమోదం పొందినట్లు తెలిపారు. అనంతరం నూతన కార్యదర్శివర్గం, జిల్లా కమిటీ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ మేరకు బాలానగర్ మండల పరిధి నుంచి ఐలాపురం రాజశేఖర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యులతో జిల్లా కార్యదర్శివర్గం ఎన్నిక కాగా.. జిల్లా కార్యదర్శిగా పి.సత్యం, కార్యదర్శి వర్గ సభ్యులుగా కోమటి రవి, జె.చంద్రశేఖర్, ఎం.వినోద, ఏ.అశోక్, జి. శ్రీనివాసులు, ఐ.రాజశేఖర్ జిల్లా కమిటీతో ప్రకటించారు. 18 మందితో జిల్లా కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికను బాధ్యతలు అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిస్తూ.. ప్రజా, కార్మిక పోరాటాలకు నిర్వహిస్తామన్నారు. 14 అంశాలు ఆమోదం పొందిన తీర్మానాలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. బాలానగర్ పరిధిలోని శోభన బస్ స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, కెమికల్ నాళాలను అండర్ డ్రయినేజీ నాళాలుగా ఏర్పాటు చేయాలని జిల్లా మహాసభల్లో తీర్మానాలు చేశారు. ఆయా తీర్మానాలపై సమ స్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు.

గుణాత్మకమైన విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యం





- మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు ఆర్.ఎస్.కె. పాఠశాల చైర్మెన్,కరస్పాండెంట్ కే.రామేశ్వర్ రెడ్డి
- వర్చువల్ రియాలిటీ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులకు గుణాత్మక విద్యాప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు ఆర్.ఎస్.కే పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ కే.రామేశ్వర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లోని బాపునగర్‌లోగల ఆర్.ఎస్.కే. హైస్కూల్లో ఐ.కే.ల్యాబ్స్ ప్రయివేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందించేందుకు ఆధునిక వర్చువల్ రియాలిటీ ల్యాబ్ (వి.ఆర్)ను సోమవారం ప్రారంభించి, విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినూత్న కార్యక్రమం శాస్త్రీయ అంశాలపై లోతైన అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులువి.ఆర్ సాంకేతికతను ఉపయోగించి మొక్కల కణాలు, గుండె పని చేసే విధానాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం పొందారు. ఐ.కే ల్యాబ్స్ ప్రయివేట్ లిమిటెడ్‌తో ఈ భాగస్వామ్యం ద్వారా టెక్నాలజీని విద్యలో సమ్మేళనం చేయడంలో.. తమ పాఠశాల ముందడుగు వేసి విద్యా ప్రమాణాలను మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.అరుణ రెడ్డి ఉపాధ్యాయులు, ఐ.కే.ల్యాబ్స్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 76 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 76 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

తరుణి ఎత్నిక్ ఫ్యాషన్ షో



నవతెలంగాణ-సిటీబ్యూరో

తరుణి వారు నిర్వహించిన తరుణి ఎత్నిక్ ఫ్యాషన్ షో కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్‌లో ఆర్యన్ ఏజె ఈవెంట్స్ సంయుక్తంగా నిర్వహించారు. ఫ్యాషన్‌లో ప్రసిద్ధి చెందిన తరుణి, ప్రత్యేక ఫ్యాషన్ షోలో లేటెస్ట్ బ్రైడల్ కలెక్షన్స్ లాంచ్‌తో పాటు చక్కదనం, సంప్రదాయం, కాలాతీత సౌందర్యంతో మరపురాని సాయంత్రాన్ని నిర్వహించింది. ఈ ఫ్యాషన్ వాక్ ఆర్యన్ ఏజె మోడల్స్‌తో తరుణి అత్యు త్తమ సేకరణలను ప్రదర్శించింది. భారతీయ ఎత్నిక్ వేర్ గొప్ప, శక్తివంతమైన ప్రపంచంలోని దశ్య ప్రయాణంలో అతిథులను తీసుకువెళ్లింది. బహుళ రౌండ్‌లను కలిగి ఉన్న ఈ ప్రదర్శన, సంక్లిష్టమైన లెహంగా, చీరలు, అనార్కలీ, ఆధునిక సొబగులతో వారసత్వాన్ని అప్రయత్నంగా మిళి తం చేసే పండుగ బృందాలతో సహా బ్రాండ్ నైపుణ్యాన్ని హైలైట్ చేసింది. సంప్రదాయం, ఆధునికత వేడుక తరుణి ఫ్యాషన్ షో భారతీయ మహిళలకు నివాళులర్పిం చింది. సాంప్రదాయ పద్ధతుల ప్రామాణికతను సమకాలీన ఛా యాచిత్రాలతో సజావుగా మిళితం చేసింది.ప్రతి వస్త్రం ఒక ప్రత్యేకమైన కథను చెప్పింది, మన సాంస్కతిక వారసత్వం గాంభీర్యంతో పాతుకుపోయిన ప్పుడు ఆధునిక మహిళ అం దం, విశ్వాసాన్ని బయటకు తీసుకురావడానికి రూపొందిం చబడింది. సంపన్నమైన పెండ్లి దుస్తుల నుండి శుద్ధి చేసిన పండుగ సేకరణల వరకు, ప్రదర్శనలో ప్రతి సందర్భంలో నూ విభిన్న శైలులు ఉన్నాయి, సంప్రదాయ ఫ్యాషన్ ప్రేమికులను ఆకర్షిస్తాయి, మరపురాని జ్ఞాపకాలు సృష్టిస్తోందని తరుణి మార్కెటింగ్ మేనేజర్ ఊర్వశి కింగ్రని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, కూకట్‌పల్లి డివిజన్‌లలోని సమస్యల పరిష్కారానికై, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో.. శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి ఎం.రవి కుమార్ యాదవ్‌తో కలిసి, కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో కమిషనర్‌కు, నాలుగు డివిజన్‌లలో నెలకొన్న ప్రజా సమస్యపై కుక్కల బెడద, దోమల బెడద, డ్రయినేజీ సమస్య, రోడ్ల సమస్యలు, వెంటనే పరిష్కరించాలని కోరుతూ, వినతి పత్రం అందజేశారు. పై సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కావున సమస్యల రహితంగా డివిజన్‌లను తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు ఎల్ నరేందర్ రెడ్డి, నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ మణి భూషణ్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రామరాజు, జిల్లా బీజేవైఎం నాయకులు అరుణ్, కుమార్ యాదవ్, జిల్లా బీజేపీ సెక్రటరీ స్రవంతి, డివిజన్ అధ్యక్షులు డి.నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, గోపాలరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓయూ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రొ. శ్రీను నాయక్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రొ. శ్రీను నాయక్ నియమితులయ్యారు. సోమవారం ఓయూ వీసీ ప్రొ. కుమార్ చేతుల మీదుగా వారు నియామకపత్రం అందుకున్నారు.ప్రొ. శ్రీను నాయక్ గతంలో పలు పదవులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ. రమేష్ కుమార్ పాల్గొన్నారు.

విదేశీ విద్య నిధి పథకానికి నిధులు విడుదల చేయాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన బీసీ నేత లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించి ప్రవేశపెట్టిన మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి నిధులు విడుదల చేయకపోవడంతో విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకో వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలవుతుందన్న ఆశతో విద్యా ర్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ విదేశాల్లో తమ పిల్లలను వివిధ కోర్సుల్లో విదేశీ విద్యాలయాల్లో చేర్పించారని, రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాథ శాఖగా మారిందని ధ్వజమెత్తారు. బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్య ధోరణితో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని లేఖలో పేర్కొన్నారు.

సీఎం సార్ న్యాయం చేయండి

- బాధిత 23 కుటుంబాలు



నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రజా పాలన ప్రభుత్వంలో సామాన్యులకు న్యాయం చేయండంటూ సంవత్సరకాలం నుంచి తిరుగుతున్న తమకు సీఎం రేవంత్ రెడ్డి సారే న్యాయం చేయాలని, రోడ్డు విస్తరణ పేరుతో తమ జీవితాలను రోడ్డుపాలు చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధిత 23 కుటుంబాలు విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎం.బి. కృష్ణుడు,డబ్ల్యూ వి, జ్ఞానేశ్వర్, డబ్ల్యూ డి,ఆనంద్, ఎం వసంత్ కుమార్,ఎం.సువర్ణ ఎం.పద్మావతిలు మాట్లాడారు. డిసెంబర్ నెలలో ముషీరాబాద్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర బస్తీ దళిత వాడలో సుమారు 23 నివాసాల్లో ఐదు నివాసాలు పట్టా కలిగి ఉన్నాయన్నారు. కొందరు న్యాయవాదులు ప్రయివేటు నిర్మాణ సంస్థలతో కుమ్మక్కై, తెల్ల కాగితాలపై సంతకాలు పెట్టుకుని ఇక్కడ చేపట్టే బహుళ అంతస్తుల నిర్మాణాలతో మీకు ఎటువంటి సమస్యలు ఉండవనీ మంచినీరు మురుగునీరు పైప్ లైన్ పనులు జరుగుతాయంటూ 60 ఫీట్ల రహదారిని ఆ నిర్మాణ సంస్థల కోసం పూర్తి చేయించి జనవరి 29, 2024 లో కూల్చివేతలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో సంవత్సర కాలంలో ప్రజా వాణిలో ఇప్పటివరకు ఐదు నుంచి ఆరు సార్లు ఫిర్యాదులు చేశామని తెలిపారు. ఇప్పటికే ఐదుగురు మత్యువాత పడ్డారని తమకు న్యాయం చేయకపోతే ఆత్మ బలిదానులకు సిద్ధమైతామని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు.



- ఉద్యమ ఉస్మానియాలో ముక్కోణపు సభలు
- తగ్గేదే లే అంటూ ముమ్మరంగా సభల సక్సెస్‌కు ఏర్పాట్లు

ఓయూ కాంగ్రెస్‌లో కల్లోలం

నవతెలంగాణ-ఓయూ

జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ,జిల్లా ,నియోజకవర్గం, మండల స్థాయి ఏ స్థాయిలో అయిన వర్గ రాజకీయాలకు పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ. వాటికి తాము ఎం తక్కువా ? కాదంటు ముందుకు పోతున్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంగ్రెస్ విద్యార్థి నాయకులు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోటా పోటీగా సభలు, సమావేశాలు లాంటి కార్యక్రమాలు చేసేందుకు సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉద్యమ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ముక్కోణపు సభలు (3 సభలు) జరగనుండడం గమనార్హం.

ఉస్మానియాలో ముక్కోణపు సమరం

తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేత ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కోటూరి మానవతారాయ్ పర్యవేక్షణలో రెడ్డి శ్రీనివాస్, బి.నాగరాజు గౌడ్, ఎం.సుధాకర్, బి.నగేష్, పి.నాగరాజులు డిసెంబర్ 12న సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ఓయూలో రాష్ట్ర స్థాయి తెలుగు వ్యాస రచన పోటీలను ఓయూ ఆర్ట్స్ కళాశాల నిర్వహించనున్నారు. దీనికి 10,000 , 5,000 ,3,000 రూపాయల 3 బహుమతులు అందజేయనున్నారు. ఇక వీరి ఆధ్వర్యంలో "విద్యార్థి నిరుద్యోగ కతజ్ఞత సభ డిసెంబర్ 18న సాయంత్రం 5 గంటలకు ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించనున్నారు.

ఇదిలా ఉండగా ఉద్యోగాలు భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేసినందుకు కృతజ్ఞతగా టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పీహెచ్‌డీ విద్యార్థి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బహిరంగ సభను నిర్వహించనున్నారు.

ఇక టీపీసీసీ నేత కొప్పుల ప్రతాప్ రెడ్డి, రవి, రమేష్ ,లెనిన్, ఆంజనేయులు గౌడ్, ఇతర కాంగ్రెస్ విద్యార్థుల ఆధ్వర్యంలో "ప్రజాపాలన విద్యార్థి విజయోత్సవ సభను డిసెంబర్ 29న సాయంత్రం ఐదు గంటలకు ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించనున్నారు.

ఇలా వేరు వేరుగా ఎవరికి వారే యమునా తీరే లా సభలు ఏర్పాటు చేస్తున్న వేళా ఇటు ఓయూలో ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలో నేతల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఒకే యూనివర్సిటీలో ఒకే పార్టీలో ఇన్ని వర్గాలా? ఇన్ని సభలా? అవి మూడు కూడా ఆర్ట్స్ కళాశాల ఆవరణలోనేనా ? అంటు విస్తుపోతున్నారు. సమన్వయం చేసేందుకు కాంగ్రెస్ నేతలు కానీ, టీపీసీసీ కానీ, పార్టీ క్రమశిక్షణ సంఘం కానీ వీరిని ఐక్యం చేయక పోగ కనీసం పిలిచి మాట్లాడక పోవడం శోచనీయం అని పలువురు అంటున్నారు.

'అందరు మా వారేగా ఆవిష్కరిద్దాం..'

ఇక ఈ సభలకు సంబంధించి సభల నిర్వాహకులు గత కొన్ని రోజుల నుండి మంత్రులు, చైర్మెన్‌లు, టీపీసీసీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీల వద్దకు వెళ్లి వారి వారి సభలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేస్తూ సభకు రావాలని ఆహ్వానిస్తున్నారు. ఇక పార్టీ నేతలు సానుభూతి పరులు సహితం అందరూ తమ పార్టీ వారేగా అంటు ప్రోత్సాహిస్తు గత్యంతరం లేక పోస్టర్స్ విడుదల చేయడం చర్చనియాంశంగా మారింది. ఇదిలా ఉండగా సభల సక్సెస్ కోసం నిర్వాహకులు ఇటు విద్యార్థుల, నిరుద్యోగుల సమీకరణ, అతిథుల నిర్వాహణలతో పాటుగా ఆర్థిక వనరుల అన్వేషణలో పడ్డారు. పోటా పోటీగా సభలు విజయవంతం చేసేందుకు సహాయ శక్తుల సన్నాహాలు ముమ్మరంగా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఈ సభలు విజయవంతం చేసి రానున్న నామినేటెడ్ పోస్టుల భర్తీలలో స్థానానికి, ఇక పార్టీలో గుర్తింపు కోసం విద్యార్థి నేతలు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. మరొవైపు యూనివర్సిటీ అధికారులు ఈ సభలకు అనుమతులు ఇస్తారా..? లేదా వేచి చూడాల్సిందే. ఇక ఈ సభలను అడ్డుకొని తిరుతాం అంటు బీఆర్ఎస్‌వీ విద్యార్థులు ఇప్పటికే హెచ్చరించడం కొస మెరుపు.

చేనేతకారుల బీమా పొదుపునకు ప్రభుత్వం కృషి

- ఐఏఎస్ శైలజా రామయ్యార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణా చేనేతకారులకు పొదుపు, బీమాతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వారి ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను చేస్తూ వారి అభ్యున్నతికి కషి చేస్తున్నామని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. శ్రీనగరాకాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు. సిల్క్ ఎగ్జిబిషన్‌లో చేనేత కళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ సిల్క్ గ్యాలరీలో నాణ్యమైన పట్టు, కాటన్ వస్త్రాలు లభిస్తాయని, దేశంలోని అన్ని ప్రాంతాల చేనేతకారులను ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ లను ప్రశంసించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులు ఈ ఎగ్జిబిషన్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని, దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు పాల్గొంటున్నారని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమార్ తెలిపారు. 80 స్టాల్స్ ఏర్పాటుచేశామన్నారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి, పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నారాయణ్ పేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన. అరుదైన చీరలతో స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 15వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్, డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, హ్యాపీ శ్రీదేవి, ఎడ్యూ ఎంటర్ ప్రినర్ వై. శైలజా పాల్గొన్నారు.

చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలి

- మాజీ చీఫ్ అడిషనల్ సెక్రటరీ అజయ్ మిశ్రా, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



నవతెలంగాణ - బంజారాహిల్స్

అవినీతిపై ప్రశ్నించడం ప్రతీ పౌరుని హక్కని.. అందరూ చట్టాలు,హక్కులపై అవగాహన పెంచుకోవాలని మాజీ చీఫ్ అడిషనల్ సెక్రటరీ అజయ్ మిశ్రా, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. గత 14 సంవత్సరాలుగా అవినీతిపై ఎన్నో రకాల కార్యక్రమాలు చేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి వారు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అజయ్ మిశ్రా మాట్లాడుతూ "దేశంలో అవినీతి రూపుమాపడానికి ప్రపంచవ్యాప్తంగా అవినీతి వ్యతిరేక దినం 2003లో ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా అవినీతిని నిర్మూలించడానికి యువతకు అవగహన, ప్రజల్లో చైతన్యం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అవినీతిని రూపుమాపితేనే ప్రతి సామాన్యుడి జీవితం ఆనందంగా సమస్యలు లేకుండా ఉంటుంది. ముఖ్యంగా యువత హక్కులపై అవగాహన పెంచుకొని ప్రశ్నించే విధానాన్ని అలవాటు చేసుకోవాలి" అని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. "ఒక మంచి మార్పు కోసం మొదటగా కొద్దిమందే కదం తొక్కుతారని, మంచి ఆలోచనలతో మొదలయ్యే ఏ ఉద్యమమైనా రోజురోజుకు యువతలో, ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థతో ఇలాంటి అవగా హన కార్యక్రమాలు చేయడం మంచి పరిణామమన్నారు. యువత కూడా సమాజంలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ముందుకు సాగాలన్నారు. ఈ అవినీతి వ్యతిరేక వాక్‌లో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బందం కొన్నె దేవేందర్, కొమటి రమేశ్ బాబు, జి. హరిప్రకాశ్, జొగినిపల్లి సతీష్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, పాశిగంటి వంశీకష్ణ పాల్గొన్నారు. అవినీతి అంతమే, మా పంతం అంటూ ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థుల నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా ర్యాలీలో భాగస్వాములు అయ్యారు.

పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి


- అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి, కదిరివన్
- ప్రజావాణికి 490 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వచ్చే సోమవారంలోగా పరిష్కారం కావాలని హైదరాబాద్ జిల్లా అధికారులను అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి, కదిరివన్ ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 490 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను వచ్చే సోమవారం లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్జీదారుల నుండి అర్జీలను అదనపు కలెక్టర్లు కదిరవన్, ముకుంద రెడ్డి లు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 490 దరఖాస్తులు రాగా గృహ నిర్మాణ శాఖ కు 419, పెన్షన్లు 34, జిల్లా విద్యాశాఖ 5, డి ఎస్ ఓ 8, జిల్లా సంక్షేమ శాఖలు 4, ఇతరములు 20 దరఖాస్తులు వచ్చినవని వారు తెలిపారు. ప్రజవాణి కి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు జి ఆశన్న, ఆర్.కోటజీ, ఇలియాజ్ అహ్మద్, శ్రీరామ్,ఆర్. రోహిణి,అపర్ణ, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన వర్గీకరించాలి'



నవతెలంగాణ-ఓయూ

పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం టీవీ నరసింహా మాదిగ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఎస్సీల లోని అన్ని కులాలకు న్యాయం చేకూరాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరిచారని తెలిపారు. కానీ 75 ఏండ్లుగా ఎస్సీ రిజర్వేషన్లు తెలుగు నేల మీద కేవలం ఒక్క కులానికే పరిమితం అయ్యాయని అన్నారు. జనాభా శాతాన్ని మించి రిజర్వేషన్లను పొందడం వల్ల ఒక్క మాల సామాజిక వర్గమే అన్ని రంగాల్లో లబ్ధి పొందిందని అన్నారు.జనాభాకు తగినట్టుగా రిజర్వేషన్లు లభించని మాదిగ, ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అందువల్ల ఎస్సీ రిజర్వేషన్లలో కూడా వర్గీకరణ చేయాలని మంద కష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితంగానే సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన వర్గీకరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణను పరిష్కారం చేసుకొని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి మాదిగ , ఎంఎస్‌పీ రాష్ట్ర కో-ఆడినేటర్ ఈ,వెంకట్ స్వామి మాదిగ, ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిది డప్పు మల్లికార్జున్ మాదిగ పాల్గొన్నారు.

ఓయూలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ విద్యార్థి నాయకుడు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో సోమవారం ఓయూలో సోనియా గాంధీ జన్మదినం, కాంగ్రెస్ ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డా. రియాజ్ మాట్లాడుతూ. తెలంగాణకి ఘనమైన చరిత్ర గలదన్నారు. ఎంతో సహజ సంపద, వనరులు తెలంగాణ ప్రాంత ప్రజలకే చెందాలని పోరాడిన మేధావులు, విద్యార్థులు, ఎంతోమంది అమరవీరుల త్యాగాలను గుర్తించి, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు. సోనియా గాంధీ త్యాగాల గురించి, స్వరాష్ట్ర ఏర్పాటు నేపథ్యం గురించి విద్యార్థులు తెలుసుకొని భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందన్నారు.ప్రజా పాలన అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థి, నిరుద్యోగులు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పేపర్ లీకేజీల పై , నిరుద్యోగ సమస్యపై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ తనతో పాటు కలిసి పోరాడారని గుర్తు చేశాడు.విశిష్ట అతిథిగా విచ్చేసిన ఇందిరా శక్తి అభియాన్ నేషనల్ కో ఆర్డినేటర్ డా. సల్ల సౌజన్య మాట్లాడుతూ. నియంతత్వ కేసీఆర్ కుటుంబ పాలన దించుటలో యూనివర్సిటీ విద్యార్థులు ప్రత్యేకంగా ఓయూ విద్యార్థుల పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థినీలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు పనిచేస్తున్న ఇంద్ర శక్తి అభియాన్ మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. వలిగొండ నరసింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది ప్రజా పరిపాలన విద్యార్థి నిరుద్యోగులకు భరోసానిచ్చిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు కుహన మేధావులు వ్యతిరేకించడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు వెంకట్ ముదిరాజ్, నందు, శంకర్ యాదవ్, అభిలాష్, సురేష్ యాదవ్, ప్రవీణ్ నాయక్, అనిల్ గౌడ్, రిత్విక్ నాయక్, సంజీవ్ ,సతీష్, మామిడాల రవి కుమార్, అంజి, రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూలో కొత్త జూనియర్ అసిస్టెంట్‌లు..

నవతెలంగాణ-ఓయూ

ఓయూకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 375 మంది జూనియర్ అసిస్టెంట్స్‌ను కేటాయించిన సంగతి తెలిసిందే. సోమవారం వరకు సుమారు 150 మంది రిజిస్ట్రార్‌కు జాయినిం గ్ రిపోర్ట్ సమర్పించారు. ఈ మేరకు సుమారు వంద మందికి ఇంటర్నల్ అపాయింట్మెంట్ ఆర్డర్స్‌ను ఓయూ జాయింట్ రిజిస్ట్రార్ ఎం. శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఓయూ అధికారులతో పాటుగా ,ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ , శంకర్ నాయక్,రాకేష్ , అశోక్ కుమార్, యూసఫ్..



దళిత జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతమ్ అన్నారు. దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం చైర్మెన్ వారి కార్యాలయంలో దళిత జర్నలిస్టలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు కృషి చేయాలని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్‌లు మాట్లాడుతూ... రాష్ట్ర సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిసస్ట్ ఫోరం సభ్యులు జర్నలిస్టులు మధు, జగదీశ్వర్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను వెంగళరావునగర్ డివిజన్‌లోని కృష్ణ కాంత్ పార్కు వద్ద కేక్ కటింగ్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులు మొహమ్మద్ అజారుద్దీన్ కుమారుడు, పార్టీ నాయకులు, మొహమ్మద్ అసద్, కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజవర్గ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ వివిధ హోదాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏడు డివిజన్ల కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

బోరబండలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బోరబండ బస్ స్టాప్ సెంటర్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కార్పొరేటర్ బాబా పసివుద్దీన్, స్థానిక మహిళలతో కలిసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినయకరావు నగర్ బస్తీ అధ్యక్షులు అనంద్, చెట్టి దేవెందర్, బాలరాజ్ గౌడ్, ఐజాజ్ బేగ్, గోగుల్ల వెంకటేశ్,మహేందర్ గౌడ్, శంకర్ ముదిరాజ్, వెంకట రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మధ్య సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ఎల్లారెడ్డి కూడా గవర్నమెంట్ స్కూల్ పిల్లల, అంగన్‌వాడి పిల్లల మధ్య ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరి నాగ శేషు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత ఏఎంసీ వైస్ చైర్మెన్ మేడ్చల విట్టల్ నాయక్, డైరెక్టర పూర్ణ యాదవ్, కొబారి నాగరాజు, రాకేష్ యాదవ్, తనీరి శ్రీహరి, ఓబీసీ చైర్మెన్ జగదీష్ ముదిరాజు, శ్రీధర్ రెడ్డి, యు.వినోద్, సతీష్ యాదవ్, షాబుద్దీన్, మల్లారెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

స్కైవాక్ నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- స్వల్ప గాయాలు



నవతెలంగాణ-ఉప్పల్

స్కైవాక్ పై నుంచి దూకి ఒక వ్యక్తి, ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సంగారెడ్డి జిల్లాకు చెందిన ఫ్రాన్సిస్ ఉప్పల్ రింగ్‌రోడ్‌లోని స్కైవాక్‌పై నుంచి ట్రాఫిక్ పోలీస్ బూత్ గొడుగుపై దూకడంతో అతనికి స్వల్ప గాయాలైనట్టు తెలిపారు. స్థానికుల సమాచారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్వల్ప గాయాలు అయినట్టు తెలిపారు. పోలీసులు సదరు వ్యక్తిని విచారించగా మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో, సరైన సమాధానం తెలపడం లేదని పోలీసులు తెలిపారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు













నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం మూఢుచింతలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజలు ఆకాంక్షను గౌరవించి స్వరాష్ట్ర కల సాకారం చేసిన మహనీయురాలు సోనియమ్మ, మిమ్మల్ని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరువరు చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో లికించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోనె మాహెందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, సీనియర్ నాయకులు అనంత రెడ్డి, బండి జగ్గనాథం, జైపాల్ రెడ్డి, వెణుగోపాల్ రావు, వెంకట్రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింహ్మాలు, మర్యాల వీరేశం గుప్త, క్రిష్ణ, బాలరాం రెడ్డి, బి.వెంకటేష్, బాల్ నర్సింహ, విష్ణు గౌడ్, లక్ష్మారెడ్డి, శశిధర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ, దమ్మాయిగూడా మున్సిపాలిటీ పరిధిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగారంలో సోనియాగాంధీ చిత్రపటం ముందు కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో బలిదానాలు చేసుకున్న తర్వాత ఇక మరెవ్వరూ ప్రాణాలు తీసుకోకూడదని తెలంగాణ రాష్ట్రాన్ని సోనియామ్మ ఇచ్చిందన్నారు. కాబట్టి సోనియాగాంధీని మార్చిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీర్యాల లో....

60 ఏండ్ల తెలంగాణ కల సహకారం చేసిన సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బర్లపాటి అరవింద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తులవేణు కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, కీసర మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి అఖిలేష్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి మధు, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ శ్రీనుముదిరాజ్, బక్కని నర్సింగ్ రావు మంకీ రాజు మాజీ సర్పంచ్ ధర్మేందర్, సుమన్ రెడ్డి, శశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఘట్కేసర్

చౌదరిగుడా ప్రభుత్వ పాఠశాలలో గ్రామశాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా ద్యార్థులకు పనులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నర్సింగరావు భూజిరెడ్డి సుధాగోని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జవహర్‌నగర్

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జయంతి పురస్కరించుకొని బాలాజీ నగర్ చౌరస్తాలో బారి కేకను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు, బింగి లావణ్య సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, క్రిష్ణ గౌడ్, శ్రీనివాస్, రాజు యాదవ్, భాస్కర్, సాయి కృష్ణ, మహిళా నాయకురాలు అనంతలక్ష్మి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

గాంధీ భవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతమ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు అచ్యుత్ రమేష్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ యథాకుల ప్రమోద్, సుదేష్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ అధ్యక్షులు పెంటయ్య, బర్రె రాజు కుమార్, జల్లా శివ సాయి ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చర్లపల్లి

60 ఏండ్ల పోరాటాన్ని గౌరవించి.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్ని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని కొనియాడారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల తలరాత, 60 ఏండ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం.. రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం ఎన్ని అడ్డంకులు వచ్చినా, రాజకీయంగా ఇంకొక ప్రాంతంలో మనుగడ ప్రశ్నర్థకమైన, ఆలోచించలేదు. తెలంగాణ చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో లిఖితం.. స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం మీ సొంతం..తెలంగాణ తల్లి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీతారాం రెడ్డి, సింగిరెడ్డి వెంకటరెడ్డి, గోపాల్ యాదవ్, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల స్థాయిలో బయోలాజికల్ సైన్స్ టెస్ట్



నవతెలంగాణ-శామీర్ పేట్

తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో రెండు మండలాల నుంచి వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొనగా శామీర్ పేట మండలంలో ఇంగ్లీష్ మీడియంలో దేవరయాంజల్ హై స్కూల్ విద్యార్థిని ఏ జోష్ణవి మొదటిస్థానం, తూముకుంట హై స్కూల్ విద్యార్థిని ప్రవల్లిక రెండవస్థానం, తెలుగు మీడియం విభాగంలో పొన్నాల స్కూల్ విద్యార్థిని ఎం.హారిక మొదటి స్థానం, తుంకుంట జడ్పీ స్కూల్ విద్యార్థిని డి.అనుష్క రెండవ స్థానంలో నిలిచారు. అదేవిధంగా మూడు చింతలపల్లి మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో కొల్తూరు జడ్పీ స్కూల్ విద్యార్థినిలు కె.అర్చన మొదటి స్థానం, సానియా రెండవ స్థానంలో నిలవగా తెలుగు మీడియం విభాగంలో కొల్తూరు జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులు సత్య శ్రీ, సోనీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు.

విజేతలకు ప్రశంస పత్రాలు ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీఅన్నపూర్ణ, బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ నాయక్, మండల కన్వీనర్ శ్రీమతి వనజ, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికైన

కే.సత్యవేణిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ ఫోర్‌లో ఎంపికై ఉద్యోగం సాధించిన కే.సత్యవేణిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శాలువతో సత్కరించి అభినందిం చారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ చెందిన ఉమామహేశ్వర రావు కూతురు కే.సత్యవేణి పుట్టుకతో వికలాంగురాలు పాక్షిక కంటి చూపు ఉన్న, చిన్నప్పటి నుంచి పాఠశాలలకు వెళ్లి చదువు కోకపోయినా ఏడవ తరగతి, పదో తరగతి, డిగ్రీ వరకు సహాయకులతో పరీక్షలు రాసి ఉత్తీర్ణుల య్యారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్‌ఫోర్ పరీక్షలో విజయం సాధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. సోమవారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి వచ్చిన మాజీ మైనంపల్లి హనుమంతరావును ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ సత్యమూర్తితో కలిసి కే.సత్యవేణిని కలిశారు. ఈ సందర్భంగా అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏడాది పరిపాలనలోనే సుమారు 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని ముందు ఇంకా ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, సత్యవేణి ఎందరో మహిళా అభ్యర్థులకు స్ఫూర్తిదాయకమైనదని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, వేముల శ్రీనివాస్, బ్రహ్మయ్య, రాము, రోజా, సచిన్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లోని బేతేసడా హౌస్ అఫ్ ప్రేయర్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ గొస్పెల్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎబినేజర్, బీదర్ దేవదాసు, జాషువ, స్థానిక నాయకులు పిఆర్ ప్రవీణ్, శ్రీనివాస్ రావు, రాపోలు శ్రీనివాస్, యాధి తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-చర్లపల్లి**



పూడూరులో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధి పూడూరు గ్రామంలోని పరిహార నందన అయ్యప్ప స్వామి ఆలయంలో 18వ మహా పడిపూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్.మల్లారెడ్డి, రాజేశ్వర్, మాదవచారి గురుస్వాముల ఆధ్వర్యంలో 18వ ఏటా శబరియాత్ర చేస్తున్న పుట్నాల శోభన్ బాబు, నిమ్మల కిశోర్ గురుస్వాములు అర్చకుడు వెంకటేష్ శర్మ మంత్రోచ్ఛరణల నడుమ మణికంఠుడికి ఘనంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేశ్వర్ గురుస్వామివారికి మంత్ర దండం అందజేసి గురోపదేశం చేశారు. అనంతరం శోభన్ బాబు, కిశోర్ గురుస్వాములు మహాపడి వెలిగించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొనడంతో అయ్యప్ప నామస్మరణ, శరణుఘోషలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా గురుస్వాములను సన్మానించారు. పడిపూజలో ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి, గురుస్వాములు మదుసుదన్, రాములు, శశికుమార్, హన్మంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, జనార్ధన్ యాదవ్, గోపాల్ యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,This is **NYATHRI JYOTHI, D/O. NYATHRI NARENDER**, H/No.14-22 Srinivas Nagar colony,Gajula ramaram Road, Quthbullapur mandal, Medchal Malkajgiri District.After my marriage my name has been changed as **MUTHYAPAGA SUSHMA W/O. MUTHYAPAGA SUDHARSHAN.**From here onwards my name is called as **MUTHYAPAGA SUSHMA**. This is information to all

IN THE COURT OF Ist ADDITIONAL SENIOR CIVIL JUDGE (FTC): MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI:

I.A.NO.237 OF 2023.
IN
O.S.NO. 2523 OF 2009.

Between :-
Smt.K.SESHIKALA, W/o. K.MALLESH, Age 54 years, Housewife, R/o.12-11-1352/4, Boudhanagar, Warasiguda, Secunderabad.
...PETITIONER/PLAINTIFF.
AND
GANAPATHI RAO KAMBLE (Died Per L.R.s) Respondent No.5. & OTHERS.
...Respondents No.1 to 5/ Defendants No.1 to 4/ Proposed Defendant No.5

TO:-
Smt.SWAPNA KAMBLE W/o. Late.Ashok Kamble, Aged 67 yrs, Occ:Housewife, R/o.H.No.12-14-176, Vinobha Nagar, Lalapet, Secunderabad - 500 017.
...RESPONDENT No.5 Proposed Defendant No.5.

Take Notice that Petitioner/ Plaintiff got filed above suit against Respondents No.1 to 4/ Defendants No.1 to 4 for Declaration of title and for other reliefs. During Pendency of the suit Respondent No.1/Defendant No.1 Died. Petitioner/Plaintiff got filed I.A.No.237 of 2023 in the above suit against you i.e. Respondent No.5/Proposed Defendant No.5 to Permit the Petitioner to bring you i.e. Respondent No.5/Proposed Defendant No.5 herein as Legal Heir/ Representative of the Deceased Respondent No.1/Defendant No.1, by im-pleading you as Defendant No.5, in O.S.No.785 of 2017 and for other reliefs. The above I.A. No. 237 of 2023 stands Posted to 23-12-2024, for your Appearance If you fail to appear either in Persons or through Advocate before this Hon'ble Court, on the said date of hearing i.e. 23-12-2024, at 10.30 A.M., the matter will be heard in your absence & exparte orders will be passed against you.

(BY ORDER OF THE COURT)
M.Shiva Shekar,
ADVOCATE,
H.No.11-3-664/191, Parsigutta,
SECUNDERABAD-500 061

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE VIKAKABAD DISTRICT AT VIKARABAD

I.A.NO.129 OF 2024
IN
O.S..NO.129 OF 2024

Between:
Suresh Singh & others
....Petitioners/Plaintiffs
AND
Meerabai & others
....Respondents/Defendants

To,
1. Meera Bai W/o. Late Sardar Singh, Aged about: 70 years, Occ: House wife,
2. Naresh Singh S/o. Late Sardar Singh Aged about: 50 years, Occ: Business
3. Sudesh Singh S/o. Late Sardar Singh Aged about: 47 years, Occ: Business
4. Vandana D/o.Late Sardar Singh Aged about: 44 years, occ: House wife All are R/o.H.No.9-1-37/1, Prashanth Nagar Langerhouz, Golconda, Hyderabad.
5. Deepak Singh S/o. Late Amar Singh Aged about: 25 years, Occ: Business
6. Vishanavi D/o. Late Amar Singh Aged about: 28 years, Occ: House hold
7. Nikitha D/o. Late Amar Singh Aged about: 21 years, Occ: House hold Sl.No.5 to 7 are R/o. H.No. 9-5-33/A, Ibrahimbagh, Langer houz, Golconda Hyderabad.
...Respondents/ Defendant No.1 to7

Please take Notice/Summons that the above named Petitioners/ Plaintiffs has filed the above suit for Partition and Separate Possession against Respondents/ Defendants No.1 to 7 and the above I.A.No.286 OF 2024 stands posted for your appearance on 22.1.2025.

Therefore you are hereby directed to appear before the said Hon'ble Court on 22-01-2025 at 10.30 am before the said court either in person or through an advocate failing which the case will be decided ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
P.GOVERDHAN REDDY
M.VASUNDHARA
D.SRINIVAS
Advocate
Vikarabad Town & Dist.
Telangana State.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ గారి సమక్షంలో నల్లగొండ జిల్లా

O.S. No: 91 OF 2017

మధ్య:
జమలపురి చంద్ర ప్రకాష్ .....వాది
మరియు
గుర్రం నర్సిరెడ్డి మరియు వగైరా .....ప్రతివాదులు

టూ,
10. పంతుల రాకేష్ తండ్రి: లేట్ పెంతోజీ, వయస్సు: 38 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం,
11. పంతుల కిరణ్, తండ్రి: లేట్ పెంటోజీ, వయస్సు: 42 సం॥లు, నివాసము: నిడమనూరు, నల్గొండ జిల్లా
12. పి.శ్యామ్ తండ్రి: లేట్ పెంటోజీ, వయస్సు: 36 సం॥లు, నివాసము: నిడమనూరు, నల్గొండ జిల్లా.
13. S.శిరీష @ మీరా, భర్త నర్సింగ్ రావు, వయస్సు: 44 సం॥లు, వృత్తి: RMP (డాక్టర్) జాలిగం గ్రామం, గజ్వేల్ మండలం, సిద్ధిపేట-502278
14. J.ఝాన్సీ బాయి, భర్త బాలాజీ, వయస్సు: 40 సం॥లు, నివాసము: రాజవరం కాలనీ, మియాపూర్, హైదరాబాద్-5000 49, సెల్: 9618326352

మీపై సదరు జమలపురి చంద్ర ప్రకాష్ గారు డిక్లరేషన్ అఫ్ టైటిల్ మరియు శాశ్వత నిషేధ ఉత్తర్వు ప్రకటన కోసం సదరు దావాను గుర్రం నర్సిరెడ్డి గారి మీద మరియు మీ అందరి మీద దావా వేసినారు. మీ తండ్రి పంతుల పెంతోజీ మరియు పంతుల కళావతి మీ తల్లి గారు మరణించినందున వారసులుగా మిమ్ములను సదరు దావాలో చేర్చమని పిటీషన్ దాఖలు చేయటం జరిగినది. సదరు కేసులో మీకు నోటీసులు కోర్టు ద్వారా, రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపినను, అవి తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. సదరు కేసు వాయిదా తేది: 10-12-2024 న కలదు. సదరు వాయిదా నాడు ఉదయము గం॥ 10:30 ని॥లకు లగాయతు సదరు కోర్టులో మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షములో కేసు విచారించబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
1.గౌరు వెంకటేశ్వర్లు,
2.l.మంజునాథ్
3.వీర్ల వినోద్
4.గౌరు బాను తేజ
అడ్వకేట్స్, ఇంటి నెం: 26-85,
మెయిన్ బజార్, మిర్యాలగూడ,
సెల్: 9440421303, 8008688118, 8688728668, 9441321365

తేది: 09-12-2024
స్థలం: మిర్యాలగూడ

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : HYDERABAD :: AT CITY CIVIL COURTS HYDERABAD

O.S.No.5463 OF 2024

Between:
Kappalagari Sujatha & others
...Plaintiffs
AND
1.The Tahsildar, Golconda, Golconda Tahsil, Hyderabad.
2. To whom so ever it may concern.Another.
...Defendents

NOTICE

To,
1.The Tahsildar, Golconda, Golconda Tahsil, Hyderabad.
2.To whom so ever it may concern another.
....Defendants

Please take notice that, the above said plaintiff filed the above suit against you for declare the plaintiffs as Legal heirs before the Hon'ble VII Junior civil judge the case O.S.No.5463/2024. The said suit is coming for your appearance on 21-1-2025. The Hon'ble court was pleased to directed the Petitioner for serve the notice by way of publication to Defendants. As per the order of the Hon'ble court Defendants is herby directed to appear in person before. Hence you are hereby informed to appear before the above said court on 21-1-2025 at 10.30 A.M., in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

SUIT SCHEDULE PROPERTY

All that part and parcel of the Eastern Portion of the House No. 9-1-1/34, admeasuring to an extent of 75.00 Sq.Yards, equivalent to 62.70 Square Meters, which is situated at Hasham Nagar, Langer House, Hyderabad, Telangana and bounded by:-
North : House of Neighbor;
South : Road 20' wide;
East : House of Neighbor;
West : Portion of H.No. 9-1-1/34.

(By order of the Court)
M/s. RAPOLU BHASKAR
Advocate/Hyderabad.
H.No.16-2-740/7,Road No.1, Kalyananagar, Gadiannaram, Dilsukhnagar Ph: 8985610363

IN THE COURT OF CHIEF JUDGE-CUM-MACT, CITY CIVIL COURTS. At: Chatta Bazar, Hyderabad.

MVOP No. 1701 of2024

BETWEEN:
Balamma Yarravalli,
...Petitioner /s.
AND:
Deepak Kumar Yadav, & Anothers.
...Respondent/s.

To,
Deepak Kumar Yadav, S/o:Badri Yadav, Age: Major, Occ:Business, R/o:P.No:745, H.No:07- 062/3/1A, Aruna Complex, Subash Nagar, Quthbullapur, Medchal, Hyderabad-500055

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on 06-01-2025 by 10.30 a.m., the matter will be decided in your absence.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.

IN THE COURT OF THE XXII th JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S. No. 2343 OF 2019

Between:
BANK OF INDIA
Hyderabad Main Branch,
...Plaintiff
AND
Mr. Desai Venkatesh
...Defendant

To
Mr. Desai Venkatesh
S/o. D. Satyanarayana Rao
Aged 56 years, occ: Private employee, R/o. Plot No. 241/a, H.No. 1274, RK Puram, Saroor Nagar, HYDERABAD -500035. ...Defendants

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **13-12-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ,
G.UMA MAHESHWAR REDDY,
MD.KHALEEL, S.VINOD RAO,
G.M. SULTAN, ADVOCATES
Flat No.103, First Floor,
1-1-694/103, M.G. Castle,
Gandhi Nagar, Hyderabad-500080.
Mobile: 9246575902 /7075900010

IN THE COURT OF THE HON'BLE I Addl., JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR

O.S No.767 of 2024

Between: -
1.Phadari @ Peddiri Mohan Reddy S/o P.Penta Reddy
2.Peddiri Vijay Reddy S/o P.Mohan Reddy
3.Kallem Haritha W/o Kallem Goverdhan Reddy D/o. P.Mohan Reddy
...Plaintiffs
AND
1.The Thasildar – cum – Jt Sub – registrar, Mandal Revenue Office, Saroornagar Mandal, Ranga Reddy District.
2.All concerned ....Defendants
To,
2. All concerned.
...Defendant No.2

Please take notice that, the above-named Plaintiffs have filed a suit for Declaration to declare them as legal heirs of Late Phadhari Maniamma who purchased the Plot No.590, in Sy.No.793, 794, 795, 796, 803, 807, 805, admeasuring 100 Sq.yards situated at Press Colony Ph–I & II, Nadergul village, Saroor nagar Revenue Mandal, Ranga Reddy District by virtue of sale deed vide document bearing No.2662/2013 dated 20.02.2013, bounded by, NORTH-Plot No.589, SOUTH-Plot No.590 south part, EAST-Plot No.25 Feet Road, West-Plot No.630, and the said suit is posted on 18.12.2024, for the objections from "All concerned" who are having any objections. Therefore, it is to inform to general public that, whoever having objections, please appear before the Hon'ble court on 18.12.2024 at 10.30 A.M., either in person or through your Advocate to file your objections in the matter if any, failing which the matter will be decided as per the records available with the court.

// By order of the Hon'ble court //
Sd/
P.RAM REDDY
B BALWANTH KUMAR
Advocates
Off :17-1-380/e/2, Central excise Colony, Santhosh Nagar, Hyderabad- 79
Cell: No.98494 08095

PUBLIC NOTICE

Myself N.RAMESH BABU S/o.Late Ananthram R/o.H.No.12-1-1549, Adarshnagar colony Shanthinagar Secunderabad entered into an Agreement for purchase of H.No.12-1-639/102, 103 admeasuring 114.3.sq.yards situated at Ganesh Nagar Lalapet, Secunderabad.
1.Smt.Chilukuri Pushpavani W/o. C.Yadagiri, 2.Smt.Bonagiri Barojana W/o.B.Venkatesh 3.Smt.Ganjari Bharati Bai, W/o.G.Pandarinath 4.Smt.Gundam Kamalamma W/o.G.Pandu Rangam, 5.Smt.Kolumula Anasuya, W/o.K.Ramdass, 6.Smt.Kalakanti Annandamma W/o.K.Yadagiri, 7.Smt.Mada Sujata W/o.M.P.Krishna Rao, 8.Smt.Ramul anma W/o.K.LAXMAIAH, 9.Smt. Gaddam Anasuya W/o.G.Suri 10.Smt. Tota Vijaya Laxmi, 11.Smt.Kurelli Prabhavathi W/o.K.A.Venkateshwarloo are Legal Heirs and paid advance amount to them.
In case If anybody have any objection in respect of the said Property they may Contact the undersigned with relevant documents within a period of One week from the date of this publication, failing which myself will proceed for Registration of Sale Deed. Thereafter no claim, be entertained.

N.RAMESH BABU
ADVOCATE
12-1-1549, Adarsh nagar
Shanthinagar, Secunderabad.
Cell No.9247757549, 8501962456

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABD

O.S.NO.6199 OF 2023.

Between:
P.Krishna Mohan
...Petitioner/Plaintiff
AND
Sachin Agarwal & others
...Defendant/Respondent

NOTICE

To
M/s Raja Ram glass stores, Rep. Jagadish R/o H.No.12-1-490/40/A /54, Jagadambanagar, Asifnagar, Hyderabad.
...Defendant No.2

Whereas the plaintiff have filed the above suit for "Perpetual Injunction" against defendant no.2 and case is posted to on 03-01-2025

Therefore you are hereby informed to appear before the Hon'ble IX Junior Civil Judge, City Civil Judge, at Hyderabad, **on 03-01-2025 AT 10.30 Am** either in person or through an advocate otherwise the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE A PROPERTY

All that the 1/6th share in the house bearing no. 12-1-490/40/A/ 54, admeasuring 275 Sq.yds, situated at Jagadamba nagar, Asif nagar, Hyderabad, and bounded by:North: Neighbours
South: Road
East: 20' Wide road
West: Neighbours

//BY ORDER OT THE COURT//
G.Ramesh
C. Shireesha,
K.Ramachandana
Advocates,
Mumbai Complex, 2nd floor, Beside Mega theatre, Dilsukhnagar,
Cell:9505450729

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE RANGAREDDY DISTRICT AT: KUKATPALLY

O.S.NO.168 OF 2024

BETWEEN:
M/s.N.R.Constructions
...PLAINTIFFS.
AND
Ravindra Co-operative Housing Society Limited and another.
...DEFENDANTS.

NOTICE

To,
01.Ravindra Co-operative Housing Society Limited, A Society incorporated under the Telangana Co-operative Societies Act, 1964 and having its Office at Plot No.162, Road No.4, Guttala Begumpet, Kakateeya Hills, Hyderabad, Telangana, Represented by its General Secretary.

WHEREAS the above named plaintiff filed a suit in O.S.No.168 of 2024 along with I.A.No.1560 of 2024 before the Hon'ble VI Additional District Judge, Ranga reddy District at Kukatpally for a declaration that the Plaintiff is the absolute owner of the suit schedule property, i.e., open plot admeasuring 1197 square yards situated in Survey Nos. 33 to 39 of Guttala Begumpet Village, Serilingampally Mandal, Rangareddy District, Telangana State and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement "no such person". The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 06.11.2024 passed in I.A.No. 2092 of 2024 and posted the matter to 26.12.2024.

You are therefore directed to appear before the Hon'ble Court either in person or through a counsel on the appointed date i.e., 26.12.2024 failing which, you will be set ex-parte and the matter will be decided in your absence

// BY ORDER OF THE COURT//
L.VENKATESHWAR RAO
Advocate
Flat No.513, Block B, 5th Floor, Royal Pavilion Apartments, Ameerpet, Hyderabad, 500 016.
Ph: +91-7382098366

విద్యార్థినీలపై కుక్కల దాడి




నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంలో విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయింది. డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు ప్రణీత, అంకితలు కళాశాలకు వెళ్లి హాస్టల్ వైపు వెళ్తుండగా 20 కుక్కలు దాడి చేయడం తో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు విద్యార్థినీలు కుక్కల నుంచి తప్పించు కునే క్రమంలో పరిగెత్తి కిందపడడంతో అధికంగా గాయాలయ్యాయి. గాయపడిన వారిని తోటి విద్యార్థులు ప్రయివేట్ ఆస్పత్రికి తరలించడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్టు తెలుస్తుంది. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు మండిపడు తున్నాయి. యూనివర్సిటీ లోపల కుక్కలు స్వైర విహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి నాయకులు ఝాన్సీ మండిపడుతున్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగించుకోవాలి

- ట్రూప్ బజార్ సబ్ డివిజన్ ఏడీఈ జి.శిరీష



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గృహజ్యోతి పథకం కింద అర్హులైన విద్యుత్ వినియోగదా రులు సద్విని యోగించుకోవాలని ట్రూప్ బజార్ సబ్ డివిజన్ విద్యుత్ ఏడీఈ జి.శిరీష అన్నారు. సోమవారం ట్రూప్ బజార్ కార్యాలయంలో మాట్లా డుతూ విద్యుత్ వినియోగ దారులు బకాయి ఉన్న విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని కోరారు. గృహజ్యోతి పథకం ప్రజలు విని యోగించుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ 200ల యూనిట్ లోపు వాడుకున్న వారికి నెలనెలా బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. అర్హులైన వారికి ఉచితంగా విద్యుత్ అందిస్తామన్నారు. విద్యుత్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

మంగళ్‌హాట్ హెడ్ కానిస్టేబుల్ యేసుబుకు అవార్డు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గత 25 ఏండ్లుగా పోలీస్ విధి నిర్వహణలో వివిధ సేవలందించిన మంగళ్‌హాట్ హెడ్ కానిస్టేబుల్ యేసుబును గోషామహల్ డివిజన్ ఏసీపీ బి. వెంకట్ రెడ్డి, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ సమక్షంలో సత్కరించి అభినం దించారు. పోలీస్ కమిషనర్ 2023 సంవత్సరానికి 'అతి ఉత్కృష్ట్ సేవా పదక్' అవార్డు పొందిన సందర్భంగా ఆయనను స్టేషన్ లో కలిశారు. గత 25 ఏండ్లలో నిర్దిష్ట స్థాయి వృత్తి నైపుణ్యంతో అందించిన సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా పోలీస్ కమిషనర్ అవార్డ్ అందించారన్నారు.

తోపుడుబండి సాదిక్ పేరును ఖమ్మం జిల్లాలో ఒక గ్రంథాలయానికి పెడతాం

- తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ డా.రియాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

తోపుడుబండి సాదిక్ పేరును ఖమ్మం జిల్లాలో ఒక గ్రంథాల యానికి పెడతామని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ డా. రియాజ్ తెలిపారు. తోపుడు బండి సాదిక్ యాదిలో.. నివాళి సభ కవియాకూబ్ నిర్వహణలో బాగ్‌లింగం పల్లి, సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ రియాజ్ సాదిక్‌కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తోపుడుబండి అనే వినూత్నమైన ప్రయోగంతో అనేక ప్రాంతాల్లో పఠనం పట్ల ఆసక్తిని పెంచారని, పుస్తకాలు, గ్రంథాల యాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన స్మృతిచిహ్నంగా ఖమ్మం జిల్లాలోని ఒక గ్రంథా లయానికి ఆయన పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఆయన గురించి వెలువడే పుస్తకాన్ని అన్ని గ్రంథాల యాల్లో పెట్టడానికి పూనుకుంటాన న్నారు. సాదిక్ సహచరి ఉష దయాల్ మాట్లాడుతూ ఒక గొప్ప మనిషి తన సహచరుడని గర్విస్తున్నాన న్నారు. నిరంతరం పుస్తకాలు, పేదపిల్లల అభ్యున్నతి కోసమే పాటుపడ్డారని, భవిష్యత్తులో ఆయన చేపట్టిన కార్యక్రమాలను కొన సాగిస్తానని అన్నారు. సాహిత్య అకాడమీ పూర్వ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ బుక్ ఫెయిర్‌లో అతని సేవలు, వరంగల్ వంటి ప్రాంతాల్లో బుక్ ఫెయిర్ నిర్వహిం చడంలో అతని పాత్రను గురించి వివరించారు. సీనియర్ జర్నలిస్టులు నంది రాజు రాధాకృష్ణ, జాగర్లమూడి రామకృష్ణ, శివ రాచర్ల, సాహి త్యవేత్తలు స్కైబాబ, కాంచనపల్లి గోవర్ధనరాజు, కె. ఆనందాచారి, శిలాలోలిత, కందుకూరి రాము, కొండపల్లి పావన్, బొగ్గుల శ్రీనివాస్ , కోయ చంద్రమోహన్ తదితరులు సాదిక్‌తో తమకున్న తోపుడుబండి అనుభవాలను పంచుకున్నారు.

ప్రజా శ్రేయస్సు కోరే వ్యక్తి సోనియా గాంధీ



నవతెలంగాణ-ధూల్‌పేట్

పదవులను ఆశించకుండా ప్రజా శ్రేయస్సుకే అంకిత భావం కలిగిన వ్యక్తి సోనియా గాంధీ అని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పులి పాటి రాజేశ్ కుమార్ అన్నారు. సోని యాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలోని మహారాజ్ గంజ్, దూద్ బౌలి ప్రాంతంలోని అర్పిత రెయిన్ బో బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడు తూ.. ప్రత్యేక రాష్ట్ర కళను సహకారం చేసిన తెలంగాణ ప్రదాత అని కొనియాడారు. ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న ఆ పదవిని పార్టీ నేతలకు త్యాగం చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఈ వేడుకలలో భాను చందర్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ, సుమంత్ సూరిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

కాలేరు నీకు సరిలేరు



- పేదలకు అండగా కాలేరు వెంకటేశ్
- పేదలకు దహన సంస్కారాలకు ఆర్థిక సాయం
- ప్రతి నెలా 15 మంది పేద బ్రహ్మణులకు ఆర్థికసాయం
- నేడు అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పుట్టినరోజు



పేద బ్రహ్మణులకు నెల నెలా ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు



ప్రభుత్వ పథకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెలే కాలేరు దంపతులు



పేదల దహన సంస్కారాలకు ప్రతినెలా నగదును సత్యనవాటిక ఇన్‌చార్జికి అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సామాన్య కుటుంబం నుంచి వచ్చి లాయర్‌గా పనిచేసి, అంచెలంచెలు గా ఎదుగారు. గోల్నాకా కార్పొరేటర్‌గా మొదటి సారి పోటీ చేసి అప్పటి టీడీపీ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ రెడ్డి మీద గెలుపొంది చరిత్ర సృష్టించారు. అలాగే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గం నుంచి ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై గెలిచి రాష్ట్రంలోనే సంచలనం సృష్టించారు. మరోసారి అదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రెండు పర్యయాలు గెలుపొందిన వ్యక్తిగా నిలిచారు. ఆపద అని వచ్చిన ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రకంగా అండగా ఉంటాడు. ప్రతి నెలా 15 మంది బ్రహ్మణులకు ఆర్థికసాయం చేస్తాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలల్లో ఎవ్వరైనా అనుకుని పరిస్థితుల్లో చనిపోతే వారి దహన సంస్కారాలకు ఆర్థికసాయం చేస్తాడు. గతంలో చేయని అభివృద్ధి పనులను ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైనా ఆరేండ్లలోనే పూర్తి చేశాడు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నారు. అంబర్‌పేట్ నియోజకవర్గ పరిధిలో కమ్యూని టీ హాల్‌ను ఆధునిక హంగులతో నిర్మాణానికి కృషి చేశాడు. రెడ్ బిల్డింగ్ దగ్గర హిందూ సశ్మాన వాటికను మౌలిక సదుపాయాలతో ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్నారు. ముస్లింలు గ్రేవియాడ్ లేక ఇబ్బందులు పడుతుంటే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో మూడు ఎకరాలు కేటాయించడం జరిగింది. ఫీవర్ ఆస్పత్రిలో రోగులు ఇబ్బందులు పడకుండా అప్పటి ప్రభుత్వ సహకరం తో నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయడం నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్లను ఆధునీకరిచడం, ఫైర్ స్టేషన్ తీసుకు రావడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్కులను అభివృద్ధి చేశారు. మూసారాంబాగ్ ఫ్లై ఓవర్ పనులకు శంకుస్థాపన చేయించారు. మురుగునీరు పోవడానికి ఆధునీక డ్రయినేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. మోహీన్ చెరువును సుందరీకరణ చేయడం ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో మూసీ నీరు శుద్ధీకరణ చేయడానికి నూతన మిషన్లు ఏర్పాట్లు చేయడం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నియోజక వర్గంలో ప్రతి గల్లీలో సీసీరోడ్లు, సొంతంగా పవర్ బోర్లు ఏర్పాటు చేయడం అనునిత్యం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఆలయాలకు సొంతంగా నిధులు ఇస్తూ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారు. అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు నియోజకవర్గ ప్రజలు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేలా బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మహంకాళి ఆలయంలో అన్నదాన కార్యక్రమంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.


ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ మాజీ నాయకులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మాజీ సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలం కుందుమిరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు ముఖ్యమైనటువంటి కారణం కాంగ్రెస్ సర్కారేనని అన్నారు. మహాలక్ష్మి స్కీంతో మహిళలను మేలు జరుగుతున్నది కానీ దాని ప్రభావం ఆటో డ్రైవర్ల మీద ఎంతో ఉందన్నారు. ఇప్పటికే 10 సంవత్సరాలకు పైగా ఆటో మీటర్ చార్జీలు పెరగలేదని, కానీ పెట్రోల్ చార్జీలు మాత్రం ఇప్పటికి పలు దఫాలుగా పెరిగి రూ.107లకు చేరుకుందని వాపోయారు. పెరిగిన పెట్రోలు ధరలకు అనుగుణంగా మీటర్ చార్జీలు పెంచకపోవడం, ఆటో డ్రైవర్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్లకు రేవంత్ రెడ్డి హామీ మేరకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. మైనారిటీ ఆటో డ్రైవర్లు ఆటోలు కొనుక్కోవడానికి సబ్సిడీతో కూడిన లోన్లు ఇవ్వాలని, ఫైనాన్సర్ల వేధింపులు ఆపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 2019 మోటార్ వాహనాల చట్టంలో మార్పులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్‌కుమార్, జిల్లా అధ్యక్షురాలు ఎం మీనా, జి విటల్, అబ్దుల్ సత్తార్ కే. జంగయ్య యూనియన్ జిల్లా కార్యదర్శి ఎల్. కోటయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాబరాన్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

'డా.ఎం.ధనుంజయ్ నాయక్ హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గత 20 సంవత్సరాలుగా నిర్విరామంగా సమాజ సేవలో న్యాయ సేవలు, ప్రజల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం.ధనుంజయ్ నాయక్ ఈ ఏడాది హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ అవార్డు-2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (మంగళవారం) అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బర్కత్ పురాలోని రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా ఫార్మసీ కాలేజీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తున్నట్టు తెలిపారు. ధనుంజయ నాయక్ తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండి ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు నిరుపేదలకు హక్కుల పట్ల న్యాయపరంగా చెందే హక్కులను ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి సేవలు అందిస్తున్నారు. డాక్టర్ ధనుంజయ నాయక్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జువాలజీ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, వాణిజ్య పన్నుశాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా సేవలందించి, ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా, గిరిజనులకు చట్టాలపై హక్కులపై అవగాహన కలిగి ఉన్నారని, జువాలజీ విభాగంలో పీహెచ్‌డీ పట్టాను పొంది, రెండో పీహెచ్‌డీ పట్టా నల్సార్ యూనివర్సిటీ న్యాయ విశ్వ విద్యాలయంలో పట్టాను పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయమూర్తి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మొదటి చైర్మెన్, హైకోర్టు మాజీ న్యాయ మూర్తి డాక్టర్ జి.చంద్రయ్య, ప్రముఖ న్యాయమూర్తి రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ పిఎస్. నారాయణ, ప్రొఫెసర్ కె. ముత్యంరెడ్డి, ప్రొఫెసర్ ఎం.సుమాకాంత్, డాక్టర్ ఎం.పి. కుసుమ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఉచితంగా న్యాయం అందించడమే ఆస్రా ప్రధాన లక్ష్యం

- మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించడం, వారి హక్కులపై భంగం వాటిల్లిన ప్పుడు ఉచితంగా న్యాయం అందించడమే ఆస్రా ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్ర రావు అన్నారు. ఈ మేరకు సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సి బిలిటీ (ఆస్రా) ఆధ్వర్యంలో ఈ నెల 15న బెంగళూర్‌లో జరిగే 6వ జాతీయ సదస్సుకు సంబంధిం చిన వాల్ పోస్టర్‌ను ఆస్రా వ్యవస్థాపక అధ్యక్షులు హబీబ్ సుల్తాన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వినియోగదారుల ఫోరం ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. దేశ వ్యాప్తంగా వినియోగ దారుల కేసులు ఆస్రా ద్వారా పరిష్కారించడం హర్షణీయమన్నా రు. అనంతరం ఆస్రా అధ్యక్షులు హబీబ్ సుల్తాన్ మాట్లాడు తూ తమ సంస్థ 2016లో ప్రారంభమై 12 రాష్ట్రాల్లో 1,000 మంది స్వచ్ఛంద సేవకులు పని చేస్తున్నారని, ఆస్రా సంస్థ ప్రతి సంవత్సరం ఆస్రా నేషనల్ సమ్మిట్ నిర్వహిస్తుందన్నారు. 6వ జాతీయ సదస్సు బెంగళూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక ఫౌర సరఫరాల వినియోగదారు ల వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి మునియప్ప, ఐఏ ఎస్ విజయ్ జోష్న తదితరులు హాజరవుతున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆస్రా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ గుప్త, ప్రతినిధులు కీర్తి, సుమన్, ఖైలేష్, ప్రశాంత్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

'డీఎస్ఆర్ఎస్ఎల్వీ-2027 పేరుతో రాకెట్ ప్రయోగం'



- 2027 అక్టోబర్ 18న స్టూడెంట్ శాటిలైట్ రాకెట్ ప్రయోగం
- లక్షా ఎనబైవేల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో అద్భుత ప్రయోగం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశ భవిష్యత్తు గురించి విజన్ 2047 అంటూ ఎంతో ఉన్నతమైన కలలు కన్న అబ్దుల్ కలాం కలను సాకారం చేసేందుకే విద్యార్థులతో కలిసి డీఎస్ఆర్ఎస్ఎల్వీ-2027 పేరుతో రాకెట్ తయారు చేస్తున్నామని సిస్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇషాంత్ దుబే తెలిపారు.సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రయోగానికి సంబంధించిన వాల్ పోస్టర్, వీడియోను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశాన్ని ప్రపంచంలోనే ఒక గొప్ప మేధా సంపత్తు కలిగిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సినిమ్మి ఫౌండేషన్, అంత రిక్ష ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా దాదాపు లక్షా ఎనభై వేల మంది విద్యార్థుల భాగస్వామ్యం తో తయారవుతున్న రాకెట్ ను ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుపై డీఎస్ఆర్ఎస్ఎల్వి-2027 పేరుతో ప్రయోగించబోతు న్నామని తెలిపారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తయారవు తున్న ఈ రాకెట్ 2027లో కలాం జయంతి రోజు అక్టోబర్ 18న అంతరిక్షంలోకి పంపుతున్నామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి, ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ట్రైనింగ్ ఇచ్చి, వారందరిని ఈ రాకెట్ ప్రయో గంలో భాగస్వాములను చేయబోతున్నామన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, దాదాపు కోటీ యాభై లక్షల వ్యయంతో, మూడు సంవత్సరాలు శ్రమించి డీఎస్ఆర్ఎస్ఎల్వి-2027 పేరుతో ఒక అద్భుతాన్ని సృష్టించబోతున్నారన్నారు. ఒక మంచి లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న డీఎస్ఆర్ఎస్ఎల్వి-2027కు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, పాఠ శాలల యాజమాన్యాలు సహకరించి, ఈ రాకెట్ ప్రయోగం లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమా వేశంలో చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.విష్ణు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పూజిత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మిత, చీఫ్ స్టేట్ ఆఫీసర్ అక్షయ్, చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ సుజన తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని బాలుడిని చైల్డ్ వెల్ఫేర్‌కు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గుర్తు తెలియని బాలుడుని తమ అధీనంలోకి తీసుకుని మంగళ్‌హాట్ పోలీసులు చైల్డ్ వెల్ఫేర్‌కు పంపిం చారు. ఇనిస్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. రహీం కుమారుడు హైదర్ అనే బాలుడు సుమారు 10 ఏండ్ల వయస్సు ఉంటుంది. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని రోడ్లపై అటూ, ఇటు తిరుగుతూ కనబడ్డాడు. ఎవరు పట్టించుకోకపోవడంతో వెంటనే పోలీసులు బాలుడిని అదుపులోకి తీసుకుని అతని చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించారు. తన పేరు, తండ్రి పేరు చెప్పుతు న్నాడు.. కానీ ఫలితం లేకపోయింది. ఎక్కడ ఉంటారో తెలి యదు. దీంతో బాలుడిని సంరక్షణ కే ఆశ్రయం నిమిత్తం లక్డికాపూల్‌లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు మంగళ్‌హాట్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు ప్రతిభలో ఇన్‌స్పైర్..

- ఆకట్టుకున్న వాషింగ్ డిష్ వాష్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

నగరంలోని ముషీరాబాద్ సెయింట్ పాయిస్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రతిభలో ఇన్‌స్పైర్ చేసేలా కనబరిచారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించి న ఈ ఎగ్జిబిషన్‌లో కొన్ని ప్రత్యేక ఎగ్జిబిట్లు విశేషంగా ఆకర్షించాయి. వాటిలో గోషామహల్ ఆగాపురా న్యూ ప్యారమౌంట్ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని ఉత్సవి కోర్వార్ తన ప్రయోగం ప్రదర్శించి ప్రతిభను చాటారు. విద్యలోనే కాదు విజ్ఞానంలో తన సాటి కనబరిచింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బి.పద్మావతి, ఉపాధ్యా య బృందం అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

ఔరా అనిపించిన డిష్ వాష్..

మనం బట్టలు ఉతికేందుకు వాషింగ్ మిషన్‌ను వాడి నట్లే.. మనం వాడేసిన వస్తువులు, ప్లేట్లు, గ్లాసులు, గిన్నె లను కూడా వాషింగ్ మిషన్‌లో వేసి ఎలా శుభ్రపరుచు కోవచ్చో ఈ ప్రదర్శనలో ప్రదర్శించి ప్రత్యేకతను చాటు కుంది. ఇలా చేయవచ్చని తన ప్రయోగంతో నిరూపించి ఆకట్టుకుంది. మనం వాడేసిన గిన్నెలను వాషింగ్ మిషన్ లో వేసినట్లే వేసి వాటికి డిటర్జెంట్‌ను నీటిలో కలిపి పంపు తుంది. బటన్ నొక్కగానే నీరు ప్రెషర్‌తో వాషింగ్ మిషన్‌తో తిరుగుతూ గిన్నెలను శుభ్రపరుస్తాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే వాషింగ్ మిషన్‌లో బట్టలు అటూ ఇటూ తిరుగుతుండగా వాష్ అవుతాయి. కానీ ఇక్కడ మాత్రం గిన్నెలు ఒకే చోట ఉండగా నీరు మాత్రం వాటి చుట్టు ప్రెజర్‌తోను తిరిగి శుభ్రపరుస్తాయి. విద్యార్థుల వైజ్ఞాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయ కృషిని స్కూల్ కరస్పాం డెంట్ బి.పద్మావతి అభినందించారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని విద్యార్థులు రాణించేందుకు విద్యతో పాటు వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆటలు, పాటలు, యోగ వంటి నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.



త్వరలోనే నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలోనే నాలా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ న్యూ ప్రేమ్ నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర నిర్వహించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నాలాను పరిశీలించారు. స్థానికులు నాలా పూడికతీత పనులు చేయించాలని వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి సమస్యని వివరించి వెంటనే ప్రేమనగర్‌లోని నాలాలో వ్యర్థాలను తొలగించాలని పూడికతీత పనులు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు భాస్కర్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సెంట్రల్ టీం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమ వారం సందర్శించిన సెంట్రల్ టీంఎల్ సీడీసీ ప్రోగ్రాం అబ్జర్వర్లు డాక్టర్ బీ.ఎస్ హరి కృష్ణ, డాక్టర్ ప్రశాంత్ సాహూ, డాక్టర్ సదనలక్ష్మి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శ్వేతా రాణా, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, పీఎం ఓ.వనిత, డీపీఎంఓ కే. శ్రీనివాస్‌రెడ్డి, పి.శ్రీనివాస్, పీహెచ్ఎన్ విజయమ్మ, ఆశ వర్కర్ తదితరులు

రైతులకు పంట రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు

- రాష్ట్ర రైతాంగ సదస్సులో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని రైతులను నిలువున ముంచారు. పంట రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని పలువురు వక్తలు తెలిపారు. రైతుకూలీ పోరాట సమితి (ఆర్‌సీపీఎస్) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ 'మోసాల పుట్ట ధరణి-దొల్లతనపు భూమాత'అనే అంశంపై రాష్ట్ర రైతాంగ సదస్సు సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పట్లోళ్ల నాగిరెడ్డి సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డా.బాబురావు-పర్యావరణ శాస్త్రవేత్త, ఆచార్య కట్టా భగవంత రెడ్డి-న్యాయవాది, ఎస్.జీవన్ కుమార్-మానవ హక్కుల వేదిక, దొంతి నర్సింహారెడ్డి-సామాజిక విశ్లేషకులు, కన్నెగంటి రవి -రైతు స్వరాజ్య వేదిక, అంబటి నాగయ్య-తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు, విమలక్క-అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలుగు రాష్ట్రాల చైర్ పర్సన్, బొమ్మకంటి కొము రయ్య- టీఆర్‌సీ.పీ.ఎస్ గౌరవాధ్యక్షులు హాజరై మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబర్ 9, 2023న ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ కావస్తుంది. కానీ మూడు విడుతలుగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి కేవలం 40శాతం మందికి మాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచినారన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ రూ. 49,500 కోట్లు అంచనా వేయగా దాన్ని 31 వేల కోట్లకు కుదించారన్నారు. చివరికి రూ.17869.26 కోట్లు మాత్రమే రద్దు చేశారు. ఈ విధానం రైతులను నిలువునా మోసపరచడం తప్ప మరొకటి కాదన్నారు. రైతు-కూలీ భరోసా, ధాన్యం పంటల బోనస్, నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఎకరానికి రూ. 15వేలు అందించాలని, కవులు రైతులకు రుణమాఫీని, రైతు భరోసాను అందించాలని, ధాన్యానికి రూ.500లు బోనస్ చెల్లించాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళనకు-ఫార్మా కంపెనీలకు పొసగదని అంటూ, లగచర్ల ఘటనపై ప్రజా కమిటీ ఇచ్చే విచారణకు ఆదేశించాలని ఫార్మా అనుమతులన్నీ రద్దుచేసి హైదరాబాద్ మహానగరంతో పాటు, సారవంతమైన తెలంగాణ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు-కూలీ పోరాట సమితి కార్యకర్తలు, అరుణోదయ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులే మానవ హక్కులు



మహిళలపై జరుగుతున్న హింస మానవ హక్కుల ఉల్లంఘనే. అందుకే ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింసను రూపుమాపాలని ఐక్యరాజ్య సమితి 2000 ఫిబ్రవరి 7న ఒక తీర్మానం చేసింది. అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేడాది నవంబర్ 25 వ తేదీనుండి డిసెంబరు 10 వరకూ స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా వివిధ దేశాల్లో మహిళల హక్కుల కోసం అనేక సంస్థలు పని చేస్తున్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చి, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మహిళలు, మైనార్టీలు, దళితులు, గిరిజనలు, ఆదివాసీలకు హక్కులు ఇంకా అందని ద్రాక్షగానే ఉన్నాయి. మరీ ముఖ్యంగా మతోన్మాదుల పాలనలో పరిస్థితి మరింత దిగజారింది. నేడు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మహిళా హక్కులు, వాటి అమలు గురించి తెలుసుకుందాం...

ప్రసూతి ప్రయోజనాల చట్టం

మెటర్నటీ బెనిఫిట్ చట్టం ప్రకారం మహిళల డెలివరీ తర్వాత ఆరు నెలలు సెలవు తీసుకోవచ్చు. ఈ కాలంలో వారి జీతంలో ఎలాంటి మినహాయింపు ఉండదు. తర్వాత తిరిగి పనిలో చేరే హక్కును కూడా ఉంటుంది.

రాత్రిపూట అరెస్టు హక్కు

1973 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 46లోని సబ్‌సెక్షన్(4) ప్రకారం ఏ పోలీసు అధికారి సూర్యాస్తమయం తర్వాత అంటే రాత్రి సమయంలో స్త్రీలను అరెస్టు చేయరాదు. మహిళ ఏ చట్టాల్ని ఉల్లంఘించినా పోలీసులు ఉదయం వరకు వేచి ఉండాల్సిందే. అలాగే ఒక మహిళను అరెస్టు చేయాలంటే పోలీసులు ముందుగా కోర్టు నుండి ప్రత్యేక అధికారం పొందాలి.

ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు

అత్యాచారం లేదా లైంగిక వేధిపులకు గురైన మహిళలకు ఉచిత న్యాయ సహాయం పొందే హక్కును భారత రాజ్యాంగం ఇచ్చింది. బాధిత మహిళ పోలీసు స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఓ నుండి సహాయం పొందవచ్చు. న్యాయవాదిని ఏర్పాటు చేయడానికి ఎస్‌హెచ్‌ఓ చట్టపరమైన అధికారాన్ని తెలియజేస్తుంది.

పేరు, గుర్తింపును గోప్యంగా ఉంచే హక్కు

మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి కూడా కొన్ని హక్కులు ఉన్నాయి. అత్యాచారం లేదా లైంగిక వేధింపుల విషయంలో బాధితురాలి పేరు, ఫొటోను గోప్యంగా ఉంచే హక్కు ఉంది. లైంగిక వేధింపుల విషయంలో గోప్యతను కాపాడేందుకు, మహిళా పోలీసు అధికారి సమక్షంలో తన వాంగ్మూలాన్ని నమోదు చేసుకునే హక్కు ఉంటుంది. మహిళలు తమ ఫిర్యాదులను నేరుగా జిల్లా మెజిస్ట్రేట్ ఎదుట నమోదు చేసుకోవచ్చు. అలాగే మహిళ ఎవరనే విషయాన్ని వెల్లడించే హక్కు పోలీసులకు, మీడియాకు, అధికారులకు లేదు.

సమాన వేతన హక్కు

మహిళలకు సమాన వేతనం పొందే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. సమాన వేతన చట్టం ప్రకారం, లింగం ఆధారంగా వేతనాలలో ఎలాంటి వివక్ష ఉండదు. సమాన పనికి స్త్రీ, పురుషులకు సమాన వేతనం ఇవ్వాలని నిబంధన ఉంది.



హక్కులను కాలరాస్తున్నారు



అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలలో భాగంగా దేశంలో సగభాగంగా ఉన్న మహిళల హక్కులే మానవ హక్కులని 1975లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని సాధించి, మహిళల హక్కుల్ని రాజ్యం హరించకుండా పాలన ఉన్నప్పుడు మహిళల హక్కులే మానవ హక్కులుగా వర్ధిల్లుతాయి. భారత రాజ్యాంగంలో మహిళకు చట్ట రూపంలో హక్కులు ఉన్నప్పటికీ పురుషాధిక్యత వల్ల చట్టం ధనవంతుల చుట్టంగా మారింది. అడుగడు గునా మహిళా హక్కుల్ని కాలరాస్తూనే ఉన్నారు. 1995లో బీజింగ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సు మహిళా సాధికారిత సాధిస్తేనే మానవ హక్కులు రక్షింపబడతాయని చెప్పింది. అయితే పాలకులు రాజ్యాధికారంలో మహిళల భాగస్వా మ్యం పెంచడం, మహిళా చట్టాల్ని కట్టుదిట్టంగా అమలు చేయడం ద్వారా చట్ట వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. అలాగే సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాలలో స్త్రీలు సమాన భాగం పంచుకునే అవకాశం కల్పించాలి. విద్య, వైద్య రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి. స్త్రీలపై, అమ్మాయిలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షలను, హింసను రూపుమాపడం, పౌర సమాజంలో స్త్రీ చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారిక సాధ్యమవుతుంది. కనుక మహిళల హక్కులే మానవ హక్కులను చాటి చెబుదాం.

- నేదునూరి జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
భారత జాతీయ మహిళా సమాఖ్య

హక్కులను నీరుగార్చే ప్రయత్నం



భారత దేశంలో మానవ హక్కులు క్షీణిస్తున్నాయని ఇటీవల అనేక సర్వేలలో తేలింది. మానవ హక్కుల సూచీలో మన దేశం ప్రపంచ వ్యాప్తంగా 165 దేశాలలో 109వ స్థానంలో ఉంది. మహిళల హక్కుల పరిస్థితి ఇంకా దిగజారుతోంది. దేశంలో మహిళలపై రోజుకు 86 అత్యాచారాలు జరుగుతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదికలే చెప్తున్నాయి. భారత దేశం మహిళలకు అత్యంత ప్రమాదక రమైన దేశాల జాబితాలోకి చేరడం ఆందోళన కలిగిస్తోంది. బేటీ బచావో అని చెప్పే ప్రభుత్వం, రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చి మహిళలు అనేక ఏండ్లుగా పోరాడి సాధించుకున్న హక్కులను నీరు గార్చే ప్రయత్నాలలో ఉంది. ఆడ పిల్లలకు ఇంటా బయట ఎక్కడా రక్షణ లేదు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల కమిటీలు ఉండాలని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా ఎక్కడా అవి ఉనికిలో లేవు. కోల్కతా ఆర్జీకార్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన ఘోర ఉదంతం మహిళల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ దేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు దౌర్జన్యాలకు పాల్పడే ప్రముఖులకు కొదవే లేదు. బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్ , డేరా బాబా, ప్రజ్వల్ రేవన్న, కుల్దీప్ సింగ్ సేనవార్ లాంటి అనేక పలుకుబడి కలిగిన పెద్దలపై ఏండ్ల తరబడి పోరాడినా బాధితులకు న్యాయం జరగడం లేదు. ప్రభుత్వాలు ఊరికే ఇచ్చే నినాదాలు మానుకొని మహిళలపై పెరుగుతున్న హింసను దౌర్జన్యాలను అరికట్టి దేశ పరువు ప్రతిష్టలను నిలబెట్టేందుకు ఇప్పటికైనా పూనుకోవాలి.

- నాగలక్ష్మి, ఐద్వా రాష్ట్ర నాయకులు

హక్కులను రక్షించడం సమిష్టి బాధ్యత



బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి చేసి అందించిన రాజ్యాంగం పూర్తిగా హక్కులతో కూడుకున్నది. దాన్ని కాపాడుకుంటూ అందరికీ సమానత్వం, న్యాయం, గౌరవం దక్కడానికి కృషి చేయాలి. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులను రక్షించడం, ప్రోత్సహించడం మన సమిష్టి బాధ్యత. ముఖ్యంగా శ్రామిక మహిళలకు సాధికారత కల్పించడం అత్యవసరం. అప్పుడే మానవుల సాధికారతకి అర్థం ఉంటుంది. అందరూ సమానత్వంతో ఉండే రేపటి కోసం అట్టడుగు వర్గాలకు తోడుగా నిలబడాలి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం మనందరం నిరంతరం పని చేయాలి.

- సుజాత సూరేపల్లి.

సమానత్వం ప్రధానం

1948, డిసెంబర్ 10వ తేదీన సార్వజనీన మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్)ను ఐక్యరాజ్య సమితి ఆమోదించింది. ఆనాటి నుంచి ప్రతి ఏటా ఈ రోజును మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ మానవ హక్కుల ప్రకటన రూపొందించిన కమిటీకి నేతృత్వం వహించింది ఓ మహిళే. ఆమే ఎలానేర్ రూజ్వెల్ట్. మానవ హక్కులలో అత్యంత ప్రధానమైనది సమానత్వం. కానీ మహిళల విషయంలో ఇది ఇంకా నెరవేరలేదు. దళిత, ఆదివాసీ మహిళల విషయంలో మరీ ఘోరంగా వుంది. నేటికీ వారిపై అత్యాచారాలు ప్రతి నిత్యం జరుగుతూనే వున్నాయి. మానవ హక్కులు ఆడవారికి సమానత్వం ఇవ్వాలని 1995లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో బీజింగ్‌లో అంతర్జాతీయ సమావేశం జరిగింది. ఆ తర్వాత 30 ఏండ్ల తర్వాత నవంబర్ 2024న బ్యాంకాక్‌లో ఐక్య రాజ్య సమితి మరల సమావేశం అయింది. మహిళా సమానత్వమే గొప్పది అని తీర్మానించింది. ఈ సమావేశాలకు భారత దేశం నుంచి నేను కూడా హాజరయ్యాను. మన దేశంలో దళిత ఆదివాసీ మహిళల కష్టాల గురించి వివరించాను.

- ఝాన్సీ గెడ్డం, దళిత స్త్రీ శక్తి నాయకురాలు



సెకన్లలోనే సభ వాయిదా

న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంట్ ఉభయ సభలూ దద్దరిల్లాయి. లోక్‌సభ కేవలం సెకన్లలోనే వాయిదా పడింది. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరపాలనీ, మణిపూర్ అంశం, శంభులో రైతులపై రబ్బర్ బుల్లెట్లతో దాడి వంటి అంశాలపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రతిపక్షాల ఆందోళన జరుగుతుండగా, అధికార బీజేపీ ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లోనూ వాయిదాల పర్వం కొనసాగింది.

లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనకు దిగారు. దీంతో సభ 58 సెకన్లలో మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ నాలుగు నిమిషాలే సాగి మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే గందరగోళం నెలకొంది. దీంతో సభను నిమిషంలోనే మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో నిమిషానికే మంగళవారానికి వాయిదా పడింది.

మరోవైపు, రాజ్యసభలో ఇదే తంతు నడిచింది. రాజ్యసభను చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రారంభించారు. తొలిత సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. ఆ తర్వాత ప్రారంభమైన సభలో చైర్మెన్ జగదీప్ ధనఖర్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. సభా సంప్రదాయాలను పక్కనబెట్టి జగదీప్ ధనఖర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జైరాం రమేశ్ వ్యాఖ్యలపై జగదీప్ ధనఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను వాయిదా వేశారు. దీంతో కేవలం 14 నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటలకు, ఆ తర్వాత తొమ్మిది నిమిషాల్లోనే మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా పడింది. చివరికి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైన సభలో బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ నేతలు లింకు పెట్టుకున్నట్టు బీజేపీ నేతలు ఆరోపించిన నేపథ్యంలో సభలో గందరగోళం నెలకొన్నది. సభలో పరిస్థితిలో మార్పు రాకపోవడంతో ఎనిమిది నిమిషాల్లోనే మంగళవారానికి వాయిదా పడింది.

జగదీప్ ధన్‌ఖర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు : మల్లికార్జున్ ఖర్గే

రాజ్యసభలో చైర్మన్ ధన్‌ఖర్, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దేశ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా అన్ని పార్టీలూ ఏకం కావాలని కేంద్రమంత్రి కిరెన్ రిజిజు అంటుండగా, ధన్‌కర్ మంత్రికి మాట్లాడే అవకాశం ఇచ్చారనీ, ప్రతిపక్షాలను పట్టించుకోలేదని, ఆయన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. రాజ్యసభ చైర్మెన్ అధికార పార్టీ ఎంపీల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్ విమర్శించారు. "నా మొత్తం రాజకీయ జీవితంలో ఇంత పక్షపాతంతో వ్యవహరించే చైర్మెన్‌ను ఎప్పుడూ చూడలేదు. అతను (జగ్‌దీప్ ధన్‌ఖర్) మమ్మల్ని మాట్లాడనివ్వరు, కానీ వారందరిని (ప్రభుత్వం నుంచి) మాట్లాడేలా అవకాశం ఇస్తారు" అని విమర్శించారు. పార్లమెంటును నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ విమర్శించారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ కేవలం ఒక్కరోజే సభకు హాజరయ్యారని అన్నారు.

జమిలి ఎన్నికల బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం యోచన

'వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి)' బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో లేదా తదుపరి సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి ఉద్దేశించిన ఈ బిల్లుకు భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ సిఫారసులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లటానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సూచిస్తున్నది. ఈ బిల్లును ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని యోచిస్తోందని వర్గాలు తెలిపాయి.

ఆ వ్యాఖ్యలు ఆందోళనకరం

(మొదటిపేజీ తరువాయి)

చేయటం' అని తెలియజేస్తుంది. ఒక సెక్టారియన్ సంస్థ కార్యక్రమానికి సీనియర్ న్యాయమూర్తి హాజరుకావాలా వద్దా అనేది తీవ్రమైన సమస్య. నేను గౌరవనీయులైన ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చే మొదటి విషయం.. న్యాయవ్యవస్థ ప్రవర్తనా నియమావళి.మతమార్పిడులు, యూనిఫాం సివిల్ కోడ్, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో పాటు పలు అంశాలపై చర్చించేందుకు వీహెచ్‌పీ సమావేశం జరిగింది. న్యాయవ్యవస్థ సభ్యులు... కోర్టుల్లో, చట్టసభల్లో చర్చిస్తున్న విషయాలపై బహిరంగంగా వ్యాఖ్యానించాలా? అన్నది రెండో అంశం. మూడోది.. ముఖ్యంగా జస్టిస్ యాదవ్ చేసిన అసలు ప్రసంగం. నేను బార్ అండ్ బెంచ్ పోర్టల్ నుంచి తీసుకున్న ఆయన ప్రసంగంలోని కొన్ని భాగాలను కింద ఇస్తున్నాను. నేను వివిధ వేదికలపై ప్రసంగపు అనేక భాగాలనూ విన్నాను. 'ఇది హిందుస్థాన్ అని చెప్పటానికి నాకు ఎలాంటి సంకోచమూ లేదు. ఈ దేశం ఇక్కడ నివసిస్తున్న మెజారిటీ కోరికల ప్రకారం నడుస్తుంది. ఇది చట్టం. ఇది హైకోర్టు న్యాయమూర్తిగా మాట్లాడటం కాదు. చట్టం బహుసంఖ్యాక(మెజారిటీ)కు అనుగుణంగా పనిచేస్తుంది' అని యాదవ్ అన్నారు. 'మన దేశంలో, అన్ని జీవులను గౌరవించాలనీ, చిన్న జంతువులనూ గౌరవించాలనీ వాటికి హాని కలిగించకుండా ఉండాలని మనకు చిన్నప్పటి నుండి నేర్పించారు. అందుకే మనం మరింత సహనం, కరుణతో ఉంటాం. ఇతరులు బాధపడినప్పుడు బాధను అనుభవిస్తాము. కానీ ఇది అందరి విషయంలో కాదు. మన సంస్కృతిలో, పిల్లలను భగవంతుని వైపు నడిపించటం, వేద మంత్రాలు బోధించటం, అహింస విలువలతో పెంచుతాం. అయితే, కొన్ని ఇతర సంస్కృతులలో, పిల్లలు జంతువుల వధను చూస్తూ పెరుగుతారు. దీనితో, వారి నుంచి సహనం, కరుణను ఆశించటం కష్టమవుతుంది' అని యాదవ్ తెలిపారు" అంటూ కరత్ తన లేఖలో వివరించారు. ఆయన చేసిన ప్రసంగంలోని అభ్యంతరకరమైన విషయాలను లేవనెత్తారు. "గౌరవ ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు భారత రాజ్యాంగంపై ప్రమాణం చేస్తారు. ఈ ప్రసంగం(శేఖర్ యాదవ్ చేసిన ప్రసంగం) ఆ ప్రమాణాన్ని ఉల్లంఘించడమే. ఈ ప్రసంగం ద్వేషపూరిత ప్రసంగం. రాజ్యాంగంపై దాడి. లౌకిక, ప్రజాస్వామ్య దేశ సామూహిక మనస్సాక్షికి అవమానకరం. ఇది అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేత చేయబడటం న్యాయ ప్రక్రియలపైనా దాడి. మైనారిటీ కమ్యూనిటీకి వ్యతిరేకంగా, మెజారిటీ దృక్పథానికి అనుకూలంగా పక్షపాతంతో, బహిరంగంగా వ్యక్తీకరించబడిన అభిప్రాయాన్ని కలిగి ఉన్న ఒక సభ్యుడున్యాయస్థానంలో ఏ వ్యాజ్యకర్త కూడా న్యాయం కోసం ఆశించలేరు. అలాంటి సభ్యుడు ధర్మాసనానికి, న్యాయస్థానానికి, మొత్తం న్యాయ వ్యవస్థకే కళంకం తెస్తారు. న్యాయస్థానంలో అటువంటి వ్యక్తులకు చోటు ఉండదు, ఉండకూడదు. ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానం చర్య తీసుకుంటే.. దేశం కృతజ్ఞతతో ఉంటుందనటంలో సందేహం లేదు" అని బృందా కరత్ వివరించారు.

ఆర్బీఐ నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

(మొదటిపేజీ తరువాయి)

ముగియడంతో క్యాబినెట్ నియామకాల కమిటీ నూతన గవర్నర్‌గా మల్హోత్రాను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన మల్హోత్రా ఆర్బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11 నుంచి మూడేండ్ల పాటు ఆయన ఈ పదవీలో కొనసాగుతారు. ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అమెరికా ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ చేశారు. మైన్స్, పన్నులు, ఆర్థిక, విద్యుత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా సర్వీసు అనుభవం కలిగి ఉన్నారు.

తగ్గిపోతున్న అమెరికా స్టూడెంట్ వీసాలు

(మొదటిపేజీ తరువాయి)

జారీలో తగ్గుదల కేవలం భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదు. అమెరికాలో విద్యాభ్యాసం చేస్తున్న విదేశీ విద్యార్థుల్లో చైనాది ద్వితీయ స్థానం కాగా ఆ దేశానికి కూడా వీసాల జారీ తగ్గిపోయింది. గత సంవత్సరం జనవరి-సెప్టెంబర్ కాలంలో చైనా విద్యార్థులకు 80,603 ఎఫ్-1 వీసాలు జారీ చేస్తే ఈ ఏడాది అదే కాలంలో 73,781 వీసాలు మంజూరు అయ్యాయి. అయితే 2022లో జారీ చేసిన 52,034 వీసాలతో పోలిస్తే ఈ సంఖ్య అధికంగానే ఉంది. ఇటీవలి కాలంలో అమెరికా ఉన్నత విద్యలో భారతీయులు చేరుకున్న రెండు మైలురాళ్ల నేపథ్యంలో ఎఫ్-1 వీసాల జారీలో తగ్గుదల ప్రాధాన్యత సంతరించుకుంది.

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

చేరుకున్నారు.

ఆశా వర్కర్లకు బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

అస్వస్థతకు గురైన ఆశా వర్కర్ రహేంబీ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను మాజీ మంత్రులు మహమూద్ అలీ, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి డ్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ రఫీని అడిగి తెలుసుకున్నారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉందని, పలు రకాలైన రోగ నిర్ధారణ పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరాయి. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించాలని అడిగిన వారిపై దాడులు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. అస్వస్థతకు గురైన మరో ఆశావర్కర్ సునీతకు ప్రాథమిక చికిత్స చేసి పంపించారు.

అవతరణోత్సవానికి అధికారిక గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

జిష్ణుదేవ్‌వర్మ ఆమోదంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతియేటా డిసెంబర్ 9న రాష్ట్ర, జిల్లా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం ఆ జీవోలో పేర్కొన్నది. "బహుజనుల పోరాట పటిమ, సాంస్కృతిక, సాంప్రదాయ, వ్యవసాయ పద్ధతులు, శ్రమించే జీవనశైలి, భావితరాలకు స్ఫూర్తి కలిగించే చిహ్నంగా 'తెలంగాణ తల్లి' ఉండాలని ప్రభుత్వం విగ్రహాన్ని రూపొందించింది" అని ఉత్తర్వులో పేర్కొన్నారు. "సాంప్రదాయ స్త్రీమూర్తిగా, ప్రశాంత వదనంతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చని చీరలో, కట్టుబొట్టుతో, మెడకు కంటె, గుండు పూసల హారం, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చెవులకు బుట్టకమ్మలు, ముక్కుపుడకతో మధ్య వయస్సు స్త్రీమూర్తిలా, కుడిచేతితో అభయాన్నిస్తూ, ఎడమచేతిలో వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలతో తెలంగాణ తల్లిని రూపొందించాం" అని ప్రభుత్వం పేర్కొన్నది. "మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ తల్లి. చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గానీ, వేరేవిధంగా చూపించడం గానీ నిషేధించడమైనది. బహిరంగ ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రదేశాల్లో గానీ, ఆన్ లైన్‌లోగానీ, సామాజిక మాధ్యమాల్లో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరచడం నేరంగా పరిగణించబడుతుంది" అని ఉత్తర్వులో వివరించారు. తెలంగాణ తల్లిని అధికారికంగా గుర్తిస్తూ తెలుగులో జీవో ఇవ్వడం గమనార్హం.

15,16 తేదీల్లోనే గ్రూప్-2

(మొదటిపేజీ తరువాయి)

గ్రూప్-2 పరీక్షలను వాయిదా చేయాలంటూ ఆర్ జ్యోతితోపాటు వివిధ జిల్లాలకు చెందిన 22 మంది అభ్యర్థులు వేసిన పిటిషన్లలో స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ మేరకు జస్టిస్ పుల్లా కార్తీక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అభ్యర్థులు వేసిన పిటిషన్లలో స్టే ఇస్తే గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే భారీ సంఖ్యలో అభ్యర్థులు ఇబ్బందులు పడతారని అన్నారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు, సెక్యూరిటీ ఏర్పాట్లు అన్నీ జరిగాయనీ, వారం ముందు జోక్యం చేసుకోలేమనీ, ఈ పరిస్థితుల్లో పరీక్షలను వాయిదా వేయలేమని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చారు. ఈ దశలో గ్రూప్-2 పరీక్షను నిలిపేయలేమనీ, చీఫ్ సెక్రటరీ, సెక్రటరీ, టీజీపీఎస్సీ సెక్రటరీ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులకు నోటీసులు జారీ చేశారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే కార్యదర్శులకు కూడా నోటీసులు ఇచ్చారు. విచారణను వచ్చే నెలకు వాయిదా వేశారు. దీంతో గ్రూప్-2 పరీక్షలు ఈనెల 15, 16 తేదీల్లో యథాతథంగా జరుగుతాయి. సోమవారం నుంచే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వెబ్‌సైట్ ద్వారా గ్రూప్-2కు దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. ఈనెల 15న పేపర్-1 పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్నును మాత్రమే వినియోగించాలి. ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రం చూపిస్తేనే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. పాస్ పోర్టు, పాన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిగణనలోకి తీసుకుంటారు. హాల్‌టికెట్‌లో పొందుపర్చిన నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి. క్యాలికులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూ టూత్ డివైజెస్, గడియారం, మ్యాథమెటికల్ టేబుళ్లు, లాగ్ పుస్తకాలు, హ్యాండ్ బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్ పుస్తకాలు, చార్టులు, జ్యువెలరీ (మంగళసూత్రం, గాజులకు అనుమతి ఉంది) వంటి వస్తువులకు అనుమతి ఉండదు. షూ ధరించిన అభ్యర్థులకు అనుమతి లేదు. చెప్పులు ధరించాల్సి ఉంటుంది.

రోజూ రెండు విడతల్లో పరీక్ష

ప్రతిరోజూ రెండు విడతల్లో గ్రూప్-2 రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఈనెల 15న ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ పేపర్-1, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు హిస్టరీ, పాలిటీ, సొసైటీ పేపర్-2, అదేనెల 16న 15న ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్-3, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం పేపర్-4 రాతపరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తారు. మొదటి విడత పరీక్షకు ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుందని వివరించారు. రెండో విడత పరీక్షకు మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. మొదటి విడత పరీక్షకు తెచ్చిన హాల్‌టికెట్‌నే తర్వాత జరిగే పరీక్షలకు తేవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

తెలంగాణ తల్లి ఆత్మగౌరవ ప్రతీక

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. బంగారు వర్ణం శుభానికి, ఐశ్వర్యానికి, సమృద్ధికి నిదర్శనమని చెప్పారు. ఉద్యమ సమయంలో లక్షలాది మంది యువత తమ బండ్లపైనే కాకుండా గుండెలపైనా తెలంగాణ సంక్షిప్త నామాన్ని టీజీగా ముద్రించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అందుకే తమ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర సంక్షిప్త నామంగా టీజీకి అధికారిక గుర్తింపు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఉద్యమ ఆకాంక్షను, ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన " జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి రచయిత అందెశ్రీని గౌరవించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకోవడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఘట్టమన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే మాతృమూర్తిని చూశామనే భావన కలగాలనే ఉద్దేశంతో ఇలా తీర్చిదిద్దామన్నారు. ఒక పార్టీ ఆలోచన, ఒక వ్యక్తి, ఒక కుటుంబం ఆలోచన కరెక్టుకాదనీ, మధ్యయుగాల నాటి ఆలోచనలను ప్రస్తుత కాలంలో ప్రజలు ఆమోదించరని అన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం కేసీఆర్‌కు తమ మంత్రి పొన్నం వెళ్లి ఆహ్వానించారనీ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి



సంజయ్‌కుమార్, ఓవైసీ, కూనంనేని, కమ్యూనిస్టు పార్టీల సోదరులకు కూడా ఆహ్వానాలు పంపామని చెప్పారు. రాజకీయాలకు సంబంధం లేకుండా దీనికి సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

నవచిత్రం

ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే సిరీస్



సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ 'హరికథ' అనే మరో వినూత్న వెబ్ సిరీస్‌ను తీసు కొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ దర్శకుడు.
దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ నెల 13వ తేదీ నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.
రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,'సినిమా ఇండస్ట్రీలో నాది 48 ఏళ్ల నట జీవితం. నటుడిగా నాకు ఇప్పటికీ "హరికథ" లాంటి గొప్ప స్క్రిప్ట్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సిరీస్‌ను చూశాక థియేటర్‌లో ఎందుకు రిలీజ్ చేయలేదు అని అడుగుతారు. ఏఎన్నార్, ఎన్టీఆర్ చేయాల్సిన రోల్ నాకు దక్కడం సంతోషంగా ఉంది' అని తెలిపారు.
'మా పీపుల్ మీడియా సంస్థలో వస్తున్న రెండో వెబ్ సిరీస్ ఇది. శశి ఈ స్క్రిప్ట్ మా దగ్గరకు తీసుకొచ్చారు. తెలుగు వెబ్ సిరీస్‌లలో ఒక స్టాండర్డ్ క్రియేట్ చేసేలా ఈ సిరీస్ ఉంటుంది. తెలుగులోనే కాదు ప్రతి భాషలోనూ ప్రేక్షకులకు రీచ్ అవుతుందని నమ్ముతున్నాం' అని ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ చెప్పారు. డైరెక్టర్ మ్యాగీ మాట్లాడుతూ, 'ఈ స్క్రిప్ట్ చాలా వైవిధ్యమైనది, చాలా పెద్ద స్క్రిప్ట్. ఈ కథను వెబ్‌సిరీస్‌గా పర్ఫెక్ట్ గా చేయాలంటే దర్శకుడిగా నా ఒక్కడి వల్ల కాదు. నా యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ నా అంత ప్యాషనేట్‌గా వర్క్ చేసి, సక్సెస్ ఫుల్‌గా మీ ముందుకు వచ్చేలా చేశారు. ఈ సిరీస్ మీకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది' అని అన్నారు.


మెప్పించే 'డ్రింకర్ సాయి'



ఐశ్వర్య శర్మ, ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో,హీరోయిన్లుగా నటించిన సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు.
కిరణ్ తిరుమలశెట్టి దర్శకుడు. ఈ నెల 27న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కథను ఎంతబాగా చెప్పారో అంతకంటే బాగా రూపొందించారు మా డైరెక్టర్ కిరణ్. ఒక మంచి మూవీతో మీ ముందుకు ఈ నెల 27న వస్తున్నాం. మీ సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నాం' అని తెలిపారు.
'ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. మా ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ వాళ్ల నాన్న శ్రీనివాస్‌కి చిరంజీవి మంచి మిత్రులు. నేను ఈ కథను శ్రీనివాస్‌కి చెప్పినప్పుడు చిరంజీవికి చెబుదాం ఆయన ఒపీనియన్ తీసుకుందాం అన్నారు. ఆ తర్వాత ఈ కథ చాలా బాగుందని చిరంజీవికి జీకే మోహన్ మెసేజ్ పంపిస్తే ఆయన ఓకే అని రిప్లై ఇచ్చారు. అలా మెగాస్టార్ అంగీకారంతో ఈ సినిమాని తెరకెక్కించాను' అని దర్శకుడు కిరణ్ తిరుమల శెట్టి చెప్పారు.

విక్రమ్ విశ్వరూపం



విక్రమ్

హీరో విక్రమ్ నటించిన 'వీర ధీర శూరన్ పార్ట్ 2' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి ఎస్ యు అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించారు. 'ఆర్‌ఆర్‌ఆర్, విక్రమ్' చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసి, 'ముబైకార్, థగ్స్, మురా' వంటి చిత్రాలను హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్ మీద రియా శిబు నిర్మించి మంచి సక్సెస్ అందుకున్నారు. ప్రస్తుతం ఈయన నిర్మాతగా 'వీర ధీర శూరన్ పార్ట్ 2' రాబోతోంది.
ఈ క్రమంలో తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. విక్రమ్ పాత్రలోని రెండు కోణాల్ని టీజర్‌లో చూపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన విశ్వరూపానికి ప్రతిబింబంగా ఈ రెండు పాత్రలు నిలుస్తాయి. ఇక పోలీస్ ఆఫీసర్‌గా ఎస్‌జే సూర్య ఈ చిత్రంలో చాలా కొత్తగా కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరిలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో భారీ ఎత్తున రిలీజ్ కానుంది అని చిత్రయూనిట్ తెలిపింది.

సైబర్ నేర సామ్రాజ్యంపై పోరాటం



సోనూసూద్

సోనూసూద్ నటిస్తూ, రచన-దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఫతే'. ఆయన దర్శకత్వంలో వస్తున్న తొలి చిత్రం కావడంతో పాటు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.
ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ, ఈ చిత్ర టీజర్ విడుదలైంది.
ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ, 'ఎన్నో సంవత్సరాలుగా ప్రేక్షకుల నుండి నేను అందుకున్న ప్రేమ అసాధారణమైనది. ఇప్పుడు ఈ చిత్ర టీజర్‌తో మరోసారి ప్రేక్షకుల నుండి వెల కట్టలేని ప్రేమను చూస్తున్నాను. ఈ చిత్రం నాకు చాలా ప్రత్యేకమైనది. ఇది దర్శకుడిగా నా అరంగేట్రం మాత్రమే కాదు. మనలో చాలా మంది తక్కువగా అంచనా వేసే భయంకరమైన ముప్పు అయినటువంటి సైబర్ ప్రపంచంలోని అదృశ్య చీకటి శక్తులకు వ్యతిరేకంగా ఇది ఒక వాయిస్. రియల్‌కి, వర్చువల్‌కి మధ్య జరిగే ఆసక్తికర ఆటను, సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసేలా చేసే యాక్షన్ థ్రిల్లర్ ఇది. మనలో చాలా మంది చూడని యుద్ధాలను ధైర్యంగా ఎదుర్కొనే హీరోలందరి కోసం ఈ చిత్రం చేశాను' అని అన్నారు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్ షా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై సోనాలి సూద్, ఉమేష్ కెఆర్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 10న రిలీజ్ కానుంది.

వినూత్న ప్రేమకథా చిత్రం



రష్మిక మందన్న

దీక్షిత్ శెట్టి, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు.
సోమవారం ఈ చిత్ర టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'టీజర్‌లోని ప్రతి విజువల్ ఆకట్టుకుంది. ఈ మూవీని చూసేందుకు వెయిట్ చేస్తున్నా. 8 ఏళ్ల క్రితం రష్మికను సెట్‌లో కలిశా. ఎన్నో గొప్ప విజయాలు సాధిస్తున్నా రష్మిక వ్యక్తిగతంగా ఇప్పటికీ అంతే హంబుల్‌గా ఉంది. నటిగా ఆమెకు ఈ సినిమా మరింత బాధ్యతను ఇచ్చింది. సక్సెస్ ఫుల్‌గా రష్మిక ఆ బాధ్యత వహిస్తుందని ఆశిస్తున్నా. ప్రతి ప్రేక్షకుడినీ కదిలించే మంచి కథను ఈ సినిమాతో డైరెక్టర్ రాహుల్ చూపిస్తాడని నమ్ముతున్నా' అని తెలిపారు. కాలేజ్ హాస్టల్‌లోకి రష్మిక అడుగుపెడుతున్న సీన్‌తో టీజర్ మొదలైంది. హీరో దీక్షిత్ శెట్టి, రష్మిక క్యారెక్టర్స్ పరిచయం, వారి మధ్య బ్యూటీఫుల్ రిలేషన్‌ను చూపించారు. ఆ కాలేజ్‌లో లీడ్ పెయిర్ చేసిన జర్నీ ఎంతో ఎమోషనల్‌గా ఉంది. 'నయనం నయనం కలిసే తరుణం, ఎదనం పరుగే పెరిగే వేగం..' అంటూ విజయ్ దేవరకొండ ఇచ్చిన వాయిస్ ఆకర్షణగా నిలుస్తోంది. 'రేయి లోలోతుల సితార..' అనే పాట బీజీఎం, 'ఇదేదో పికప్ లైన్ అయితే కాదుగా.. అస్సలు పడను' అంటూ రష్మిక టీజర్ చివరలో చెప్పిన డైలాగ్ ఆకట్టుకున్నాయి అని చిత్ర బృందం తెలిపింది.

ఆద్యంతం నవ్వించే సినిమా



అంకిత్ కొయ్య

అంకిత్ కొయ్య హీరోగా, శ్రియా కొంతం హీరోయిన్‌గా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో' అనే చిత్రం రాబోతోంది. శ్రీ సత్య ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద సత్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీ హర్ష దర్శకుడు. సోమవారం ఈ సినిమా నుంచి స్నీక్ పీక్‌ను లాంచ్ చేశారు.
నిర్మాత సత్య మాట్లాడుతూ, 'సెన్సిబుల్ మెసేజ్ ఇస్తూనే ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. ట్రైలర్ రిలీజ్ తర్వాత మా సినిమాకు మరింత పాజిటివ్ వైబ్ వచ్చింది' అని అన్నారు.
'మనం అమృతం సీరియల్‌ను ఎంత ఎంజాయ్ చేశామో అంతలా మా సినిమాను ఎంజాయ్ చేస్తాం. కొన్ని సార్లు ఎదుటి వాళ్ల కష్టాలను, బాధల్ని చూసి మనం నవ్వుకుంటాం. హర్ష అనే క్యారెక్టర్ తన గర్ల్ ఫ్రెండ్ ఇంటికి వెళ్లిన తరువాత డోర్ లాక్ అవ్వడం, ఇంట్లోనే పద్నాలుగు రోజులు ఉండటంతో ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి అనేది ఈ సినిమా కథ. సినిమా ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది. హీరోగా నాకు మంచి పేరు తీసుకొచ్చే సినిమా అవుతుంది' అని హీరో అంకిత్ కొయ్య చెప్పారు.

'లీగల్లీ వీర్' రిలీజ్‌కి రెడీ



సిల్వర్ కాస్ట్ బ్యానర్ పై ఎం. వీరనారాయణ రెడ్డి సమర్పణలో వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'లీగల్లీ వీర్'. శాంతమ్మ మలికిరెడ్డి నిర్మాత. రవి గోగుల దర్శకుడు. సోమవారం ఈ చిత్ర గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.
ఈ సందర్భంగా హీరో వీర్‌రెడ్డి మాట్లాడుతూ, 'నాకు సినిమా బ్యాక్‌గ్రౌండ్ ఏమీ లేదు. కరోనా టైంలో పాడ్ కాస్ట్ చేయాలని అనుకున్నాను. ఆ టైంలో నాకు సినిమా వాళ్ళతో పరిచయం ఏర్పడింది. మంచి సినిమా చేద్దాం అనుకున్నాను. లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్రను చేయడం సులభంగా అనిపించింది. ఇంతవరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు. రియల్ కోర్టు డ్రామా ఎలా ఉంటుందో చూపించాలని అనుకున్నాను. నటనకు కొత్త కావడంతో నాకు చాలా కష్టంగా అనిపించింది. చాలా టేక్స్ తీసుకున్నాను. డబ్బింగ్‌లో కూడా ప్రాబ్లెం వచ్చింది. కానీ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈనెల 27 విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.
'వీర్ నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనిపిస్తుంది. గ్లింప్స్ చూశాకా నాకు మాటలు రావడం లేదు. ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని డైరెక్టర్ రవి గోగుల అన్నారు.

అమ్మని చూసిన భావన రావాలనే

'తెలంగాణ తల్లి నమూనా'

సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే అమ్మని చూసిన భావన రావాలనే ఆ నమూనాను రూపొందించామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో మనం పూజించే గ్రామ దేవతలకు కిరిటాలు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపకల్పనలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమ్యూనిటీ హాల్‌లో ఆయన సీఎల్పీ సమావేశాన్నినుద్దేశించి మాట్లాడారు. రాజకీయ కోణంలో బీఆర్ఎస్ ప్రతి పనిని విమర్శిస్తోందన్నారు. సభ్యులు సభకు రాకపోతే ఎమ్మెల్యేలుగా విఫలమైనట్టేనన్నారు. ప్రభుత్వం గతేడాదిలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యులెవ్వరూ నోరు జార వద్దనీ, హుందాగా సభలో మాట్లాడాలని సూచించారు. డిసెంబర్9కి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినమని తెలిపారు. అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి పి. చిదంబరం అదే రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించి కొత్త రాష్ట్రానికి పునాది రాయి వేశారని గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా డిసెంబర్ 9 గుర్తిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా పార్టీలు, వ్యక్తులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత తెలంగాణ తల్లిని ప్రభుత్వం అధికారికంగా గుర్తించలేదన్నారు. తెలంగాణ తల్లిని గుర్తించకపోవడం ప్రజలకు పెద్ద లోటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు మార్పులు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీజీ అంటూ యువకులు తమ బండ్లపైనే కాకుండా తమ గుండెల్లో కూడా రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ తన పార్టీ కోసం తెలంగాణ (టీజీ)ను తెలంగాణ రాష్ట్రం (టీఎస్) చేశామన్నారు. జయ జయహే తెలంగాణ పాటను కేసీఆర్ పదేండ్లపాటు అధికారికంగా గుర్తించలేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకనుగుణంగా అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ తల్లి విషయంలో గత పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు.

ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతం

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో తొమ్మిది రోజులుగా నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతమయ్యాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలను సక్సెస్‌గా నిర్వహించడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, అధికారులు, మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమించారని కొనియాడారు. తెలంగాణ అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.